28-8Pg1exHMNWJQEBPRCKLT.qxd:28-8Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 6:29 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

28-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 210 పేజీలు: 12 వెల: 6.50



28-8pg2exHMNWJQE.qxd:28-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:28 AM Page 1






మంచినీటిని పరిశీలిస్తున్న మంత్రి సవిత

# తీరు మారకపోతే కఠిన చర్యలు

>> ఆమె అసహనం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్లలో సరుకుల వివరాలు చూపకపోవడంపై మండిపడ్డారు. నెల రోజుల నుండి సరుకుల వివరాలు రిజిస్టర్‌లో పొందుపర్చకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం బస్తాలను పరిశీలించగా పురుగులు వుండడాన్ని మంత్రి గమనించారు. ఇటువంటి బియ్యాన్ని పిల్లలకు వండి పెడుతున్నారా అని వార్డెన్‌పై ఫైర్ అయ్యారు. బియ్యాన్ని బాగా శుభ్రం చేసిన తరువాత విద్యా ర్థులకు వండి పెట్టాలని ఆదేశించారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మెను సక్రమంగా అమలు చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల విశ్రాంతి గదులను, బెడ్లను పరిశీలించారు. హాస్టల్‌లో విద్యుత్ సదుపాయంతో పాటు ఫ్యాన్లు లేకపోవ డంపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలి వెలుతురు లేకుండా విద్యార్థులు ఎలా పడుకుంటారని వార్డెన్‌ను నిలదీశారు. తక్షణం గదుల్లో ఫాన్యులు, విద్యుత్ సదుపాయం కల్పించాలని మంత్రి ఆదేశించారు.

**భయం లేకుండా నాకు ఫిర్యాదు చేయండి :** రెసిడెన్షియల్ సిబ్బందిని బయటపెట్టి తరగతి గదుల తలుపులు వేసి విద్యార్థులతో మంత్రి సవిత మాట్లాడారు. సిఎం చంద్రబాబునాయుడు మీ బాగోగుల కోసం లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారని ప్రతి రూపాయి కూడా మీకు చేరాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. భోజనం సరిగా పెడుతున్నారా చదువు బాగా చెబుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏఏ ఆటలు ఆడుతున్నారని ఆరా తీశారు. ఏ చిన్న సమస్య వచ్చినా తనతో చెప్పాలని విద్యార్థులకు మంత్రి సూచించారు. సమస్యలను స్వయంగా తన ఫోన్ నెంబర్‌కు కాల్ చేసి చెప్పాలని విద్యార్థులకు మంత్రి ఫోన్ నెంబర్ ఇచ్చారు. భయం లేకుండా ఏ సమస్య వున్నా తన దృష్టికి తీసుకరావాన్నారు. మన రాజధాని ఏది, మన ముఖ్యమంత్రి ఎవరూ, మన విద్యాశాఖామంత్రి ఎవరూ అని విద్యార్థులను అడిగి మంత్రి సవిత తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థులంతా క్షేమం: మంత్రి డోలా

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం గురుకుల పాఠశాల విద్యార్థుల అస్వస్థత ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై కాకినాడ జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకుని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి ఆదేశించారు. ఘటనపై ఎప్పటిప్పుడు అధికారులతో మాట్లాడి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

విద్యార్థులు అందరికి మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఈ ఘటనపై విచారణ జరుగుతుందన్నారు. ఈ గురుకుల ఆశ్రమాన్ని తనిఖీ చేస్తామన్నారు. గురకుల పాఠశాలల్లో పరిస్థితులను సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# వికసిత్ ఎపి కోసం ప్రణాళిక

>> ఆదాయం పెరుగుతుంది, పేదల జీవనం మెరు గవుతుందన్నారు. సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంట్ రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. పట్టిసీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వాదిస్తున్నారు. రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ అనేది ఉండాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి. అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1,19లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ. విభజన కష్టాలు అధికమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20నుచి 20 ఏళ్లు వెనక్కు తీసుకువెళ్లాడు. కేంద్ర ఆర్థిక ప్రణాళికలో మన రాష్ట్రానికి కీలకంగా అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణ వేగానికి సహకరించే విధంగా రూ.15వేల కోట్లు కేటాయించింది. ఇది మనకు కొంత ఊరట. నీతి ఆయోగ్ సమావేశంలో తాము పోలవరం నిర్మాణానికి రూ.12500 కోట్లు నిధులు కేటాయింపుతో పాటు, కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణానికి ప్రతిపాదన చేసామన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం మిషన్‌మోడ్‌లో స్వర్ణచతుర్భుజి ద్వారా దేశవ్యాప్తంగా రహదారుల అనుసంధానం చేసినట్లుగానే ఇప్పుడు నదుల అనుసంధానానికీ ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి. ఇందుకోసం జాతీయస్థాయి రోడ్ మ్యాప్ రూపొందించాలి. తద్వారా జలాలపరంగా భవిష్యత్తులో ఎదుర్కొనే సమస్యలనూ పరిష్కరించవచ్చు. ఇంతవరకు ప్రభుత్వాలు అమలు చేసిన ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్య విధానంతో దేశం ఎలా లబ్ధి పొందిందో అందరూ చూశారని ఇప్పుడు ఇందులో ప్రజలకు కూడా భాగస్వాములను చేయాలని కోరారు. వికసిత్ భారత్ 2047 లో భాగంగా వికసిత్ ఏపీ 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వికసిత్ ఏపీ 2047లోని అంశాలను నీతి ఆయోగ్ ప్రతినిధుల భేటీలో ప్రస్తావించారు. వికసిత్ భారత్, వికసిత్ ఏపీ లక్ష్య సాధనకు అమరావతి, పోలవరం ప్రాజెక్టులు ఏ విధంగా ఉపకరిస్తాయో చెప్పారు. జీడీపీ గ్రోత్ రేట్ పెరుగుదలకు తాము పెట్టుకున్న టార్గెట్ చేపట్టనున్న ప్రణాళికలను నీతి అయోగ్ సమావేశంలో వివరించారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. సేవలరంగ అభివృద్ధికి ఏపీలో ఉన్న అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. డిజిటల్ కరెన్సీ అవశ్యకతను నీతి అయోగ్ ప్రతినిధుల భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. పరిశ్రమలు పునరుత్పాదక విద్యుదుత్పత్తి కేంద్రంగా ఏపీని తీర్చి దిద్దేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఏపీని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రం లోని వివిధ నగరాలను గ్రోత్ సెంటర్లుగా మారు స్తామని, అందరికీ అత్యాధునిక వైద్యసేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. పర్యావరణ అనుకూల అభివృద్ధి పై దృష్టి పెట్టేలా ప్రణాళికలను సీఎం వివరించారు. డిజిటల్ గవర్నెన్స్ ఆర్థికాభివృద్ధికి ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసు కుంటున్నామన్నారు.

# రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

>> అలాగే దాదాపు అన్ని రాష్ట్రాలతోనూ చర్యలు జరిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంస్థలకు సైతం ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సున్నితమైన ఈ అంశాన్ని ప్రధాని చిత్తశుద్ధితో సిబ్బంది ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సముచిత నిర్ణయం తీసుకున్నారన్నారు. కమిటీ సిఫార్సుల మ ఏరకు ఏకీకృత పింఛన్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందన్నారు. పాతికేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగికి అతని సర్వీసులో చివరి ఏడాదికి ముందు ఉ న్న సగటు మౌలిక వేతనంతో లెక్క కట్టి ఇందులో సగభాగం యాభై శాతం వరకు కేంద్ర ప్రభుత్వం సిబ్బందికి పెన్షన్‌గా నిర్ధారించనున్నట్లు ఆయన త ఎలిపారు. యుపిఎస్ స్కీమ్ ద్వారా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా, దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో63 వేలమంది, గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మొత్తం 15,013 సిబ్బంది ఉండగా వీరిలో 3,313 మంది పాతపెన్షన్ పథకంలో కొనసాగుతుండగా, 2004 జనవరి 01 తర్వాత ఎంపికైన 11,700 మంది సిబ్బందికి 2025 ఏప్రిల్ 01, నుంచి అమలులోకి రాబోతున్న యుపిఎస్ పథకం ద్వారా 75 శాతం మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. పదేళ్ల సర్వీస్ చేసిన సిబ్బందికి కనీస పెన్షన్‌గా 10వేల రూపాయల పెన్షన్ లభిస్తుందన్నారు. సర్వీసులో ఉండి మృతి చెందిన ఉద్యోగి భార్యకు 60 వాతం పెన్షన్ చెల్లించడం జరుగుతుందన్నారు. సమావేశంలో పిఆర్‌ఐ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్చకుల వేతనం ఇక రూ.15 వేలు

>> రు. ఆలయంలో వారందించే సేవలను గుర్తించి రూ.10వేల వేతనం వచ్చే అర్చకులకు ఇకపై రూ.15వేలు, ఆలయాల దూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ.5 నుంచి రూ.10వేలకు పెంపు, నిరుద్యోగ వేద విద్యార్థులకు నెలకు రూ.3వేలు భృతి కల్పించామన్నారు. నాయూ బ్రహ్మణులకు కనీస వేతనం రూ.24వేలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేవాలయ ఆస్తు పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. పరిశ్రభత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు చేపడతామన్నారు. సింహచలం పంచగ్రామాల సమస్యకు శాశ్వత పరిష్కరం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. టీటీడీలో అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారికి చర్యలు తప్పవన్నారు. శ్రీకనకదుర్గమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.



మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

# కలుషితాహారంతో 60 మంది విద్యార్థులకు అస్వస్థత

>> అన్నారు. మంగళవారం ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యా ర్థినిలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ప్రత్తి పాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభతో కలిసి పరామర్శించారు. ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థినిలతో స్వయంగా మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అందిస్తు న్న చర్యలను వైద్యులను అడిగి తెల్సుకున్నారు. అనంతరం ఏలేశ్వరం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల వసతి గృహం వద్ద తాగు నీరు, భోజనశాల, వంటగది ఇతర పరిసర ప్రాంతాలను గురుకుల పాఠశాల అధికారులు, వైద్య ఆరోగ్యం, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యుఎస్, ఫుడ్ కంట్రోల్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పరిశీ లించి, పూర్వపరాలనువిచారించారు. వసతి గృహాల్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరిశుభ్రత పాటించడంతో పాటు సుం క్షిత మంచినీరుఅందించాలని అధికారులకు తెలిపారు.

**విద్యార్థులంతా సురక్షితం: కలెక్టర్ షణ్మోహన్ సగిలి**

అస్వస్థతకు గురైన ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు అంతా క్షేమంగానే ఉన్నారన్నారు. తల్లిదండ్రుల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టా రని, ఏ ఒక్క విద్యార్థికి కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూ డాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

**ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అప్రమత్తతో వ్యవహరించాలి: ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ:** ఏలేశ్వరం గురుకుల పాఠశాల వసతి గృహంలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గురుకుల పాఠశాల అధికారులు అప్రమత్త తో వ్యవహరించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటించడంతో పాటు సురక్షిత మంచినీరు విద్యార్థులకు అందించాలన్నారు. అస్వస్థతకు గురైన గురుకుల పాఠశాల విద్యార్థులకు ఏలేశ్వరం సీహెచ్‌సీలో చికిత్స అందించడం జరుగుతుందన్నారు. చికిత్స పొందుతున్న ప్రతీ ఒక్క విద్యార్థికి ఒక్కొక్క వైద్య సిబ్బందిని పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేదని, అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆమె తెలి పారు. తాగునీరు, ఆహారం పరీక్షలకు పంపిం చడం జరిగిందని, ఫలితాలనంతరం జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. నరసింహ నాయక్, డీసీహెచ్‌ఎస్ఓ డాక్టర్ స్వప్న, ఏలేశ్వరం ఎంపిపి గొల్లపల్లి నరసిం హామూర్తి, కమిషన్ కె.శివప్రసాద్, తహసీల్దార్ ఆర్‌వి వెంకటేశ్వరరావు, ఇతర వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**'15 రోజుల క్రితమే హెచ్చరించిన మీడియా'**

ఇదే గురుకుల పాఠశాలలో గత 15 రోజుల క్రితం మీడియా ప్రతినిధులు సందర్శించి అక్కడి పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా ఇంచార్జి ప్రిన్సిపాల్‌కు విషయం తెలిపారు. దానిని తేలిగ్గా తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ముందుగానే ఊహించిన మీడియా ప్రతినిధులు ఆరోజు పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. కానీ తర్వాత రోజు ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా పాఠశాలలో వాతావరణం అంతా పరిశుభ్రంగా ఉందని పౌష్టికాహారం విద్యార్థులు అందిస్తున్నామని మీడియా ప్రతినిధులు చేసిన ఆరోపణలు అవాస్తవాన్ని వీడియో ద్వారా తెలియజేశారు. నిజానికి వారు చెప్పింది జరిగి ఉంటే ఈ రోజు 60 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ అయ్యేది కాదు కదా అని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఏలూరులో వైఎస్సార్సీకి భారీ షాక్

>> లో చేరారు. వీరితోపాటుఈయూడిఏ మాజీ చైర్మన్, ప్రస్తుత వైకాపా పట్టణ అధ్యక్షులు బి.శ్రీని వాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచం మైబాబుతో పాటు పలువురు వైసీపీ నేతలు విద్య, ఐటి శాఖమంత్రి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ పసుపు కం డువాలు కప్పి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి నుంచి వైకాపా గుణపాఠం నేర్చుకోలేదని, ప్రజా ప్రభుత్వంపై నిత్యం దుష్ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుం టున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు.

# మదనపల్లెలో మళ్లీ సిఐడి తనిఖీలు

## సబ్‌కలెక్టరేట్ దస్త్రాల దహన కేసులో విచారణ

## ఉద్యోగులు, కీలక నేతల ఇళ్లల్లో సోదాలు

## ఆందోళనలో ఉద్యోగులు, నాయకులు

**మదనపల్లె, ఆగస్టు 27 ప్రభాతవార్త :** మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై సిఐడి పోలీసులు మళ్ళీ తనిఖీలు నిర్వహించారు. గతనెల 21న సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో కీలక దస్త్రాలు దహనమైన విషయం తెలిసిందే. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రంలో సంచలనం రేపింది. దీనిపై అప్పట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రంగా స్పందించి డిజిపి తిరుమల ద్వారకరావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నర్‌లను హెలిక్యాప్టర్ ద్వారా మదనపల్లెకు పంపించి విచారణ చేపట్టడం జరిగింది. అప్పట్లో ఈ ఘటనకు సంబంధించి ప్రమాద ఘటనలో ప్రత్యక్ష సాక్షిగా ఉన్న విఆర్‌ఏ రమణయ్యతో పాటు సీనియర్ అసిస్టెంట్ గౌతంతేజ్, ఆర్డీఓలు హరిప్రసాద్, ఎంఎస్. మురళిలను విచారించడం జరిగింది. ప్రభుత్వ రెవెన్యూ చీఫ్ సెక్రటరీ సిసోడియా కూడా ఈ ఘటనపై విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం జరిగింది. తదనంతరం వీరు ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఇద్దరి ఆర్డీఓలను, సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. 8మందిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగింది. ఈ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొం టున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గమైన ఇళ్ళల్లో సోదాలు చేసి కీలక డాక్యుమెంట్లును కూడా స్వాధీనంచేసుకోవడం జరిగింది. అప్పట్లో మంత్రి అనుచరుడు మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వి.మాధవరెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, మంత్రి పిఏలు శశికాంత్, తుకారం ఇళ్ళల్లో సోదాలు చేసి కేసులు నమోదు చేయడం జరిగింది. మళ్ళీ సోమ, మంగళవారం రెండురోజులు పాటు సిఐడి చీఫ్ రవిశంకర్ అయ్యన్నర్ ఆధ్వర్యంలో సిఐడి పోలీసులు సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన ఘటనపై ఉద్యోగులను వేర్వేరుగా విచారించారు.

# తీహార్ జైలు నుంచి కవిత విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేనిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి ఐదున్నర నెలలుగా తీహాడ్ జైల్లో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు ఎట్టకేలకు బెయిల్ మంజూరయ్యింది. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను మంగళవారం విచారించిన సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం ఆమెకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా కవితకు బెయిల్ లభించడంతో ఢిల్లీలో మకాం వేసిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలు కెటిఆర్, హరీష్ రావు తదితరులు, తెలంగాణలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. బెయిల్‌కు సంబంధించిన వ్యవహారాలు మంగళవారం సాయంత్రం పూర్తవడంతో రాత్రి తొమ్మిది గంటల సమయంలో కవిత తీహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు బెయిల్ సందర్భంగా సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు కవిత బుధవారం నాడు ఢిల్లీలోని ట్రయ ల్ కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు) ఎదుట హాజరు కానున్నారు. లిక్కర్ స్కాంలో గత మార్చి 15వ తేదీ సాయంత్రం ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో అరెస్టు చేయడం తెలిసిందే. అదే రోజున కవితను ఢిల్లీకి తరలించి మరుసటి రోజు కోర్టులో హాజరు పరిచి తీహాడ్ జైలుకు తరలించడం విదితమే. దీని తరువాత తీహాడ్ జైల్లో వుండగానే కవితను సిబిఐ కూడా అరెస్టు చేసిం ది. అనంతరం మొదట ఈడీ, ఆ తరువాత సిబిఐ అధికారులు కవిత ను కస్టడీలోకి తీసుకుని విచారించి లిక్కర్ స్కాంపై వాంగ్మూలం తీసుకున్నారు. అప్పటి నుంచి క విత తీహాడ్ జైల్లోనే వున్నారు. కవిత దాఖలు చేసుకున్న మధ్యంతర బెయిల్ పిటిషన్లను, రెగ్యులర్ బెయిల్ పిటిషన్లను మొదట ట్రయల్ కోర్టు, ఆ తరువాత ఢిల్లీ హై కోర్టు వరుసగా కొట్టివేశాయి.

## వారం - వర్జ్యం

తేది : 28-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
దశమి రా. 1.20,
మృగశిర మ. 3.52,
వర్జ్యం రా. 12.32-2.11
దు.ఉ. 11.52-12.42
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.5.30-6.15,
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**వృషభం :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి. వస్తులాభం.

**మిథునం:** ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కర్కాటకం :** భూములు క్రయ విక్రయాలలో ప్రోత్సాహం పొందుతారు. ఆభరణాలు కొనుగోలు.

**సింహం:** - రాజకీయ, కళారంగాల వారికి అనుకూలంగా వుంటుంది. నూతన కాంట్రాక్టులు దక్కుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**వృశ్చికం:** చిరకాల ప్రత్యర్థులు మీ దారికి వస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** కాంట్రాక్టులు దక్కించు కొంటారు. వివాహ యత్నాలు ఫలిస్తాయి. బంధువుల కలయిక.

**మకరం:** ఉద్యోగులు పదోన్నతులు పొందుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం :** రుణాలు తీరి ఊరట చెందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 27/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 108354
2nd Prize Rs.7000/- 18757
3rd Prize Rs.3500/-
02242 17516 31580 37908 38559
41280 53529 55244 84471 99472
4th Prize Rs.200/-
0693 2899 4167 4210 4524
5105 7316 7621 7667 8673
5th Prize Rs.100/-
0480 2184 2935 3564 6355
6559 6633 8264 8420 9212
6th Prize Rs.50/-
0003 1755 3551 5529 6655 8394
0005 1914 3756 5614 6859 8409
0024 1944 3778 5637 6891 8499
0073 2104 3875 5681 6982 8523
0337 2234 3876 5704 7078 8554
0686 2582 3902 5844 7105 8682
0772 2624 4123 5856 7141 8710
0859 2679 4463 5924 7328 8901
1264 2752 4681 5993 7485 8938
1315 2837 4911 5998 7513 8971
1359 2865 4999 6026 7531 8996
1423 2961 5043 6138 7539 9120
1428 2970 5108 6193 7567 9481
1566 3196 5145 6218 7868 9840
1606 3415 5180 6287 8004 9922
1627 3468 5183 6476 8032
1740 3471 5238 6503 8202

SINGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 328187
2nd Prize Rs.7000/- 33783
3rd Prize Rs.3500/-
00260 13491 29209 36902 51727
52935 53053 63258 78259 79541
4th Prize Rs.200/-
0424 0862 0911 1142 2913
3060 4139 4521 5328 8116
5th Prize Rs.100/-
2260 3671 4562 4851 4974
6062 6088 8179 9153 9561
6th Prize Rs.50/-
0014 1380 3277 4845 6413 8335
0042 1383 3311 4927 6532 8474
0057 1437 3596 5102 6867 8475
0060 1500 3681 5231 7012 8543
0317 1553 3711 5372 7160 8617
0341 1614 3977 5417 7222 8627
0350 1885 4007 5467 7224 9026
0421 1916 4049 5633 7259 9258
0458 2023 4052 5814 7336 9371
0467 2042 4058 5913 7504 9400
0755 2663 4130 5989 7588 9438
0967 2767 4163 6156 7641 9532
1000 2832 4289 6167 7689 9852
1115 2842 4362 6242 7711 9864
1244 2956 4629 6339 8036 9868
1314 3204 4685 6349 8274
1353 3266 4765 6412 8283

ABBLE SERIES Dr No:9
1st Prize Rs.100000/- 358617
2nd Prize Rs.7000/- 55422
3rd Prize Rs.3500/-
06287 24755 26068 44710 45561
46868 73239 74412 91413 94998
4th Prize Rs.200/-
0160 0537 2788 5468 6128
8771 8957 9123 9193 9646
5th Prize Rs.100/-
0511 0583 1127 1786 2253
2269 7775 8599 9187 9566
6th Prize Rs.50/-
0231 1924 3553 5110 7119 8627
0313 1971 3622 5172 7170 8995
0504 2038 3672 5214 7186 9042
0572 2487 3676 5493 7386 9133
0887 2497 3888 5593 7578 9183
0925 2502 3958 5603 7597 9231
0938 2559 3969 5809 7671 9279
1025 2764 4108 6051 7697 9304
1087 2767 4463 6052 7756 9422
1258 2925 4673 6167 7840 9633
1326 2943 4826 6263 7979 9643
1366 2946 4828 6315 8068 9707
1574 3093 4925 6359 8217 9757
1622 3116 4941 6429 8302 9863
1689 3185 5015 6682 8412 9995
1775 3510 5073 6745 8447
1887 3526 5092 6839 8549

NALLANERAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 855245
2nd Prize Rs.7000/- 78711
3rd Prize Rs.3500/-
07286 16687 34714 46703 51241
51430 53218 69873 70829 86598
4th Prize Rs.200/-
0237 0339 0897 1042 1405
2824 2885 4522 5327 7206
5th Prize Rs.100/-
0290 1418 1791 3528 4345
4756 5351 6345 6382 9283
6th Prize Rs.50/-
0010 1365 2698 4924 6722 8590
0137 1412 2822 4952 6988 8637
0322 1422 2855 5162 7134 8677
0351 1565 2905 5232 7299 9042
0451 1723 2929 5646 7396 9211
0488 1790 3249 5693 7498 9217
0562 1800 3337 5804 7514 9309
0602 1974 3369 5827 7717 9492
0727 2050 3372 5936 7753 9655
0738 2107 3644 5947 7835 9659
0805 2243 3809 6057 7874 9661
0932 2245 4075 6176 7889 9666
0936 2252 4169 6301 7926 9723
0977 2391 4347 6307 8028 9730
1198 2458 4366 6317 8134 9848
1251 2559 4584 6606 8232
1362 2694 4690 6624 8541

KUIL SERIES Dr No:9
1st Prize Rs.100000/- 067186
2nd Prize Rs.7000/- 33055
3rd Prize Rs.3500/-
04046 05026 06388 06687 09025
19952 49190 85700 86094 97765
4th Prize Rs.200/-
1421 1517 2408 2529 2587
4773 4896 7604 9291 9634
5th Prize Rs.100/-
2351 3214 4580 4821 4828
5417 6406 6433 7790 9851
6th Prize Rs.50/-
0012 1911 3770 5574 7513 8770
0073 1961 3841 5880 7736 8775
0137 2076 3997 6056 7739 8993
0253 2088 4064 6210 7753 9061
0370 2121 4068 6325 7754 9117
0382 2166 4223 6350 7774 9208
0643 2179 4232 6629 7824 9310
0652 2189 4573 6714 7878 9378
0840 2304 4676 6795 7970 9423
0846 2326 4683 6799 8193 9465
0863 2406 4767 6837 8200 9506
1082 2439 4984 6855 8237 9635
1348 2474 5022 7218 8263 9649
1507 2581 5091 7275 8479 9691
1514 3261 5096 7317 8495 9961
1577 3577 5278 7328 8544
1628 3675 5431 7404 8740

ROSA SERIES Dr No:9
1st Prize Rs.100000/- 633914
2nd Prize Rs.7000/- 12223
3rd Prize Rs.3500/-
01912 12503 32302 34588 42700
43596 68155 78704 79508 98955
4th Prize Rs.200/-
2245 2887 3561 3826 4862
5418 5536 5989 6546 9510
5th Prize Rs.100/-
1287 1388 3969 3977 5330
5580 5652 7315 7826 9540
6th Prize Rs.50/-
0026 1804 4226 5676 7089 8826
0151 1986 4247 5796 7192 8833
0455 1996 4363 5805 7206 8857
0491 2346 4531 5851 7486 8861
0536 2408 4646 5983 7527 8950
0560 2594 4661 6027 7700 9035
0594 2634 4666 6033 7737 9052
0680 2685 4696 6159 7753 9087
0694 2863 4742 6247 7770 9105
0834 2903 4873 6288 8003 9586
0936 3117 4939 6303 8084 9606
1148 3369 4966 6357 8090 9625
1205 3711 5067 6471 8139 9684
1394 3842 5128 6553 8462 9732
1417 3865 5180 6843 8493 9911
1470 3900 5474 6971 8651
1597 3961 5620 7050 8716

KUMARAN SERIES Dr No:9
1st Prize Rs.100000/- 184518
2nd Prize Rs.7000/- 98489
3rd Prize Rs.3500/-
09185 16904 18288 37428 41108
68551 80028 90057 92508 94518
4th Prize Rs.200/-
2958 3621 3670 4388 4494
4949 5808 6671 8303 8389
5th Prize Rs.100/-
0830 1611 2304 4677 5852
6600 8374 8530 8643 9017
6th Prize Rs.50/-
0075 2438 4619 5996 7598 9046
0197 2574 4688 6080 7636 9098
0407 2733 4843 6190 7659 9161
0487 2809 5122 6225 7718 9200
0780 2894 5129 6318 7731 9353
0843 2921 5330 6344 7753 9450
1280 2928 5352 6407 7820 9451
1318 3111 5374 6549 7842 9493
1473 3286 5394 6686 8068 9639
1627 3304 5647 6785 8190 9726
1682 3863 5744 6793 8508 9839
1850 3876 5840 7025 8511 9877
1900 4060 5886 7352 8554 9883
1941 4111 5901 7381 8695 9906
2072 4232 5927 7409 8715 9950
2136 4413 5961 7418 8774
2416 4492 5983 7499 8997

VISHNU SERIES Dr No:9
1st Prize Rs.100000/- 974609
2nd Prize Rs.7000/- 84299
3rd Prize Rs.3500/-
01124 19550 29358 37637 41213
48347 57486 90259 94523 99909
4th Prize Rs.200/-
2259 2817 2963 4755 4873
4973 5181 7161 8456 9840
5th Prize Rs.100/-
0829 4284 4364 5421 7009
7027 7446 7520 9006 9800
6th Prize Rs.50/-
0313 1619 3121 4928 6911 8933
0408 1710 3143 5105 6938 8996
0527 1773 3204 5138 7012 8998
0629 1797 3522 5314 7050 9048
0746 2087 3635 5328 7124 9126
0857 2099 4010 5533 7402 9191
0862 2101 4035 5553 7482 9311
1002 2180 4157 5866 7549 9347
1028 2294 4170 6077 8061 9388
1059 2373 4291 6098 8130 9478
1175 2414 4296 6152 8326 9718
1282 2472 4375 6223 8485 9732
1396 2524 4457 6226 8529 9877
1427 2789 4495 6309 8696 9880
1538 2881 4597 6362 8784 9985
1554 2986 4669 6397 8883
1579 3045 4897 6669 8919

DEAR SERIES Dr No:9
1st Prize Rs.100000/- 599361
2nd Prize Rs.7000/- 26923
3rd Prize Rs.3500/-
03501 09258 37974 44185 66186
69210 82237 89790 91076 93571
4th Prize Rs.200/-
0072 0310 3394 3725 3929
5620 7016 7373 7900 8167
5th Prize Rs.100/-
2697 3602 5365 6029 6074
6505 8261 8669 9165 9382
6th Prize Rs.50/-
0066 1274 2761 5126 6491 8567
0139 1451 2943 5280 6730 8847
0222 1468 3020 5383 6751 9120
0355 1698 3118 5400 6846 9123
0576 1747 3175 5414 7059 9196
0583 1927 3296 5445 7085 9321
0607 1946 3328 5543 7089 9356
0681 1961 3550 5639 7215 9445
0693 2001 3682 5642 7599 9458
0774 2015 3842 5677 7777 9497
0855 2084 3980 5682 7843 9650
0881 2246 4113 5768 8056 9740
0905 2317 4306 5948 8085 9768
1124 2323 4487 6216 8113 9837
1160 2471 4524 6424 8192 9912
1164 2531 4682 6433 8224
1176 2587 5029 6457 8276

THANGAM SERIES Dr No:9
1st Prize Rs.100000/- 937430
2nd Prize Rs.7000/- 33947
3rd Prize Rs.3500/-
31532 46319 47557 56725 77957
81473 84423 84448 88474 99954
4th Prize Rs.200/-
1044 1177 2206 2659 4359
4867 5268 7624 7934 9847
5th Prize Rs.100/-
0072 3816 3827 3993 4809
5640 5681 6754 9579 9750
6th Prize Rs.50/-
0048 1304 2509 4884 6956 8861
0156 1535 2643 5036 7050 9019
0168 1564 3140 5081 7060 9030
0236 1592 3241 5223 7185 9048
0271 1627 3323 5270 7307 9165
0300 1637 3552 5291 7326 9194
0423 1733 3563 5403 7330 9261
0438 1840 3646 5460 7363 9431
0450 1845 3780 5510 7454 9448
0457 1876 3828 5555 7482 9492
0551 1929 3883 5667 7838 9561
0650 2333 3886 6215 7958 9584
0721 2400 4034 6284 8210 9777
0846 2403 4053 6510 8348 9897
0939 2450 4219 6592 8433 9948
1123 2464 4489 6769 8448
1193 2505 4581 6939 8582

SWARNALAXMI SERIES Dr No:9
1st Prize Rs.100000/- 625440
2nd Prize Rs.7000/- 47888
3rd Prize Rs.3500/-
14512 25808 36278 36937 47387
58837 69530 71669 82257 93365
4th Prize Rs.200/-
1087 1161 5259 5376 5971
7393 7502 7692 9063 9963
5th Prize Rs.100/-
0102 1665 3198 3306 3436
5702 6454 6801 7564 8562
6th Prize Rs.50/-
0014 1839 3392 5377 7455 8541
0067 1883 3411 5414 7467 8887
0125 1947 3554 5563 7544 8897
0159 1987 3657 5751 7598 8950
0174 2009 3781 5760 7601 9152
0175 2188 3801 5869 7697 9226
0238 2258 3817 6070 7729 9431
0246 2337 3919 6335 7822 9536
0269 2349 3953 6399 7882 9552
0462 2363 4332 6531 7942 9652
0717 2372 4416 6585 7966 9662
0952 2515 4812 6811 8006 9708
1093 2658 4839 6905 8069 9939
1310 2729 4896 7064 8195 9942
1603 2743 5057 7081 8248 9975
1738 3120 5271 7263 8258
1832 3219 5291 7313 8538

LION SERIES Dr No:9
1st Prize Rs.100000/- 824907
2nd Prize Rs.7000/- 57675
3rd Prize Rs.3500/-
13246 13984 24309 35302 46254
46909 57343 68866 79629 92526
4th Prize Rs.200/-
0628 0768 0997 2317 4730
5037 5499 5632 6767 9169
5th Prize Rs.100/-
1464 2242 2780 3332 3800
5752 7557 7834 8370 9524
6th Prize Rs.50/-
0030 1548 3016 4065 6074 8540
0036 1636 3078 4167 6298 8697
0099 1730 3192 4356 6303 8750
0210 1799 3201 4360 6369 8773
0244 1805 3204 4376 6377 8844
0414 2032 3371 4570 6384 8961
0508 2076 3444 4604 6410 8978
0529 2232 3480 4714 6899 9111
0730 2257 3561 4748 7021 9583
0795 2259 3602 5025 7256 9663
0884 2292 3640 5129 7325 9693
1059 2495 3663 5155 7375 9739
1079 2670 3824 5216 7466 9801
1179 2702 3871 5392 7513 9828
1363 2958 3940 5505 7803 9851
1416 3007 3948 5532 8363
1474 3009 3951 6057 8463

28-8Pg3exHMNWJQE.qxd:28-8Pg3exHMNWJQE.qxd 1/1/02 7:30 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
28-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 210 పేజీలు: 12 వెల: 6.50

బెంగాల్‌లో మళ్లీ పెల్లుబికిన ఆందోళనలు 4లో

భారత్ బయోటెక్ నుంచి కలరా వ్యాక్సిన్


మంగళవారం మంత్రి లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్ దంపతులు

## ఏలూరులో వైఎస్సార్సీకి భారీ షాక్

### టిడిపిలో చేరిన మేయర్ షేక్ నూర్జహాన్ దంపతులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 27,ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు.ఏలూరులో వైసీపీ కి భారీ షాక్ తగిలింది.ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ(చంటి) నేతృత్వంలో ఏలూరు కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్, ఆమె భర్త ఎస్.ఎం.ఆర్.పెదబాబు టిడిపి >>2

# వికసిత్ ఎపి కోసం ప్రణాళిక

## నీతి ఆయోగ్ బృందంతో సిఎం చంద్రబాబు భేటీ

### వచ్చే ఐదేళ్లకు విజన్ డాక్యుమెంట్ సిద్ధం

### అమరావతి, పోలవరం నిర్మాణానికి నిధులివ్వాలని సిఎం వినతి

**విజయవాడ.ఆగస్టు 27,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యుత్తమ స్థాయి రాజధానిగా అమరావతిని నిర్మిస్తామని,రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందంజన ఉంచుతామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వెల్లడించారు. సీఎంతో నీతిఅయోగ్ ప్రతినిధులు భేటీ అయ్యారు. వికసిత్ ఏపీ-2047 రూపకల్పనపై చర్చించారు. 2047 నాటికి ఏపీని 2 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యమని నీతి అయోగ్ ప్రతినిధులకు సీఎం స్పష్టం చేశారు. అందుకే ఏపీ విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అక్టోబరు2 నాటికి ఈ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామని స్పష్టం చేసారు. మాక్రోటు మైక్రో విధానం అవలంబించేలా చర్యలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. వచ్చే ఐదేళ్లకు జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీని హై వాల్యూ అగ్రీ ప్రాసెసింగ్ హబ్‌గా రూపొందించడంతోపాటు పారిశ్రామికంగా యువతలో నైపుణ్యం పెంచేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు చెప్పారు. దేశ తూర్పుతీరానికి ఏపీని లాజిస్టిక్ హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. సంపూర్ణ పేదరిక నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజా భాగస్వామ్యం విధానాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ఆయన ఢిల్లీ పర్యటనలోని కీలకంశాలు, నీతిఆయోగ్ సమావేశ విషయాలు,రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సీఎం చంద్రబాబు పీ4 ప్రాజెక్టుగా పేదరికమనే అంశం



లేకుండా అందరికి సంక్షేమ వర్తింప చేయవచ్చునన్నారు. తొలి పది శాతం మంది సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరికి నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్-2047 లక్ష్యసాధనకు అవస రమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవ సాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి.పేదరికం లేని సమాజం,జనాభా సమతుల్యతపైకసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు.అన్ని రంగాల్లో కృతిమమేధ(ఎఐ)నిను అనుసంధాం చేస్తామన్నారు.రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొ స్తామన్నారు, అట్టడగుస్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శినిక ఉండాలన్నారు. మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళిక యుతంగా కార్యచరణ ఉండాలన్నారు.వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రోత్‌రేటు సాధిస్తే తలసరి >>2

## నేడు ఇ-కేబినెట్ భేటీ

### అంతా ఆన్‌లైన్‌లోనే..

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ ఈ నెల 28న జరుగనుంది. బుధవారం ఉదయం 11 గంటలకు మంత్రివర్గం భేటీ కానుంది. ఏపీ సర్కాకు ఈ-కేబినెట్ భేటీని నిర్వహించనుంది. 2014-2019మధ్య కాలంలో నాటి టిడీపి ప్రభుత్వం ఈ-కేబినెట్ నిర్వహించింది. తిరిగి మళ్ళీ రేపటి నుండి ఈ-కేబినెట్ నిర్వహణకు నిర్ణయం తీసుకున్నారు. అజెండా మొదలుకొని కేబినెట్ నోట్స్ వరకు ఆన్‌లైన్ ద్వారానే మంత్రులకు ప్రభుత్వం అందచేయనుంది. ఈ-కేబినెట్ నిర్వహణపై మంత్రుల వ్యక్తిగత కార్యదర్శులకు ప్రభుత్వం శిక్షణ నిచ్చింది. ఈ-కేబినెట్ వల్ల ఉపయోగాలను జీఏడీ పొలిటికల్ సెక్రటరీ సురేష్‌కుమార్ వివరించారు. ఈ మంత్రివర్గ సమావేశంలో పలు కీలకాంశాలపై చర్చించనున్నట్లు సమాచారం.

### జగన్ విదేశ పర్యటనకు

## సిబిఐ కోర్టు అనుమతి

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** అక్రమాస్తుల కేసులో నిందితునిగా ఉన్న మాజీ సిఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్ళేందుకు సిబిఐ కోర్టు అనుమతిచ్చింది. సెప్టెంబరు 3నుండి 25 వరకు కుమార్తె పుట్టిన రోజు కోసం యుకె వెళ్లేందుకు ఆయన కోర్టు అనుమతిని కోరారు. యుకె వెళ్ళే ముందు పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మొబైల్ నెంబరు,మెయిల్ వివరాలు కోర్టుకు,సిబిఐకి ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. జగన్‌కు ఐదేళ్ళ కాలపరిమితితో కొత్తపాస్‌పోర్టు జారీకి కూడా సిబిఐ కోర్టు నుండిఅనుమతి లభించింది.జగన్‌కు విదేశాలకు వెళ్లేందుకు అనుమతినివ్వవద్దని సీబీఐ తరపున్యాయవాదులు అభ్యంతరం పెట్టారు. వారి వాదనలను సిబిఐకోర్టు తోసిపుచ్చింది.

# నాకు రక్షణ కల్పించండి

### కడప ఎంపి అవినాష్‌రెడ్డి, దేవిరెడ్డి, చైతన్యరెడ్డి నుంచి ప్రాణభయం ఉంది

### వివేకా కేసులో సీబీఐ ఎస్పీ రాంసింగ్‌పై కేసు పెట్టాలని నన్ను బలవంతం చేశారు..

### సెంట్రల్ జైలులో చైతన్యరెడ్డి నాపై దాడి చేసి బెదిరించాడు..

### సమగ్రంగా విచారించి న్యాయం చేయాలని ఎస్పీకి విన్నవించిన దస్తగిరి

**కడప క్రైం, ఆగస్టు 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్‌వివేకా హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఈ కేసులో ముద్దాయిగా ఉన్న ప్రధాన అనుచరుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిల నుంచి తనకు, తన కుటుంబీకులకు ప్రాణహాని ఉందని వారి నుంచి రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజును వివేకా కేసులో అప్రూవర్‌గా ఉన్న షేక్ దస్తగిరి విన్నవించాడు. ఈ మేరకు మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసిన దస్తగిరి అనంతరం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాట్లాడాడు. వివేకా హత్య కేసులో తాను ఏ4 నిందితునిగా ఉండి అప్రూవర్‌గా మారానని అప్పటి నుంచి సీబీఐ వారు కోర్టు ఆదేశాల మేరకు తనకు గన్‌మెన్ సౌకర్యం కల్పించిందన్నారు. తాను జైలు నుంచి వచ్చిన తరువాత తమ సమీప బంధువుల అమ్మాయి ఎర్రగుంట్లలో ఎస్సీ కులానికి చెందిన అబ్బాయితో వెళ్లిపోయిందని ఆ విషయమై ఆ అమ్మాయి తల్లి నాతో చెప్పడంతో ఆమెతో కలిసి ఎర్రగుంట్ల పీఎస్‌కు వెళ్లి అక్కడ పోలీసులతో మాట్లాడిన సందర్భంలో అప్పట్లో ఉన్న ఎస్సైతో పాటు సీఐ ఈశ్వరయ్య తనను కొట్టడంతో పాటు మానసికంగా వేధించి దుర్భాషలాడాడన్నారు. తనపై కిడ్నాప్ కేసు పెట్టి జైలుకు పంపుతామని బెదిరించారని అంతేకాకుండా అమ్మాయి పంచాయతీకి వెళ్లిన తనను వివేకా కేసు విషయమై ఎస్పీ రాంసింగ్‌పై కేసు పెట్టాలని సీఐ ఈశ్వరయ్య తనను బెదిరించాడన్నారు. తనకు పై స్థాయి నుంచి ఒత్తిడి ఉందని వివేకా హత్య కేసులో అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిల ప్రమేయం ఉందని సీబీఐ ఎస్పీ రాంసింగ్ తనపై ఆవిధంగా చెప్పించి వారిని ముద్దాయిలుగా చేర్చారని ఎస్పీ రాంసింగ్‌పై వ్యతిరేకంగా సాక్షం చెప్పాలని అంతేకాకుండా ప్రెస్‌మీట్ పెట్టి వివరాలు తెలపాలని తనపై ఒత్తిడి తెచ్చారన్నారు. అందుకు నిరాకరించడంతో తనపై కిడ్నాప్ కేసు మోపడం జరిగిందన్నారు. దేవిరెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి మెడికల్ క్యాంప్ ఉంచి ఆ నెపంతో జైలులో తను ఉన్న బ్లాక్‌లో కలిసి నీవు తమ రాజకీయ జీవితం నాశనం చేశామని వివేకా కేసులో అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిల పేర్లు చెప్పి నిందితులుగా చేశావని సీబీఐ రాంసింగ్ చెప్పడంలో అలా చేశానని చెప్పి కోర్టులో సాక్షం చెబితే రూ.20కోట్లు ఇవ్వడం చేస్తామని అలాగే తమ కుటుంబంలో ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తామని లేనిపక్షంలో మిమ్మల్ని అంతం చేస్తామన్నాడన్నారు. ఆ సమయంలో ఆయనతో గొడవ జరిగిందని జైలు అధికారులు చైతన్యరెడ్డిని పంపారన్నారు. జైలు సూపరింటెండెంట్ జోక్యం చేసుకొని పై అధికారుల నుంచి ఒత్తిడి ఉందని వారిపై ఆరోపణలు మానుకోవాలని వారు బెదిరించారన్నారు. అంతేకాకుండా నాపై పలుచోట్ల కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని ఈ కేసులో అప్రూవర్‌గా మారినందుకు తనను హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నారని దస్తగిరి ఆరోపించాడు. నన్ను బెదిరించి నా కుటుంబీకులను, నన్ను చంపుతానని హెచ్చరిస్తున్న చైతన్యరెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి అనుచరులు, వైకాపా నాయకులపై నా అభ్యర్థతను పరిశీలించి తమకు ప్రాణరక్షణ కల్పించి న్యాయం చేయాలని ఎస్పీకి విన్నవించినట్లు తెలిపాడు.


అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిస్తున్న కలెక్టర్ షణ్మోహన్ సగిలి

## కలుషితాహారంతో 60 మంది విద్యార్థులకు అస్వస్థత

### ఏలేశ్వరం గురుకుల పాఠశాలలో దుర్ఘటన

### విద్యార్థులు సురక్షితం: కలెక్టర్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు27, ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా 60 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి విద్యార్థులకు శనగ పప్పు, క్యాబేజీ కూర పెట్టినట్లు ప్రిన్సిపాల్ కే.చంద్ర శారద తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4గంటలకు నలుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానిక ఏఎంఎంకు విషయం తెలుపగా ఉదయం 9గంటలకు మరొక 20మంది విద్యార్థులు, 11 గంటల కు మరో 20మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. 12గంటలకు మరో 16 మంది విద్యార్థులు నిరసించడంతో వీరందరిని అంబులెన్స్‌లో ఆరోగ్యశాఖ సిబ్బంది ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఏలేశ్వరం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థుల ఆరోగ్యపరిస్థితి కుదుటపడి, సురక్షితంగా ఉన్నారని జిల్లాకలెక్టర్ షణ్మోహన్ సగిలి >>2


మంగళవారం గుంతకల్లులో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఎం ఎం.విజయకుమార్

## రైల్వే సిబ్బందికి పెన్షన్‌గా సగం జీతం

### కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి ఊరట

### దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో 63 వేల మంది

### సీమ రైల్వే డివిజన్‌లో 11,700 మందికి లబ్ధి

### డిఆర్ఎం విజయ్‌కుమార్ వెల్లడి

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 27 ప్రభాతవార్త:** భారతీయ రైల్వే సహా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వశాఖలో పని చేస్తున్న 23 లక్షల మంది సిబ్బందికి వారు పొందే వేతనంలో యాభై శాతం పెన్షన్‌గా పొందే కేంద్ర ప్రభుత్వ ఏకీకృత పెన్షన్ స్కీమ్ అమలు చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ ఎం.విజయకుమార్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన తన సంబంధిత ఉన్నతాధికారులైన సీనియర్ డిపిఓ జయశంకం చౌహాన్, సీనియర్ డిఎఫ్ఎం పగ్గాల వి. రామిరెడ్డి, డిపిఓ కార్పిల్ అరోగాలతో కలిసి మాట్లాడుతూ ఈ నెల 24న, కొత్త పెన్షన్ స్కీమ్‌పై కేంద్రప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వ కార్మిక సంఘాల ఉమ్మడి సంప్రదింపుల యంత్రాంగం మధ్యసుహృద్భావ వాతావరణంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చర్చలు సఫలమై, ఏకాభిప్రాయం కుదిరిందన్నారు. ఎన్‌పిఎస్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని దేశ వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఉన్న డిమాండ్ నేపథ్యంలో సిబ్బంది పెన్షన్ సంస్కరణల కోసం కేంద్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ టివి సోమనాథ్ అధ్యక్షతన ప్రధాని నరేంద్రమోదీ కమిటీ ఏర్పాటు చేశారని, ఈకమిటీ వందకుపైగా ప్రభుత్వఉద్యోగుల సంస్థలతో సంప్రదింపులు, >>2

## అర్చకుల వేతనం ఇక రూ.15 వేలు

### ఆలయ ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ.10వేలకు పెంపు

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** మనోక్లేశాలు దరి చేరనివ్వని రీతిలో దేవాలయాలను అత్యంత ప్రశాంత నిలయాలుగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆధ్యాతిక పర్యాటక కేంద్రాలు అలయాలను అభివృద్ధి చేసేందుకు ఎండో, పారెస్ట్, టూరిజం మంత్రులతో కమిటీ వేస్తున్నామన్నారు.దేవాలయాల్లో ఆధ్యాత్మికత వెల్లి విరవాలని,దేవాలయాల్లో అపచారాలకు చోటు ఉండకూదన్నారు.బలవంతపు మత మార్పిడులు, అన్యమతస్తులు రాకూడదన్నారు.భక్తుల మనోభావాలకు ,ఆగమశాస్త్ర నిబంధనలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.దేవాలయాల ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి అవకాశం కల్పి స్తామన్నారు. అర్చకస్వాముల సంక్షేమానికి ప్రత్యేకనిర్ణయం తీసుకున్నామన్నా >>2

# తీరు మారకపోతే కఠిన చర్యలు

### లేపాక్షి ఎంజెపి హాస్టల్ సిబ్బందిపై మంత్రి సవిత ఫైర్

### హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి

### బాత్‌రూములు అపరిశుభ్రతపై మంత్రి మండిపాటు

### బియ్యంలో పురుగులు ఉండడంపై మంత్రి ఆగ్రహం

### ఏ సమస్య ఉన్నా స్వయంగా తనకు ఫోన్ చేయాలని మంత్రి సవిత సూచన


భోజన నాణ్యతను పరిశీలిస్తున్న మంత్రి సవిత

**లేపాక్షి, ఆగస్టు 27 ప్రభాతవార్త:** మీ ఇళ్లల్లో పిల్లలను అపరిశుభ్రమైన వాతావరణంలో పెంచుతారా, పురుగులు అన్నం పెడతారా మీ తీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని లేపాక్షి ఎంజెపి బిసిసంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బందిని, వార్డెన్‌ను రాష్ట్ర బిసిసంక్షేమశాఖ, చేనేత జౌళిశాఖామంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం మండలం లేపాక్షి ఎంజెపి బిసి సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ స్కూల్‌ను మంత్రి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ కలియతిరిగి అన్ని గదులు, బాత్‌రూములను పరిశీలించారు. బాత్‌రూములకు డోర్లు, విద్యుత్ సదుపాయం లేకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాత్‌రూముల చుట్టు అపరిశుభ్రత వాతావరణం వుండడంపై పారిశుద్ధ్య సిబ్బందిపై మండిపడ్డారు. హాస్టల్ చుట్టు నీరు నిల్వ వుండడంతో పొరపాటున విద్యార్థులు జారి పడితే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను మంత్రి ప్రశ్నించారు. అపరిశుభ్రతతో పాటు నీరు నిల్వ వుండడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. తాగునీటి ట్యాంకులు కూడా అపరిశుభ్రంగా వుండడంతో ట్యాంకు చుట్టూ పాచి వుండడంతో మంత్రి మండిపడ్డారు. మీ ఇళ్లల్లో ఇలాగే వుంచుతారా మీ పిల్లలకు ఇంటి వంటి చోట్ల నీరు తాగనిస్తారా అంటూ వారిని నిలదీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా వుండాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌ను మంత్రి ఆదేశించారు. హాస్టల్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విద్యార్థులకు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే ఇవ్వాలని, ఎప్పటికప్పుడు వేడి ఆహారం వండి పెట్టాలని వార్డెన్‌కు స్పష్టం చేశారు. విద్యార్థులకు జలుబు, జ్వరం లక్షణాలు వుంటే ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం అందించాలన్నారు. బయటి ఆహారాన్ని హాస్టల్‌లోకి ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దన్నారు. వైద్యసిబ్బందితో మాట్లాడుతూ విద్యార్థులను ఇంట్లో పిల్లల మాదిరిగా చూసుకోవాలన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించి పేరు పేరునా ఉపాధ్యాయ సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు మంత్రి సవిత ఆకస్మిక తనిఖీకి రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. అప్పటికప్పుడు హాస్టల్ పరిసరాలను నీటితో శుభ్రం చేయడం ప్రారంభించారు. ఈ దృశ్యాన్ని చూసి మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తానొచ్చానని ఇప్పుడా శుభ్రం చేయడమని మండిపడ్డారు.

**రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యంపై మండిపాటు :** మంత్రి సవిత స్టోర్ రూము, డైనింగ్ హాల్, వంటశాలను తనిఖీ చేశారు. స్టోర్ రూములో రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో >>2

## మదనపల్లెలో మళ్లీ సిఐడి తనిఖీలు 2లో

28-8pg7.qxd:28-8pg7.qxd 1/1/02 7:33 AM Page 1



# బెంగాల్‌లో మళ్లీ పెల్లుబికిన ఆందోళనలు

**హత్యాచార ఘటనపై విద్యార్థుల నిరసన వెల్లువ: కోలకతాలో బారికేడ్లను బద్దలుకొట్టి దూసుకు వెళ్లిన ఆందోళన కారులు**



**కోల్‌కతా, ఆగస్టు 27:** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలంటూ విద్యార్థి సంఘం పశ్చిమ బంగా ఛారనరత సమాజ్ మంగళవారం నిరసన చేపట్టింది. నబన్నా అభియాన్ పేరుతో హావ్‌డా నుంచి విద్యార్థులు ర్యాలీని ప్రారంభించారు. అయితే వీరిని పోలీసులు అడ్డుకోవడంతో హావ్‌డాలోని సంతర్‌గాచి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. మార్చ్‌లో పాల్గొన్న ఆందోళనకారులు బారికేడ్లను బద్దలు కొట్టేందుకు ప్రయత్నించారు. కొన్నింటిని లాగి పడేశారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వీరిపై బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీఛార్జి చేసి గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం అక్కడ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ర్యాలీ నేపథ్యంలో సిఎం మమతా నివాసం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఆందోళన నిర్వహించేందుకు అనుమతి కోరుతూ ఎలాంటి అభ్యర్థన రాలేదని పోలీసులు తెలిపారు. అలాగే ఈ మార్చ్ జరిగే సమయంలో హింసకు పాల్పడేందుకు కుట్ర పన్నారని ఆరోపిస్తూ నలుగురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఆ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ విద్యార్థులు అర్ధరాత్రి సమయంలో అదృశ్యమయ్యారని బిజెపి నేత సువేందు అధికారి ఆరోపించారు. విద్యార్థులు మిస్ అయ్యారంటూ కొందరు రాజకీయ నేతలు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నారని బెంగాల్ పోలీసులు ఎక్స్ వేదికగా స్పందించారు. ఎవరూ అదృశ్యం కాలేదన్నది నిజమని తెలిపారు. దీనికిసువేంద్ బదులిస్తూ ఆ విద్యార్థుల కుటుంబాలు హైకోర్టును ఆశ్రయించాయి. మమతా పోలీస్ కోర్టులో కలుద్దాం అంటూ పోస్టు పెట్టారు. ఈ ఆందోళన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కోల్‌కతా పోలీసు విభాగం 6 వేల మందిని మోహరించింది. అలాగే ఈ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 26 జిల్లాల కలెక్టర్లకు బాధ్యతలు అప్పగించింది. హేస్టింగ్స్‌లోని ఫోర్ట్ విలియం గేట్లకు సివిక్ వాలంటీర్లు గ్రీజ్ పూసిన దృశ్యాలు మీడియాలో వెలుగులోకి వచ్చాయి. నిరసనకారుల్ని అడ్డుకు నేందుకు అధికారులు ఈ విధంగా చేశారు. ఈ మార్చ్ నేపథ్యంలో ప్రజాజీవితానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది. పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. నబన్నా ర్యాలీ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ప్రేరేపితమని వామపక్ష నాయకురాలు బృందాకారత్ తీవ్ర విమర్శలు చేశారు.



## జపాన్‌కు తుఫాన్ ముప్పు..
# విమానాలు, బుల్లెట్ రైళ్ల రద్దు

**టోక్యో, ఆగస్టు 27:** టైఫూన్ షాన్‌షాన్ జపాన్‌ను వణికిస్తోంది. దేశంలోని పలుప్రాంతాలు ఈదురు గాలులతో అతలాకుతలమవుతున్నాయి. భారీ వర్షాల కారణంగా దేశప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. షాన్‌షాన్ ప్రభావంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు విమాన సర్వీసులు, బుల్లెట్ రైళ్లను రద్దు చేసినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం టైఫూన్ షాన్ షాన్ దక్షిణ అమామి వైపుగా కదులు తున్నట్లు తెలుస్తోంది. గంటకు 216 కిలోమీటర్ల వేగంతో వెళుతున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. భారీ వర్షాల కారణంగా హమా మత్సు, తోయోహాషి మధ్య బుల్లెట్ రైళ్ల సర్వీ సులను రద్దు చేయాల్సి వచ్చింది. కొన్నిగంటల తర్వాత సేవలను పునరుద్ధరించారు. మరికొన్ని ప్రాంతాల్లో కూడా హైస్పీడ్, లోకల్ రైళ్ల ప్రయాణం ఆలస్యమైనట్లు జపాన్ రైల్వే ప్రకటనలో పేర్కొంది. అనేక విమాన సర్వీ సులు, బుల్లెట్ రైళ్ల రాకపోకలను రద్దు చేశారు. రెండు రోజుల వ్యవధిలోనే దేశీయంగా 116 విమాన సర్వీసులను, అంతర్జాతీయంగా ఆరువిమానాలను రద్దు చేసినట్లు జపాన్ ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. టైఫూన్ షాన్‌షాన్ కదలి కలను బట్టి మరికొన్ని రైళ్ల సర్వీసులను రద్దు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బెంగాల్ రాజకీయాలను కుదిపేస్తున్న 'హత్యాచారం'

**కోల్‌కతా, ఆగస్టు 27:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన పశ్చిమబెంగాల్ రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనలోనిందితుడికి కఠిన శిక్ష పడాలంటూ గత కొంతకాలంగా వైద్య విద్యార్థులు, పలు విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా మంగళవారం మరోసారి తీవ్ర నిరసనలు చోటు చేసుకున్నాయి. అయితే, ఈ ఆందోళనలకు నాయకత్వం వహిస్తోంది పశ్చిమబంగ ఛాత్ర సమాజ్ అనే ఓ కొత్త స్టూడెంట్ యూనియన్. దీంతో ఈ పేరు ఇప్పుడు మార్మోగుతోంది. పశ్చిమబంగ ఛాత్ర సమాజ్ అనేది రికార్డుల్లో నమోదు కాని విద్యార్థి సంఘం. గత కొన్ని వారాల కింద తెరపైకి వచ్చింది. రవీంద్ర భారతి యూనివర్సిటీ మాస్టర్స్ విద్యార్థి ప్రబీర్ దాస్, కల్యాణి యూనివర్సిటీకి చెందిన శుభాంకర్ హల్దార్, రవీంద్ర ముక్త యూనివర్సిటీ విద్యార్థి సయన్ లాహిరి కలిసి నబన్నా అభియాన్ పేరుతో ఆందోళనలకు నేతృత్వం వహిస్తున్నారు. ఎలాంటి రాజకీయ పార్టీతో తమకు సంబంధం లేదని, కేవలం న్యాయం కోసం మాత్రమే తాము ఈ ఆందోళనకు పిలుపునిచ్చామని నిర్వాహకులు అంటున్నారు. ఈ సందర్భంగా మూడు డిమాండ్లను వినిపించారు. బాధితురాలికి న్యాయం జరగాలని, నిందితుడికి మరణశిక్ష విధించాలని, సిఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య విషయం ఏమిటంటే హత్యాచార ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులు నబన్నా మార్చ్‌కు దూరంగా ఉండటం గమనార్హం. ఛాత్ర సమాజ్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటించిన జూనియర్ వైద్యులు బుధవారం కోల్‌కతాలో ర్యాలీకి పిలుపునిచ్చారు. మరోవైపు ఈ విద్యార్థి సంఘం ఆందోళనలకు బిజెపి వెలుపలి మద్దతు ఇవ్వగా వామపక్షాలు దూరంగా ఉన్నాయి. ఇతర విద్యార్థి సంఘాలు కూడా వీరికి ఎలాంటి మద్దతు ప్రకటించలేదు. ఛాత్ర సమాజ్ ఆందోళన నేపథ్యంలో బెంగాల్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ర్యాలీకి ముందుగానే భద్రతను కట్టుదిట్టం చేసింది. ఈ మార్చ్‌కు ఎలాంటి అనుమతి లేదని చెబుతున్న పోలీసులు 6 వేల మందితో పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ఛాత్ర సమాజ్ ఆందోళనకు దిగింది.

ఈ మధ్యాహ్నం హావ్‌డా వంతెన వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించేందుకు నిరసనకారులు యత్నించారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. లాఠీఛార్జి చేసి, భాష్పవాయువు ప్రయోగించి ఆందోళనకారులను చెదరగొడుతున్నారు. ఈ క్రమంలోనే ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# పుతిన్‌కు మోడీ ఫోన్.. ఉక్రెయిన్ పర్యటనపై చర్చ



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని నరేంద్రమోడీ.. చర్చలు, సంప్రదింపులతో వివాదాన్ని పరిష్కరించుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఫోన్ చేసిన ప్రధాని మోడీ.. ఉక్రెయిన్ పర్యటన వివరాలను పంచుకోవడంతోపాటు సంక్షోభానికి ముగింపు పలికే మార్గాలపై తన అభిప్రాయాలు పంచుకున్నారు. 'ఇరు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాం. రష్యా-ఉక్రెయిన్ మధ్య నెలకొన్న వివాదంపై అభిప్రాయాలను పంచుకున్నాం. శాంతియుత మార్గాల్లో సంక్షోభానికి ముగింపు పలకడం, అక్కడ శాంతి-స్థిరత్వం కోసం భారత్ పూర్తి మద్దతు అందిస్తుందని పునరుద్ఘాటించా' అని ప్రధాని మోడీ 'ఎక్స్'లో పేర్కొన్నారు. మరోవైపు, ఉక్రెయిన్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని మోడీపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రశంసలు కురిపించారు. తన పర్యటన ద్వారా మోడీ శాంతి సందేశం పంపారని కొనియాడారు. అక్కడ కొనసాగుతున్న మానవతా సాయానికి మద్దతుగా నిలిచారని బైడెన్ వ్యాఖ్యానించారు.



# బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలిగా మాయావతి ఏకగ్రీవం

**లక్నో, ఆగస్టు 27:** బహుజన్‌సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడుగా మాయావతి ఏకగ్రీవంగా మళ్లీ ఎన్నికయ్యారు. బిఎస్‌పి కేంద్ర కార్యనిర్వాహక కమిటీ ప్రత్యేక సమావేశంలో ఈనిర్ణయం జరిగిందని పార్టీ నేతలు తెలిపారు. సీనియర్ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్రపార్టీయూనిట్లు, పార్టీప్రతినిధులు మాయావతిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ దేశవ్యాప్తంగా తమతమ ఏకాభిప్రాయాన్ని తెలిపారని పార్టీ ప్రకటన విడుదల చేసింది. 68ఏళ్ల మాయావతి ఉత్తర ప్రదేశ్‌కు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగాపనిచేసారు. బిఎస్‌పి వ్యవస్థాపకుడు కాన్షీరామ్ మాయావతిని తన రాజకీయ వారసురాలిగా రెండుదశాబ్దాల క్రితమే ప్రకటించారు.

# 'అమ్మ'కు మోహన్ లాల్ రాజీనామా



**తిరువనంతపురం, ఆగస్టు 27:** మళయాళం చలనచిత్ర నటీనటుల సంఘానికి అధ్యక్షుడుగా కొనసాగుతున్న మోహన్‌లాల్ తన పదవికి రాజీనామాచేసారు. అమ్మగా పిలిచే ఈ అసోసియేషన్‌లో అధ్యక్షుడుగా కొనసాగుతున్న మోహన్‌లాల్ కొందరు మాలివుడ్ పెద్దప్రముఖలపై అత్యాచారం ఆరోపణలు రావడంతో ప్రముఖులు కొందరు ఇప్పటికే తప్పుకోగా అధ్యక్ష పదవిలో కొనసాగడానికి సుముఖత వ్యక్తం చేయని మోహనల్‌లాల్ రాజీనామా చేసారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో నిర్మాత రంజిత్ బాలకృష్ణన్, నటుడు సిద్ధికీ కూడా ఉన్నారు. మొత్తం కార్యనిర్వాహక కమిటీ సభ్యులు కూడా రాజీనామాలు చేసారు. అనంతరం అమ్మ ఒక ప్రకటన విడుదలచేసింది. నైతిక బాధ్యత వహిస్తూ అసోసియేషన్‌ను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. కమిటీలో కొందరిపైనా ఆరోపణలు రావడంతో నైతికబాధ్యతగా మొత్తం కమిటీ సభ్యులు రాజీనామాలు సమర్పించారు. జస్టిస్ హేమ కమిటీ నివేదిక బహిర్గతం కావడంతో మాలివుడ్ పరిశ్రమ ప్రతిష్ట మసకబారింది. పరిశ్రమలో మహిళా సాంకేతిక సిబ్బంది, నటులు ఎదుర్కొంటున్న అవమానాలతో సుదీర్ఘ నివేదికను అందించారు. 2019లో ఈ కమిటీ నివేదిక ఇచ్చినా ఇప్పటివరకూ వెలుగులోకి రాలేదు. న్యాయపరమైన సవాళ్లను అధిగమించి తాజాగా ప్రభుత్వం విడుదలచేసింది. నటుడు బాబూరాజ్‌తో సహా అనేకమంది మళయాళం నటులపై వచ్చిన ఆరోపణలతో వారంతా కూడా రాజీనామాలుచేసారు. అమ్మకు బాబూరాజ్ కార్యదర్శిగా ఉన్నారు. ప్రస్తుతం రంజిత్ బాలకృష్ణన్, సిద్ధిఖీ, బాబూరాజ్‌ల తోపాటు మరో నటి మినుమునీర్‌కూడా ఎం ముకేష్, జయసూర్య వంటి మరో ఇద్దరుప్రముఖ నటులపై ఆరోపణలు చేసింది. తనపై భౌతికంగాను, అసభ్యకరంగా ప్రవర్తించారని, 2013లో ఒక సినిమా సెట్‌లో తనపట్ల అసభ్యంగా వ్యవహరించినట్లు తెలిపింది. మనియన్‌పిల్లరాజు అనే మరో చలనచిత్ర సంఘం సభ్యుడిపైనా మినూమునీర్ ఇదే ఆరోపణలుచేసారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రత్యేక దర్యాప్తు కమిటీ సిట్‌ను ఏర్పాటుచేసి లైంగిక ఆరోపణలన్నింటిపైనా సమగ్రదర్యాప్తు చేయాలని ఆదేశించారు.

# కాశ్మీర్ ఎన్నికలకు నిషేధిత సంస్థ మాజీ సభ్యుల నామినేషన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** జమ్మూకాశ్మీర్ శాసనసభకు మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ విడత పోలింగ్‌కు నామినేషన్ దాఖలు చేయడానికి మంగళవారమే చివరిరోజు కావడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఈ క్రమంలో నిషేధిత సంస్థ 'జమాతే ఇస్లామీ-జమ్మూకాశ్మీర్ (జెఐజెకె)'కు చెందిన పలువురు మాజీ సభ్యులు నామినేషన్ వేసి, ఎన్నికల్లో పోటీకి సిద్ధమయ్యారు. సంస్థ మాజీ చీఫ్ తలత్ మాజీద్, సర్జన్ బర్కతీ, సయార్ అహ్మద్ రేషీ తదితరులు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్‌లు సమర్పించారు.

జమాతే ఇస్లామీ.. జమ్మూ-కాశ్మీర్‌లో అతిపెద్ద రాజకీయ, మతపరమైన సంస్థ. దీనికి పాఠశాలలు, ఇతర సామాజిక మౌలిక సదుపాయాలతో కూడిన భారీ నెట్‌వర్క్ ఉండేది. అయితే, ఈ సంస్థ ఉగ్రవాదానికి మద్దతు ఇస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. 1990ల్లో కాశ్మీర్‌లో ఉగ్రవాద సంస్థ అయిన 'హిజ్బుల్ ముజాహిదీన్'కు సైద్ధాంతిక మార్గదర్శిగా దీనికి పేరుంది. ఈ క్రమంలోనే.. 2019 ఫిబ్రవరి 28న కేంద్రం దీన్ని చట్టవిరుద్ధమైన సంస్థగా ప్రకటించి నిషేధించింది. ఈ యేడాది ఫిబ్రవరిలో ఆ నిషేధాన్ని పొడిగించారు. దేశ భద్రత, సమగ్రత, సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా ఈ సంస్థ తన కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు గుర్తించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆ సందర్భంగా తెలిపారు. 2019లో ఆర్టికల్ 370 రద్దవడంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూకాశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి. చివరిసారి 2014లో ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. ఈసారి మూడు విడతల్లోనే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయనున్నారు. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు గానూ.. తొలిదశలో 24 అసెంబ్లీ స్థానాలకు, రెండు, మూడు దశల్లో వరుసగా 26, 40 స్థానాలకు పోలింగ్ జరగనుంది. సెప్టెంబరు 18న తొలి విడత, సెప్టెంబరు 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇదిలా ఉంటే.. బిజెపి 29 మంది అభ్యర్థులతో కూడి మూడో జాబితాను తాజాగా విడుదల చేసింది.

# 29 మందితో బిజెపి మూడో జాబితా



**శ్రీనగర్,ఆగస్టు 27:** జమ్ముకాశ్మీర్ ఎన్నికలకోసం భారతీయ జనతాపార్టీ మంగళవారం మరో 29 మంది అభ్యర్థులతో జాబితానుప్రకటించింది. దీనితో మొత్తం 45 స్థానాలకు బిజెపి జమ్ముకాశ్మీర్‌లో అభ్యర్థులను ప్రకటించినట్ల యింది. ముందురోజే పార్టీ 44 మందిని ప్రకటించినా తర్వాత రద్దుచేసి కేవలం 15 మంది అభ్యర్థులను మాత్రమే తొలివిడత పోలింగ్ జరిగే ఎన్నికల కోసమని ప్రకటించింది. ఆ తర్వాత మరో జాబితాను కేవలం ఒకే ఒక్క పేరుతో విడుదలచేసింది. పార్టీ రెండో విడత ఎన్నికలకోసం పది మంది అభ్యర్థులనుప్రకటించగా మూడోదశ ఎన్నికలకోసం 19 మంది అభ్యర్థులను ప్రకటించింది. రోహిత్ దూబే స్థానంలో ఈసారి బల్‌దేవ్‌రాజ్ శర్మను శ్రీమాతా వైష్ణోదేవి స్థానం నుంచి పోటీకి దించింది. దేవేందర్‌సింగ్ రాణాను నగ్రోటానుంచి సతీష్‌శర్మను భిల్లావర్‌నుంచి పోటీకి దించింది. మాజీ డిప్యూటి ముఖ్యమంత్రి నిర్మల్ సింగ్ ఈస్థానంనుంచి గత ఎన్నికల్లో పోటీచేసారు. అయితేనౌషేరాకు తన అభ్యర్థిని ఇప్పటికీ ప్రకటించలేదు. 2014లో ఇక్కడ బిజెపి అభ్యర్థి ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్ రైనా ఆనాడు ఈస్థానం నుంచే గెలిచారు. గాంధీనగర్ స్థానంలో సీనియర్ నాయకుడు డిప్యూటి సిఎం కవీందర్ గుప్తా కూడా గత ఎన్నికల్లో గెలిచారు. కాంగ్రెస్; నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు కూడా సోమవారం సీట్ల వాటాలను కూడా ఖరారుచేసుకున్నాయి. జమ్ముకాశ్మీర్‌లో 51స్థానాలకు ఎన్సీ, 32 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీలు పోటీచేయాలని నిర్ణయించాయి. 90మంది సభ్యులున్న జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి మూడుదశల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18, అక్టోబరు ఒకటవ తేదీమధ్యలోమూడు విడతలుగా జరుగుతున్నాయి. అక్టోబరు నాల్గవ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుంది. 2014లో బిజెపి ఆనాడు పిడిపి మెహబూబా ముఫ్తీతో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసింది. తర్వాత మద్దతును ఉపసంహరించుకుని రాష్ట్రపతి పాలన రావడం ఆపై 370వ అధికరణం రద్దు, రెండు ప్రాంతాలుగా జమ్ముకాశ్మీర్‌ను విభజించింది. అసెంబ్లీతో కూడిన జమ్ముకాశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతంగాను, అసెంబ్లీలేని కేంద్రపాలిత ప్రాంతంగా లడక్‌ను ఏర్పాటు చేసింది.

# భారత్ బయోటెక్ నుంచి కొత్త కలరా వ్యాక్సిన్



**హైదరాబాద్, ఆగస్టు 27:** ప్రైవేటురంగ ఔషధ తయారీ కంపెని భారత్ బయోటెక్ మంగళవారం కలరా కొత్త వ్యాక్సిన్‌ను విడుదలచేసింది. హిల్‌చాల్‌గా పేర్కొంటున్న ఈ మౌఖిక వ్యాక్సిన్‌ను విడుదలచేస్తున్నట్లు వెల్లడించింది. హిల్‌చాల్ లేదా బిబివి131ను కంపెనీ అమెరికాలోని మెర్క్, వెల్‌కమ్ ట్రస్టుల సౌజన్యంతో అభివృద్ధిచేసింది. కలరాను తుదముట్టించేందుకు ఈ ఔషధం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా నోటిద్వారా వేసుకునే వ్యాక్సిన్‌కు ఎంతో డిమాండ్ ఉంది. 100 మిలియన్ డోసుల వ్యాక్సిన్ అవసరమని తెలుస్తోంది. అయితే ఆమేరకు ఈ డోసుల కొరత తీవ్రంగా ఉన్నట్లు తేలింది. కేవలం ఒకే ఒక్క తయారీ సంస్థ ఉండటంతో ఈఔషధానికి తీవ్ర కొరత ఏర్పడింది. భారత్‌బయోటెక్ హైదరాబాద్, భువనేశ్వర్‌లలో భారీ స్థాయి ఉత్పత్తి సౌకర్యాలను ఏర్పాటుచేసుకుంది. సాలీనా 200 మిలియన్ డోసుల హిల్‌చాల్ ఔషధం ఉత్పత్తిచేయనున్నట్లుప్రకటించింది. క్లినికల్ అధ్యయనం, బహుళ అంచెల్లో జరిగిన పరీక్షలు మూడోదశ పరీక్షలు వ్యాక్సిన్‌భద్రతను, వ్యాధినిరోధకశక్తిని పెంచుతున్నట్లు ధృవీకరించారు. ప్రస్తుతం ఉన్న నోటిద్వారా వినియోగించే మందులకు ఎంతమాత్రం తగ్గదని ప్రజారోగ్యానికి ఎలాంటి హాని ఉండదని వెల్లడించింది. ఈ వ్యాక్సిన్ సింగిల్ డోస్ వ్యాక్సిన్ అని 14 ఏళ్ల వయసువారి వరకూ ఈ వ్యాక్సిన్ వాడవచ్చుని, మరీ ముఖ్యంగా ఏడాదిపైబడిన పసికందులకు ఈ వ్యాక్సిన్ వేయవచ్చని కంపెనీ వెల్లడించింది.

## పక్కపక్కనే భారత్, చైనా యుద్ధ నౌకలు..
# శ్రీలంక తీరంలో అనూహ్య పరిణామం



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఓ వైపు లద్దాఖ్ సరిహద్దులో సైనిక ప్రతిష్టంభన మరోవైపు హిందూ మహాసముద్రంలో పట్టుకోసం ప్రయత్నాలు ఇలా అనేక అంశాల్లో గత కొంతకాలంగా భారత్, చైనా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. శ్రీలంక తీరంలో ఇరుదేశాల యుద్ధనౌకలు పక్కపక్కనే లంగరేశాయి. క్షిపణి విధ్వంసక భారత యుద్ధ నౌక ఐఎన్‌ఎస్ ముంబయి సోమవారం అధికారిక పర్యటన నిమిత్తం కొలంబో తీరానికి చేరుకుంది. అదే సమయంలో చైనాకు చెందిన మూడు యుద్ధ నౌకలు 'హీ ఫీ', 'వుజిషాన్', 'క్విలియాన్‌షాన్' కూడా ఇదే పోర్టుకు అధికారిక పర్యటనకు వచ్చాయని శ్రీలంక నేవీ ఓ ప్రకటనలో వెల్లడించింది. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఐఎన్‌ఎస్ ముంబయి శ్రీలంక తీరానికి వెళ్లింది. 163 మీటర్ల పొడవైన ఈ డెస్ట్రాయర్‌లో 410 మంది సిబ్బంది ఉన్నారు. ఈ నౌకకు 2001లో భారత నేవీలోకి తీసుకున్నారు. ఈ నౌక శ్రీలంక పోర్ట్‌కు వెళ్లడం ఇదే తొలిసారి. శ్రీలంక నౌకాదళంతో కలిసి ఇది పలు కార్యక్రమాల్లో పాల్గొననుంది. ఇక ఐఎన్‌ఎస్ ముంబయి కొలంబో తీరంలోఉన్న సమయంలోనే చైనా యుద్ధనౌకలు కూడా అక్కడకు చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. హీఫీ యుద్ధనౌకలో 267 మంది, వుజిషాన్‌లో 872 మంది, క్విలియాన్‌షాన్‌లో 334 మంది చైనీస్ సిబ్బంది ఉన్నారు. ఇవి హిందూ మహాసముద్రంలోకి ప్రవేశించినప్పటికీ వీటి కదలికలను భారత నేవీ ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తూనే ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# హార్యానాలో జట్టుకట్టిన జేజేపీ, ఆజాద్ సమాజ్ పార్టీలు!
## 70 సీట్లలో జేజేపీ, 20 స్థానాల్లో ఆజాద్ సమాజ్ పోటీ



**చండీగఢ్, ఆగస్టు 27:** అసెంబ్లీ ఎన్నికలవేళ హర్యానాలో కొత్త పొత్తులు తెరపైకి వస్తున్నాయి. జన్‌నాయక్ జనతాపార్టీ, చంద్రశేఖర్ ఆజాద్ స్థాపించిన ఆజాద్ సమాజ్‌పార్టీలు మంగళవారం కూటమిగా జట్టుకట్టాయి. 90 అసెంబ్లీ స్థానాలకు పోటీచేయనున్నట్లు ప్రకటించాయి. 90 స్థానాల్లో దుష్యంత్ చౌతాలా జెజెపి 70 స్థానాల్లో పోటీచేయనుండగా ఆజాద్ సమాజ్ పార్టీ మిగిలిన 20 స్థానాల్లో పోటీ చేస్తుంది. జెజెపి చీఫ్ దుష్యంత్ చౌఐతాలా ఈ కూటమి ఏర్పడినట్లు ఆజాద్‌సమాజ్ పార్టీతోకలిసి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు ఢిల్లీలో ప్రకటించారు. చౌతాలా, చంద్రశేఖర్‌లు ఇద్దరూ కూడా రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని, యువ ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. మాజీ హోంమంత్రి అనిల్‌విజ్ ముందురోజే హర్యానాల్లో జరిగే ఎన్నికల్లో మళ్లీ బిజెపిదే గెలుపు అని ప్రకటించిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీని సులువుగా ఓడించేస్తామని మంత్రి తెలిపారు. ఎన్నికలకు ముందు నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామాచేసి బిజెపిలో చేరడం జెజెపికి ఒక షాక్ అనే చెప్పాలి. మొత్తం పదిమందిలో ఆరుగురు ఎమ్మెల్యేలు పార్టీని వీడారు. నలుగురు ఎమ్మెల్యేల్లో మాజీ మంత్రి అనేఊప్ ధనక్, దేవేందర్ బబ్లి, రామ్‌కరణ కాలా, ఈశ్వర్‌సింగ్‌లున్నారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు వారు ప్రక టించారు. కేవలం ఇపుడు జెజెపికి ముగ్గురు మాత్రమే ఉన్నారు. వారు నైనా చౌతాలా అంటే దుష్యంత్ చౌతాలా తల్లి భద్ర స్థానంలో కొనసాగుతున్నారు. దుష్యంత్ కూడా ఎమ్మెల్యేగా ఉఛ్‌నా కలన్‌నుంచి పోటీచేసి గెలిచారు.

# కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీ సెప్టెంబరు 3వరకూ పొడిగింపు



**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** ఢిల్లీ లిక్కర్‌పాలసీకి సిబిఐ నమోదుచేసినకేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎలాంటి ఊపశమనం లభించలేదు. కేజ్రీవాల్ జ్యుడిషియల్‌కస్టడీని సెప్టెంబరు 3వ తేదీవరకూ రౌస్ అవెన్యూకోర్టుప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా మంగళవారం పొడిగించారు. అంతకుముందు విధించిన కస్టడీ గడువు నేటితోముగియడంతో కేజ్రీవాల్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుముందు హాజరుపరిచారు.సిబిఐ దాఖలుచేసిన నాలుగో ఛార్జి షీటుపై నిర్ణయాన్ని కూడా రౌస్‌అవెన్యూ కోర్టు రిజర్వు చేసింది.ఈ ఛార్జిషీటులో కేజ్రీవాల్, మరో ఐదు గురిపేర్లను సిబిఐ చేర్చింది. సెప్టెం బరు 3న దీనిపై కోర్టు విచారణ జరపనున్నది. సిబిఐ ఈడీ దర్యాప్తుచేస్తున్న ఎక్సైజ్ పాలసీ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆప్ చీఫ్‌కేజ్రీవాల్ ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్నారు. కాగా ఎక్సైజ్‌పాలసీ కేసులో బెయిల్‌కోరుతూ కేజ్రీవాల్ దాఖలుచేసిన పిటిషన్‌పై విచారణను సెప్టెంబరు ఐదవతేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. అఫిడవిట్ సమర్పించేందుకు మరింత గడువు కావాలని సిబిఐ కోరడంతో సుప్రీం నిర్ణయం ప్రకటించింది. తనకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ ఒక పిటిషన్, సిబిఐ తనను అరెస్టుచేయడాన్ని సవాల్ చేస్తూ మరో పిటిషన్‌ను కేజ్రీవాల్ దాఖలుచేసిన సంగతి తెలిసిందే.

28-8Pg5exHMNWJQET.qxd:28-8Pg5exHMNWJQET.qxd 1/1/02 6:28 AM Page 1





## ఏలేశ్వరం ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏలేశ్వరం గురుకులంలో విద్యార్థినులకు అస్వస్థతపై ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ ఆరా మెరుగైన వైద్య సేవలు అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కు ఆదేశం కాకినాడ జిల్లా ఏలేశ్వరంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకులంలో 30 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ఈ రోజు ఉదయం నుంచి కడుపు నొప్పి విరేచనా లతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలియగానే కాకినాడ జిల్లా కలెక్టర్ తో ఉపముఖ్యమంత్రి మాట్లాడారు. విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలందించే ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థి తులను తెలుసుకోవాలని ఆదేశించారు. వీరికి చికిత్స నిమిత్తం ఏలేశ్వరంఉ ఆసుపత్రికి స్పెషలి స్టులను పంపిం చాలన్నారు. గురు కులంలో విద్యార్థినులకు అందించిన ఆహారం, తాగు నీరు పరీక్షలు చేయించాలని స్పష్టం చేశారు.



## పార్టీ పట్టించుకోవడం లేదు జనసేనలోకి వెళ్తున్నానని ప్రచారం చేస్తున్నారు

**- మాజీ మంత్రి బాలినేని కీలక వ్యాఖ్యలు**

**ఒంగోలు, ప్రభాతవార్త :** మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీలో రెబల్. పార్టీని డైరెక్టుగా కామెంట్ చేయడమే కాదు. పార్టీ తప్పులను ఓపెన్‌గా చెప్తుంటారు బాలినేని. ఒంగోలులో ఓటమి తరువాత బాలినేని పార్టీ మారతారని ఆయన జనసేనలోకి వెళ్తున్నారన్న చర్చ జోరుగా సాగుతుంది. వైసీపీలో ఎన్నికల ముందు నుండే అంటిముటనట్లుగా ఉంటున్న బాలినేని ఇప్పుడు పార్టీ మార్పు ఖాయమన్నది ఆ ప్రచార సారాంశము. అయితే పార్టీ మార్పుపై మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాస గృహంలో తనను కలిసిన విలేకర్లతో ఆయన ఈ విధంగా స్పందించారు. ఈవీఎంలపై తాను చేస్తున్న పోరాటానికి కనీసం పార్టీ పట్టించుకోవడం లేదన్నారు. పార్టీకి చెబుదామంటే కనీసం వినే పరిస్థితుల్లో లేదన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేశానని అన్నారు. అయినా ఎవరు తనవైపు చూడటం లేదన్నారు. తాను జనసేనలోకి వెళ్తున్నానని చేస్తున్నారని, బహుశ జనసేనలోకి వెళ్ళకుండా ఉండేందుకు కూడా తనపై ఇలా ఆరోపణలు చేస్తున్నారేమోనని బాలినేని వ్యాఖ్యానించారు. తనకు ప్రజలు మద్దతుగా ఉన్నారని, ఎవరికి భయపడేది లేదన్నారు. నేను ప్రజలకు సేవకుడినని, ప్రకాశం జిల్లా ప్రజలు నా వెన్నంటి ఉండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని వారి కోసం ఏమి చేయడానికైనా తాను సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు. తనకు ప్రజలు మద్దతుగా ఉన్నారని, ఎవరికి భయపడేది లేదన్నారు.

# జగన్ హయాంలో డిస్కంల అప్పులు తీర్చడానికి మళ్లీ అప్పులు:మంత్రి గొట్టిపాటి

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వపాలనలో విద్యుత్ వ్యవస్థ సర్వనాశనం అయ్యిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రిజగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని తెలిపారు. గడిచిన ఐదేళ్ల కాలంలో డిస్కంల అప్పుడు అంతకంతకు పెరిగాయని ఆరోపించారు. డిస్కంల అప్పులు పేరు చెప్పి కరెంటు బిల్లులు పెంచి జగన్ రెడ్డి ప్రజల రక్తం తాగారని మండిపడ్డారు. నాడు చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లఓ ఒక్కసారి కూడా కరెంట్ బిల్లులను పెంచింది లేదన్నారు. అయితే జగన్ రెడ్డి మాత్రం ఐదేళ్ల కాలంలో 9 సార్లు విద్యుత్ చార్జీలను పెంచారని దుయ్యబట్టారు. డిస్కంల పేరు చెప్పి జగన్ విద్యుత్ చార్జీలు పెంచినా డిస్కంలకు ఒరిగింది ఏమీ లేదని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. అంతేగాకుండా వైసీపీ హయాంలో అప్పుడు 79 శాతం పెరిగినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం అప్పు తెస్తే కాని నడవలేని స్థితిలో డిస్కంలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. గత ప్రభుత్వం చెల్లించాల్సి న సబ్సిడీలు ఇతర మొత్తాలు కలిపి ఇప్పటికి రూ.34954 కోట్లను బకాయిలుగా ఉన్నాయని తెలిపిన మంత్రి వైసిపి ఏలుబడిలో డిస్కంల అప్పులు కట్టడానికి మళ్లీ మళ్లీ అప్పులు చేశారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఉన్న పరిస్థితిని మార్చే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి రవి కుమార్ పేర్కొన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత డిస్కంల పనితీరు దారుణంగా పడిపోయిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. వాటి పని తీరు ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రేటింగ్‌లో కూడా మన డిస్కంల ఏ నుంచి బీ, సీ ,డీ కేటగిరిలకు పడిపోయినట్లు గుర్తు చేశారు రేటింగ్ పడిపోవడంతో అప్పులపై వడ్డీ రేటు



పెరిగిందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన సమయంలో కూడా చంద్రబాబు నాయుడు విధానపరమైన నిర్ణయాల కారణంగా డిస్కంల పనితీరులో ఏ రేటింగ్ ఉండేవని గుర్తు చేశారు. విభజనసమయంలో ఏపీ చాలా ఇబ్బందులు ఎదుర్కొందని సవాళ్ల మనకు కొత్తమేమీ కాదని అన్నారు. విద్యుత్ వ్యవస్థను పటిష్టం చేయడంలో చంద్రబాబు నాయుడు కు మంచి ట్రాక్ రికార్డ్ ఉందని చెప్పారు. సీఎం ఇప్పుడు విద్యుత్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. త్వరలోనే అప్పులను తగ్గించి, డిస్కంలను గాడిలో పెట్టేలా చర్యలు చేపట్ట నున్నట్లు స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వ రేటింగ్ ల్లో ఏ ప్లస్ కోసం తాము ఆరాటపడమని తెలిపిన ఆయన మా పనికి తగ్గ ఫలితాలు రాను న్న రోజుల్లో ప్రజలు చూస్తారని వివరించారు. ఎట్టిపరిస్థితుల్లో కూడా ప్రజల మీద అధిక బారం వేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.

## కానిస్టేబుల్ పోస్టులకు త్వరలో దేహాదారుఢ్య పరీక్షల షెడ్యూల్!

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం హయాంలో అర్ధవంతంగా ఆగి పోయిన కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసుం దుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తుంది. కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించి కోర్టులో కొన్ని కేసులు నమోదైన సంగతి తెలిసిందే. వీటిపై న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకుని తదుపరి కార్యాచరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై ఇప్పటికే డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, పోలీసు నియామక మండలి చైర్మన్ పీహెచ్‌డీ రామకృష్ణ సమీక్షలు నిర్వహించారు.ఆగస్టు నెలాఖరులోగా నియామక ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6100 పోలీస్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి 2022 నవంబరు 28న నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. గతేడాది జనవరి 22న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించగా ఈ పరీక్షకు 458219 మంది హాజరయ్యారు. గతేడాది ఫిబ్రవి 5న ఈ ఫలితాలు కూడా వెలువడ్డాయి. వీరిలో తదుపరి దశకు 95209 మంది అభ్యర్థులు ఎంపిక య్యారు. అర్హత సాధించిన వారిలో 77876 మంది పురుషులు, 17332 మంది మహిళలు ఉన్నా రు. వీరికి అదే ఏడాది 13 నుంచి 20వ తేదీ వరకూ ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్ ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్ట్‌లు నిర్వ హించాల్సి ఉంది. ఈ మేరకు హాల్ టికెట్లు కూడా జారీ చేశారు. అయితే ఈ ప్రక్రియ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల వల్ల ఆగిపోయింది. ఆ ఎన్నికలైపోయాక కూడా నియామక ప్రక్రియ కొనసాగించలేదు. ఇక అప్పటి నుంచి ఈ పోస్టుల భర్తీ గురించి పట్టించుకున్నా నాథుడే లేడు ఇటీవల అధికారం చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం ఆ నియామక ప్రక్రియ కొనసాగింపు బాధ్యత తీసుకుంది.

ప్రిలిమినరీ పరీక్ష అనంతరం తదుపరి దశకు ఎంపికైన 95208 మంది అభ్యర్థులకు రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించాలి.

నోటిఫికేషన్ జారీ కంటే రెండేళ్ల ముందు నుంచే అభ్యర్థులు కోటి ఆశలతో ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.

## ఇసిని కలిసిన వైఎస్సార్సీ బృందం

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో ఎన్నికల ప్రధానాధికారిని కలిసింది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బృందం ఏపీ సీఈవోను కలిసిన టీమ్‌లో మాజీ మంత్రులు అంబటి రాంబాబు మెరుగ నాగార్జున ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితర నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా మే 13న తేదీన ఎన్నికలు జరిగితే జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వచ్చాయి. కూటమి గెలుపు షాక్ ఇచ్చింది . మొదట నమ్మలేకపోయాం అన్నారు. అయితే ఓట్ ఫర్ డెమాక్రసీ అనే సంస్థ పోలింగ్‌పై అనుమానాలు వ్యక్తం చేసింది. భారత ఎన్నికల సంఘం ఈ అనుమానాలు నివృత్తి చేయాలన్నారు. ఏ లోపం లేకుండా ఎన్నికలు జరిగాయని చెప్పాల్సి న బాధ్యత ఈసీకి ఉందన్న ఆయన ఎన్నికలయ్యాక ఏపీలో 68.12 శాతం పోలింగ్ పూర్తి అయిందని ఈసీ చెప్పింది. తర్వాత 76.5 శాతానికి పెరిగింది. ఫైనల్‌గా 80.66 శాతంగా ప్రకటించారు. కౌంటింగ్ సమయంలో 82 శాతం పోలింగ్ జరిగినట్లుగా ఈసీ చెప్పిందన్నారు.

## సెప్టెంబర్ 13న అన్నా క్యాంటిన్ ప్రారంభం త్వరలో టిడ్కో గృహాలు: కమిషనర్ ఎం.రమేష్‌బాబు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి తనకు అవకాశం ఉ న్నంత వరకు కృషి చేసానని పొన్నూరు మున్సిపాలిటికి బదిలి అయిన కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లా డుతూ తన 3 సంవత్సరాల పరిపాలనలో నాయకుల సహాకారంతో సూచనలతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు.వచ్చే నెల 13న శ్రీకాళహస్తిలోని జయరామారావు పార్కు వద్ద, ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్లను పునఃప్రారంభానికి సిద్ధం చేసినట్లు వివరించారు.అలాగే రాజీవ్‌నగర్ వద్ద నిర్మించిన టిడ్కో గృహాలను త్వరలోనే లబ్దిదారులకు అందించుటకు ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. గత ఐదేళ్ళుగా ఆగిన టిడ్కో గృహాలకు సంబంధించి తుది మెరుగులు దిద్దుతున్నామన్నారు. 2017లో ఆరువేల గృహాలు మంజూరు కాగా వివిధ సాంకేతిక కారణాలతో 2వేల గృహాలు రద్దు అయినట్లు



కమిషనర్ వివరించారు. మిగిలిన 4వేల ఇళ్ళ నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందన్నారు. అక్కడ మంచినీటి సదుపాయం,గృహాల ప్యాచ్ వర్కులు కాంట్రాక్టర్ చేపట్టారన్నారు.

**రెండు సార్లు పని చేసే భాగ్యం:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో తనకు శివయ్య రెండు సార్లు పని చేసే భాగ్యం కల్గించారన్నారు.ఇక్కడ పని చేయటం ఓ తీయని అనుభూతి అన్నారు. పట్టణ ప్రజలతో పాటు శివయ్య సేవకు అవకాశం లభించిందన్నారు.తాను 2017నుంచి 2019 వరకు శాసనసభ్యుడు బబొజ్జల గోపాలకృష్ణారెడ్డిగా ఉన్నపుడు పని చేసా నన్నారు. అప్పటిలో అమృతపథకంలో స్వర్ణముఖి నదిలో ఎస్‌టిపి నిర్మాణం చేపట్టామన్నారు. అది 80శాతం పూర్తి కావచ్చిందని వివరించారు. ఎంతో కాలంగా శ్రీకాళహస్తి ప్రజలు హిందూశ్మశానం లేక ఇబ్బందులు పడుతుంటే స్వర్ణముఖి నదిలో 13 ఎకరాలను రెవెన్యూ అధికారులు కేటాయించగా దానికి ప్రహారి గోడ నిర్మించామన్నారు. ఇక్కడ పని చేయటం తన పూర్వ జన్మ సుకృతం అన్నారు.

**కొత్త ప్రణాళికలకు రూపకల్పన:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన మున్సిపాలిటి అభివృద్ధికి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో కొత్త ప్రణాళికలు రూపొంచినట్లు కమిషనర్ రమేష్‌బాబు వివరించారు. ముఖ్యంగా పుణ్యక్షేత్రంలో స్వచ్ఛ భారత్‌లో భాగంగా పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో కాళీయమర్ధనుడికి అభిషేకం



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో గోకులాష్టమి పర్వదినం సందర్భంగా మంగళవారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ వద్దఉన్న కాళీయమర్ధన శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. టిటిడి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు సమక్షంలో కాళీయమర్ధన కృష్ణుడి విగ్రహానికి పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపునీళ్ళు, కొబ్బరిజలంతో విశేష అభిషేకం చేశారు. అనంతరం అన్నప్రసాదాలను నివేదించి భక్తులకు పంపిణీ చేశారు. తిరుమల యువకులు ఉత్సాహంగా ఉట్టికొట్టి సంప్రదాయంగా పాల్గోన్నారు.

**-వేడుకగా కృష్ణాష్టమి ఆస్థానం:** కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి తిరుమలేశుని ఆలయంలోని బంగారువాకిలిలో ముఖమండపంలో రాత్రి 8గంటల నుండి 10గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం జరిగింది. ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్చరణలతో ఈ ఆస్థానం నిర్వహించారు. బంగారుసర్వభూపాల వాహ నంపై శ్రీకృష్ణస్వామిని వేంచేపుచేసి నివేదనలు సమర్పించారు.

ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మవార్లకు శ్రీకృష్ణస్వామికి ఏకాంత తిరుమంజనం నిర్వహించారు. ద్వాద శారాధనంతో ఆస్థానం ముగిసింది. ఈ కార్యక్ర మంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం దంపతులు, విఎస్ఒ అల్లంసురేంద్ర అర్చకులు పాల్గోన్నారు.

## గోవులను రక్షించుకుందాం.. సంస్కృతిని కాపాడుకుందాం

**- గోపూజలో టిటిడి ఇఒ శ్యామలరావు**



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు,పురాణాల్లో పేర్కొన్న విధంగా సకల దేవతాస్వరూపులైన గోవులను రక్షించి, సనాతన హైందవ దర్మాన్ని కాపాడుకోవాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు పిలుపునిచ్చారు. మంగళవారం టిటిడిలో గోకులాష్టమి సంద ర్భంగా తిరుపతిలోని ఎస్వీగోశాలలో గోపూజ మహోత్సవం జరిగింది. తిరుపతి ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథరెడ్డితో కలసి ఇఒ ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ సాంప్రదాయంలో గోవుకు ప్రముఖ స్థానం ఉందన్నారు. గోవును హిందువులు గోమాతగా పూజిస్తున్నారన్నారు. గోశాలలో పశువుల షెడ్లవద్ద ఉంచిన బెల్లం, బియ్యం, పశుగ్రాసాన్ని భక్తులు స్వయంగా పశువులకు తినిపించే అవకాశాన్ని టిటిడి కల్పించిందన్నారు. గోవును పూజించడం వల్ల పాడిపంటలు పుష్కలంగా పండి లోకం సుభిక్షంగాఉంటుందన్నారు. ఇక్కడ గోవులకు పూజలు చేసి,దాణా తినిపించారు.

## అందరికీ శుభాలు కలగాలి : విశ్రాంత సిజెఐ జస్టిస్‌రమణ



**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగురాష్ట్రాల ప్రజలం దరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు సుప్రీం కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. మంగళవారం ఉద యం కుటుంబంతో కలసి ఆయన ఇష్టదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు.

టిటిడి అదనపు ఇఒ చిరు మామిళ్ళ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## విజయవాడలో 29న గిడుగు రామమూర్తి పంతులు జయంతి వేడుకలు

**తెలుగు భాషా పరిరక్షణపై జాతీయ స్థాయి కవి సమ్మేళనం**

**గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం**

**విజయవాడ,ఆగస్టు27,ప్రభాతవార్తప్రతినిధి:** నవ్యాంధ్ర రచయితల సంఘం సారధ్యంలో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ శంకరం వేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతివేడుకలు ఆగస్టు 29 గురువారం ఉదయం 10 గంటలకు విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో జరుగనున్నాయి. తెలుగు భాషా పరిరక్షణపై జాతీయ స్థాయి కవి సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో గిడుగు జాతీయ భాషా సాహిత్య కళా సేవా రంగాల పురస్కారాల ప్రదానం వుంటుంది. నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు బిక్కి కృష్ణ సభాధ్యక్షత వహించే ఈ వేడుకలకు ఎన్టీఆర్ లిటరేచర్ వెబ్సైట్ కమిటీ చైర్మన్ టిడి జనార్ధన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు. ఆంధ్రప్రభ సంపాదకులు వైయస్సార్ శర్మ, తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవి శంకర్, సాహితీవేత్త జెల్ది విద్యాధరరావు గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కాంతికృష్ణ శంకరం వేదిక అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, సంఘసేవకులు కె.శ్రీనివాస్ గౌడ్ హాజరవుతారు. కవి సమ్మేళనం కార్యక్రమం కోసం 9246415150 నెంబరులో సంప్రదించవచ్చు.

## పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవార్డులు

**విజయవాడ ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ క్రీడా దినోత్సవం ఆగస్టు 29వ తేదీన పురస్కరించుకుని 20243-24 విద్యా సంవత్సరంలో పాఠశాలక్రీడాలలో అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లాకు 5 చొప్పున మొత్తం 130 పాఠశాలలకు క్రీడా ప్రతిభా అవార్డాలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు వి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. పాఠశాలలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాతీయ క్రీడా దినోత్సవం రోజున అన్ని పాఠశాలలో క్రీడా దినోత్సవం రోజున క్రిడల యొక్క ప్రాముఖ్యత తెలియజేయాలని అదేవిధంగా క్రీడా ప్రతిభ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో జిల్లా అధికారులు మరియు రాజకీయ ప్రముఖుల చేతుల మీదగా అవార్డు సాధించిన పాఠశాల లను గౌరవించాలని జిల్లా విద్యాశాఖ అధికారు లకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. రాష్ట్ర స్థాయిలో 1040 పాయింట్లతో మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ మెయిన్ కడప వారికి ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ హై స్కూల్ , నున్న ఎన్టీఆర్ జిల్లా 1008 పాయింట్లతో రెండవ స్థానం, ఏ ఎం జి హై స్కూల్ చిలకలూరి పేట 963 పాయింట్లతో మూడవ స్థానం సాధించారు.

## సిఐ క్షమాపణకు ఎమ్మెల్యే జెసి పట్టు

**అక్రమ ఇసుక రవాణాపై ఇరువురి మధ్య వాగ్వాదం**

**వర్షంలోనూ ఆగని ఎమ్మెల్యే నిరసన**



వర్షంలో తడుస్తూనే ఆందోళనలో పాల్గొన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి

**తాడిపత్రి, ఆగస్టు 27, ప్రభాతవార్త:** అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే విషయంలో కఠినంగా వ్యవహరించాలన్న ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి ఆదేశాలను సీఐ లక్ష్మికాంత్‌రెడ్డి ధిక్కరించడంపై మంగళవారం తాడిపత్రిలో ఉద్రిక్తత నెలకొంది. పెన్నానది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వాహనాలపై కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి సీఐ లక్ష్మికాంత్‌రెడ్డిని ఆదేశించడం, నీవు చెబితే వినాలా అంటూ సీఐ సమాధానం చెప్పడంతో ఇరువురి మధ్య ఫోన్‌లో వాగ్వాదం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యే తన అనుచరులతో కలసి కడపరోడ్డులోని రూరల్ పోలీసు స్టేషన్ వద్దకు తరలివచ్చారు. పోలీసు స్టేషన్ ఎదుట బైఠాయించిన అనుచరులు సీఐకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైసీపీ సీఐ డౌన్ డౌన్ అంటూ వర్షంలో తడుస్తూనే ఆందోళన చేపట్టారు. డీఎస్పీ జనార్ధన్‌నాయుడు, పట్టణ సీఐ నాగేంద్ర ప్రసాద్‌లు సంఘటనా స్థలానికి తరలివచ్చి ఎమ్మెల్యేకు నచ్చచెప్పినా, ఎస్పీ జగదీష్‌తో ఫోన్‌లో మాట్లాడించినా ఎమ్మెల్యే ససేమిరా అంటూ దాదాపు నాలుగున్నర గంటలపాటు నిరసనలో పాల్గొన్నారు.

భారీగా ట్రాఫిక్ స్థంబించి పోవడంతో సీఐ లక్ష్మికాంత్‌రెడ్డితో పోలీసు ఉన్నతాధికారులు మాట్లాడించారు.

డీఎస్పీ ఫోన్ ద్వారా వీడియో కాల్ చేయించి సీఐతో క్షమాపణ చెప్పించడంతో ఎమ్మెల్యే ఆందోళన విరమించారు.

## గోవిందుని మహాద్వార గోపురానికి రంగులు

**తిరుమల,ఆగస్ట్ 27ప్రభాతవార్తప్రతినిధి :** ఏడు కొండల వేంకటేశ్వరునికి అక్టోబర్‌లో జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలకు తిరుమల ముస్తాబవుతోంది. ఇందులో బాగంగా ఆలయం మహా ద్వారం గోపురానికి రంగులు వేసే పనిలో కార్మికులు నిమ గ్నమయ్యారు. గోపురాలకు రంగులు వేయడం, విద్యుద్దీ పాలంకరణలు చేయడం వంటివి భక్తితో జరగాలి. కార్మికులు అత్యంత జాగ్రత్తతతో గోపురాలకు రంగులు వేసే పని మంగళ వారం మొదలు పెట్టారు. ఆలయ మాఢవీధుల్లో రంగురంగుల రంగవల్లులు, గ్యాలరీలు అలంకరణ, వాహనమండపం పరిసరాల్లో రంగువల్లులు తీర్చిదిద్దడం వంటివి చేయనున్నారు.

**MUNICIPAL CORPORATION : TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e- Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the work | No of Works | ECV amount in Rupees in Lakhs |
| --- | --- | --- | --- |
| IFB No: 16,18, 20/GEN/ 24 - 25/ TO, Dated : -08-2024 | Construction of Commissioners Camp Office, Construction of School Building and Toilets & Providing CC Road and UDS Replacement | 3 Works | 228.93 |
| Total | | 3 Works | 228.93 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e- Procurement market place : https://tender.apeprocurement. gov.in

**Sd/- Commissioner**
Municipal Corporation, Tirupati.

# తోటగరువు ఈస్ట్ ద్వారకా శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



ఆరిలోవ, ఆగస్టు 27, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు తోటగరువు ప్రాంతంలో ఉన్న ఈస్ట్ ద్వారకా శ్రీకృష్ణ ఆలయంలో సోమవారం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకులకు ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన రామునాయుడు కుటుంబానికి ఆర్థికసహాయం అందజేసిన జిల్లా ఎస్పీ

విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన సబ్బవరం పిఎస్ ఏఎస్సై జి రామునాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ దీపిక అందజేశారు. అనకాపల్లి జిల్లా ఎసీప కార్యాలయంలో దీపిక ఏఎస్సై 758 జిరామునాయుడు సబ్బవరం పోలీస్ స్టేషన్ పనిచేస్తూ అనారోగ్యం కారణాలతో మరణించారు. వీరి భార్య లక్ష్మికు విడోఫండ్ 50వేలు, ఫ్లాగ్ ఫండ్ నుంచి రూ.25వేలు నగదు చెక్‌లను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో పని చేస్తూ మృతి చెందిన ఏఎస్సై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని పోలీసు శాఖ తరపున అన్ని రకాలుగా సహాయ సహకారం అందిస్తామని భోరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏ ఓ బి శారద, ఏఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గణనీయంగా పెరుగుతున్న సైలెంట్ డిహైడ్రేషన్ కేసులు

## ద్రవాహారం, ఎలక్ట్రోలైట్ తీసుకోవడం ముఖ్యం



విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త

గత దశాబ్దకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఆంధ్రప్రదేశ్ 1,788 మందికి పైగా ప్రాణాలను బలిగొన్నాయనీ ఎక్కువగా ప్రభావితమైన ప్రాంతాలలో ఒకటిగా వైజాగ్ అవతరించిందని ఎస్ కె క్లినిక్స్ ఇంటర్నల్ మెడిసిన్ ఫిజిషియన్ డాక్టర్ లోకనాథ్ త్రిపాఠి హ్యాపీ క్లినిక్ ని ఇంటర్నల్ మెడిసిన్ ఫిజిషియన్ డాక్టర్ ఎమ్ వి ఇ రామానాయుడు తెలిపారు. మంగళవారం ఓ హోటల్ జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ఎడతెగని ఉష్ణోగ్రతలు వేడి గాలుల మధ్య పెరుగుతున్న తరచుగా పట్టించుకోని ఆరోగ్య సంక్షోభం సైలెంట్ డిహైడ్రోషన్ దానివల్ల విపరీతమైన తేమ కారణంగా ఉష్ణోగ్రతలు తరచుగా 50డిగ్రీల సెంటిగ్రేట్‌కి చేరుకునే అవకాశాలు ఉన్నాయన్నారు. శరీర ద్రవాలు ఎలక్ట్రోలైట్లను క్రమంగా కోల్పోవడం ద్వారా వర్గీకరించబడిన ఆరోగ్య ప్రమాదంను సైలెంట్ డిహైడ్రేషన్‌గా చెబుతుంటామన్నారు. ప్రమాదకరమైన ఆరోగ్య ప్రమాదం సైలెంట్ డిహైడేషన్ సమస్య తీవ్రంగా మారేంత వరకు గుర్తించబడదన్నారు. ఈపరిస్థితిని ఎదుర్కోవడం కేవలం నీటిని తీసుకోవడం కంటే ఎక్కువ అని శరీరం ద్రవ సమతుల్యత నరాలు కండరాల పనితీరును నిర్వహించడానికి సమగ్రమైన ద్రవాలు ఎలక్ట్రోలైట్ల సమతుల్య వినియోగం కలిగి ఉంటుంది. నరాల, కండరాల పనితీరును ఎలక్ట్రోలైట్లు నియంత్రిస్తున్నప్పుడు మొత్తం కణజాల పనితీరును కూడా అవి చాలా ముఖ్యమైనవి డీహైడ్రేషన్ అలసట, వడ దెబ్బ వంటి వేడి గాలులతో సంబంధం ఉన్న ఆరోగ్య ప్రమాదాలు త్వరగా ప్రాణాంతక పరిస్థితులకు దారితీస్తాయన్నారు.

# సెమ్ పరిజ్ఞానం పై గీతం వర్క్‌షాప్

విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త



పదార్థ విజ్ఞాన శాస్త్రాలతో పాటు నానో సైన్స్ వంటి రంగాలపై పరిశోధనలు జరపడానికి ఉపయోగపడే స్కానింగ్ ఎలక్ట్రాన్ మైక్రోస్కోపి (సెమ్), ఎక్స్‌రే డిఫ్రాక్షన్ సాంకేతిక పరిజ్ఞానంపై విశ్వవిద్యా లయం సైన్స్ ఇంజనీరింగ్ పరిశోధకులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించారు. దేశంలోని ప్రఖ్యాత అణుపరిశోధన కేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు అధ్యాపకులకు సెమ్ పరిజ్ఞానంపై అవగాహన కలిగించారు. కల్పకం అణుపరిపరిశోధన కేంద్రం ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చి శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి అరుద్‌దాస్, విశాఖలోని బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త ప్రొఫెసర్ పిఎస ఆర్ కృష్ణ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్త ప్రొఫెసర్ బి శ్రీధర్ ఐఐటి మద్రాసు ప్రొఫెసర్ వి ఎస్ శర్మ రాజారామన్న సెంటర్ ఫర్ ఎడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (ఇండోర్) శాస్త్రవేత్తలు డాక్టర్ ఎమ్ హెచ్ మోడి బి అశోక్‌కుమార్ హాజరు య్యారు. ఆధునిక మెటీరియల్ సైన్స్‌తో పాటు నానోటెక్నాలజీలు నానో ఫైబర్ లపై పరిశోధనలకు సెమ్ పరిజ్ఞానం ఉపయోగపడుతుందని వారు వివరించారు. గీతం మూర్తి ప్రయోగశాలల పర్యవేక్షకులు, విశిష్ట ప్రొఫెసర్ బివిఆర్ టాటా, సంధానకర్తగా వ్యవహరించారు. గీతం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి వి ఆర్ శర్మ మాట్లాడుతూ సెమ్ పరిజ్ఞానంతో వైద్య జీవ శాస్త్ర రంగంలో ఫోరెన్సిక్ సైన్స్ మరియు జియాలజీ పరిశోధనలు చేపట్టవచ్చునని తెలిపారు. దేశంలోని అతి తక్కువ విద్యాసంస్థలలో మాత్రమే అందుబాటులో ఉండే ఈ సాంకేతిక పరిజ్ఞానం గీతం మూర్తి ప్రయోగశాలలో సమకూర్చామని అధ్యాపకులు వీటిని ఉపయోగించుకొని దేశం గర్వించ తగ్గ పరిశోధనలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో గీతం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేదవతి, ఈనెల 31వ తేదీ వరకు కొనసాగే ఈ వర్క్‌షాప్ కోఆర్డినేటర్లుగా డాక్టర్ కె లక్ష్మణ్‌నాయుడు డాక్టర్ బి సత్తిబాబు, డాక్టర్ వాహిపాండే వ్యవహరిస్తున్నారు.

# రన్ ఆఫ్ కచ్‌లో నైపుణ్యం నిరూపించిన ఎంజి

ఆరిలోవ, ఆగస్టు 27, ప్రభాతవార్త

జేస్ డబ్ల్యూ ఎంజి మోటార్ భారతదేశంలో రాబోతున్న వాహనం-ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటీ వెహికిల్ గుజరాత్‌లోని సమస్యాత్మకమైన భూభాగం రన్ ఆఫ్ కచ్‌లో తన సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. భారతదేశపు మొదటి సి యు వి ఎంజి విండ్సర్ తన నైపుణ్యాన్ని నిరూపించిందని, ప్రపంచంలోనే అతి పెద్ద ఉప్పు ఎడారులలో ఒకటైన రన్ ఆఫ్ కచ్‌లోని 44 డిగ్రీలకి పైగా తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్టతను వెల్లడించిందన్నారు. కఠినమైన, తీవ్రమైన ఉష్ణోగ్రతల కింద ఎంజి విండ్సర్ తట్టుకునే సామర్థ్యాన్ని సాహసాన్ని తాజాగా విడుదలైన వీడియో తెలియ చేస్తోందని, ఈ తీవ్రమైన పరిస్థితిలో ద ఇంటిలిజెంట్ సియువి ప్రయాణం తన దృఢమైన డిజైన్, ఆధునిక టెక్నాలజీ, సాటిలేని సామర్థ్యానికి నిరూపణని కఠినమైన సవాళ్లను తట్టుకునే విధంగా రూపొందించినట్లు తెలిపారు. ఈ వీడియో శ్రేణిలోనే మొదటి ఏరో-లాంజ సీట్స్, ఇన్ఫినిటి వ్యూ గ్లాస్ రూఫ్‌ను ఇటీవల వెల్లడించిన వీడియోని అనుసరించి వచ్చిందని, ఇది ఇప్పటికే శ్రేణిలో సౌకర్యం ప్రీమియత్వానికి కొత్త ప్రమాణంగా నిలిచిందన్నారు. ఈ ఆధునిక ఫీచర్స్ యొక్క ఈ కలయిక ఆచరణీయత పనితీరు, రాజీ లేని ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే భారతదేశపు వినియోగదారులకు ప్రధానమైన ఎంపికగా ఎంజి విండ్సర్‌ను మార్చిందన్నారు.

# శ్రీలప్రభుపాదుల వారి ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయం

## ఇస్కాన్ సాంబదాస్ ప్రభుజీ



జగదాంబ, ఆగస్టు 27, ప్రభాతవార్త

సాగర్‌నగర్ ఇస్కాన్‌లో అంతర్జాతీయ శ్రీకృష్ణచైతన్య సంస్థ వ్యవస్థాపకులు శ్రీల ప్రభుపాదుల వారి జయంతి ఘనంగా జరిగింది. ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్ ప్రభుజీ మాతాజీ నితాయ్‌సేవిని భక్తిశ్రద్ధలతో శ్రీల ప్రభుపాదుల వారి జయంతిని భక్తులను సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుపాదులనుద్దేశించి సాంబదాస్ ప్రభుజీ మాట్లాడుతూ అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ ఇస్కాన్ స్థాపించి తద్వారా శ్రీకృష్ణచైతన్య సంస్థ ఆధ్యాత్మిక సందేశం విశ్వవ్యాప్తం చేసిన ఘనత శ్రీల ప్రభుపాదుల వారు వారి జీవితకాలంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన శ్రీకృష్ణతత్వంతో కూడిన ఆధ్యాత్మిక సేవలను భక్తులకు తెలిపి పాల్గొన్నారు వారందరికీ ఆశీస్సులు అందచేసారు. స్వామీజీ మాతాజీ రచిపుపాదులవారి శ్రీచరణములకు పుష్పాలు సమర్పించిన అనంతరం భక్తులు కూడా పుష్పాలను సమర్పించారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థప్రసాదాలు, అన్నప్రసాదము అందచేసారు. ఈ కార్యక్రమంలోఇస్కాన్ మాతాజీ నితాయ్ సేవిని, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ టివిఎస్ వంశీకృష్ణ, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సంగీత ప్రియుల మదిని దోచిన సినీ గీతాలు

జగదాంబ, ఆగస్టు 27, ప్రభాతవార్త



గాయకుడు శ్రీనివాస్ సమర్పణలో మంగళవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో 'సలరాజు నయనాలు దీవించు' శీర్షికన జరిగిన సినీసంగీత విభావరి ద్యుతం అలరించింది. మహమ్మద్ ఖాన్ పావని పాడిన కురిసే మేఘాలు, శ్రీనివాస్, అంబికా పాడిన నల్లంచు తెల్లచీర, వెంకట్, సుజాత పాడిన ఇరువురి భామల కౌగిలిలో సత్యనారాయణ, సాత్విక పాడిన భద్రాచలం కొండ, బాబ్జి, మాధురి పాడిన నీలగిరి చల్లన, సతీష్, రజిత పాడిన బుగ్గకున్నకొక్క వంటి మధురగీతాలు ఆహూతులను రంజింపజేశాయి. తొలుత సకల కళాకారుల సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి చెన్నా తిరుమలరావు, మెలోక్రియేటర్స్ సత్యనారాయణ, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు సనేమూర్తి జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయనిర్మల సంస్థ అధినేత డా.ఎస్.విజయకుమార్, ఆత్రేయ స్మారక కళాపీఠం ప్రధానకార్యదర్శి గండిమురళి, నటరత్న కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు భయ్యాశ్రీనివాస్, నటరత్న సంస్థ అధ్యక్షుడు పోతురాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభాలో చదువున్న 7వ తరగతి విద్యార్థిని మృతి

## 20 రోజుల వ్యధిలో తండ్రి-కూతురు మృతి - కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబం



చింతూరు, ఆగష్టు 27, ప్రభాతవార్త

చింతూరులో కస్తూరిభా పాఠశాలలో 7వ తరగతి చదువు తున్న శ్యామల లక్ష్మిపార్వతి(12) అనే విద్యార్థిని సోమవారం అర్ధరాత్రి మృతిచెందింది. విద్యార్థినికి ఎటువంటి సమస్యలేదని, ఆరోగ్యంగానే ఉందని పాఠశాల యాజమాన్యం చెపుతున్నారు. మరి అంత తక్కువ సమయంలోనే విద్యార్థిని ప్రాణాలు పోయేవ్యాధి ఏమిసోకిందో అంతుబట్టడం లేదు. ఇక వివరాల్లోకి వెళ్ళితే చింతూరు మండలం కుమ్మూరు పంచాయితీ పరిధిలోని మామిళ్ళగూడెం గ్రామానికి చెందిన శ్యామల లక్ష్మిపార్వతి చింతూరు కస్తూరిభా పాఠశాలలో 7వ తరగతి చదువుతుంది. అదే పాఠశాలలో చదువుతున్న ఆమె బందువు అయిన మరో విద్యార్థిని జీవనజ్యోతి శనివారం సాయంత్రం లక్ష్మిపార్వతి తల్లికి ఫోను చేసి మీ అమ్మాయికి ఆరోగ్యం బాగాలేదు,వచ్చి తీసుకోని వెళ్ళి ఆసుపత్రిలో చూపించాలని తెలిపింది. దాంతో ఆమె తల్లి ఆదివారం ఉయదం పాఠశాలకు వచ్చి తమ కుమూర్తెను పంపించాలని,ఆసుపత్రికి తీసుకొని వెళ్తానని కోరగా అందుకు అక్కడ ఉన్న అద్యపక బృందం అంగీకరించలేదు. పరీక్షలు జరుగుతున్నాయని, ఆమె ఆరోగ్యంగానే ఉందని తెలిపారు. అయినా ఆమె వారించి విద్యార్ధిని తీసుకోని చింతూరు ఏరియా ఆసుపత్రికి ఉయదం 10.30గంటలకు వెళ్ళింది. అక్కడ విద్యార్థికి ఆయాసం ఉండటంతో



పరిస్థితి బాగాలేదని, భద్రాచలం తీసుకొని వెళ్ళలని డాక్టర్లు చూచించారు. అక్కడే సాయంత్రం 4.15నిమిషాల వరకు ఉండి లమాలో వెలిముద్రవేసి ఇంటికి వెళ్ళిపోయారు. మళ్ళి రాత్రికి ఆయాసం ఎక్కువగా ఉందని 10.30 ఆసుపత్రికి రాగా 11.15నిమి షాలకు రిఫర్‌చేసి 108లో భద్రా చలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి ఆక్సిజన్ పైపు వేసి తెల్లవారిన తరువాత సోమవారం పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందిస్తు ఐసిలో ఉంచారు. ఊపిరి ఆడకపోవ టంతో పాటు శ్వాస సంభంధమైన సమస్యతో అర్ధరాత్రి సమయంలో ఆ చిన్నారి ప్రాణాలు విడిచింది. దాంతో మృతదేహాన్ని ఆమె స్వగ్రామానికి తరలించారు. ఆమె నాన్నమ్మ తెలిపిన వివరాల ప్రకారం శ్యామల లక్ష్మిపార్వతికి మూడు సంవత్సరాల క్రితం శ్వాస ఆడక ఇబ్బంది పడుతుంటె కొరుకొండ నుంచి మందులు తెచ్చి వాడినట్టు తెలిపింది. ప్రస్తుతం ఆ విద్యార్ధినికి మూడు సంవత్సరాలు ఎటువంటి ఇబ్బంది లేదని ఆకస్మికంగా ఎందుకు ఇలా అయ్యిందో అర్ధం కావటం లేదని తెలిపింది. వైద్య పరీక్షల్లో కూడా సమస్య ఏమిటి అనేది పూర్తి స్ధాయిలో స్పష్టం కాకుండా ఆ విద్యార్ధి ప్రాణాలు కోల్పోయింది. నిరుపేద కుటుంబం:20 రోజుల క్రితం తండ్రి మృతి:మామిళ్ళగూడెం గ్రామములో మృతిచెందిన విద్యార్థిని శ్యామల లక్ష్మిపార్వతి తండ్రి వీరయ్య 20 రోజుల క్రితం మృతిచెందాడు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబంలో ముక్కుపచ్చలారని లక్ష్మిపార్వతి సోమవారం అర్ధరాత్రి ఆసుప త్రిలో మృతిచెందటం చూపరులను సైతం కలిచివేసింది. ఇక ఆ కుటుంబంలో లక్ష్మిపార్వతి తల్లి రాముల మ్మ,అన్న నాగ రాజు,చెల్లి పూర్ణిమా రోధన అక్కడికి వెళ్ళిన అందరిని కంటతడిపెట్టించింది. అఖిలపక్షం నాయకులు పరమర్శ:విద్యార్ధిని మృతిచెందిన విషయం తెలుసుకున్న చింతూరు బిజెపి అధ్యక్షులు రమణారెడ్డి(చిట్టిబాబు), జనసేన నాయకులు మడివి నెహ్రులు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆ నిరుపేద కుటుంబానికి ఆదుకోవటానికి కృషి చేస్తామని తెలిపారు.

# భూవివాదంలో అన్నకొడుకు చేతిలో చిన్నాన్న హతం



## పోలీసుల అదుపులో నిందుతుడు

మాకవరపాలెం, అగష్టు 27, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో తాడపాల గ్రామంలో ఇంటి స్ధలం వివాధం సంభందించి అన్న కొడుకు చేతిలో చిన్నాన్న హతం అయ్యాడు. ఈమేరకు మంగళ వారం స్ధానిక ఎస్సై పి.రామకృష్ణారావు స్ధానికులు అందించిన వివరాలు ప్రకారం మండలంలో తాడపాల చెందిన గనిశెట్టి జోగినాయుడు(72) అతని అన్నకుమారుడు గనిశెట్టి దొరబాబు ఇంటివద్ద స్ధలం విధావంలో జరిగిన ఘర్షణలో జోగినాయుడును కత్తితో దాడిచేసి నరికివేయడంతో జోగినాయుడు అక్కడే మృతిచెందాడు. కాగా మృతుడు అన్నకుమారు లయిన భాస్కరరావు దొరబాబు మద్యల స్ధలం విషయమై గత కొంతకాలంగా వివాధం జరుగుతుంది. దీనిలో భాగంగా సోమవారం రాత్రి 10గంటల సమయంలో అటో నడుపుకొని ఇంటికి చేరుకున్న దొరబాబు అప్పటికే తమ్ముడుతో కుటుంబ సభ్యులతో వివాధం జరుతుంది. సంఘటనపై తీక్రకోపంతో ఊగిపోయిన దొరబాబు అన్నదమ్ముల మద్య మరింత వివాదం తీవ్రరూపం దాల్చింది. ఇంతలో వివాద ంలోకి చినాన్న గనిశెట్టి జోగినాయుడు రాడంతో అతనిపై దొరబాబు కత్తితో దాడిచేసిన సంఘంటనలో జోగినాయుడు మృదిచెందినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా అసుపత్రిలో శరపరీక్ష చేయించామని, మృతిని తమ్ముడు నూకరాజు ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసునమోదుచేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. కాగా సంఘటనకు కారణమైన దొరబాబు తదితరులను పోలీసులు అదుపులో తీసుకున్నట్లు తెలిసింది.

# పేదలకు చీరలు పంపిణి

జగదాంబ,ఆగస్టు 27,ప్రభాతవార్త



శ్రీకృష్ణజన్మాష్టమిని వేడుకలు పురస్కరించుకుని రెండోరోజు సందర్భంగా శ్రీస్వామి వివేకానంద సంస్థలో దక్షిణ నియోజక వర్గం టిడిపి ఇన్‌చార్జి సీతంరాజుసు ధాకర్ పేదలకు చీరలు పంపిణి చేసారు. అనంతరం శ్రీ కృష్ణుని పూజలో పాల్గొని కృష్ణుడి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకా నంద సంస్థ వారు వృద్ధాశ్రమం, నిత్య అన్నదానాలతో, పలురకాలుగా సేవలంది స్తున్న సంస్థవరిని అభి నందిస్తూ సంస్థఉ తమ సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా రెండో రోజు పేదలకు, వృద్ధులకు చీరలు పంపిణి చేసారు. సీతంరాజు సుధాకర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థఅద్యక్షుడు సూరాడఅప్పారావు, కార్పొరేటర్ ఉరుకూటి నారాయణ, టిడిపి నాయకులు దానేష్, మైలిపిల్లిశ్రీను, తెలుగుదేశంపార్టీ, సంస్థసభ్యుఉ ఉమాదేవి, రాణి పాల్గొన్నారు.

# ప్రమాదపు అంచుల్లో హార్వాయి గూడెం ప్రాథమిక పాఠశాల భవనం

కూనవరం, ఆగష్టు 27, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా కూనవరం మండలం హార్వాయి గూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం ప్రమాదం అంచుల్లో కొట్టుమిట్టాడుతోంది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఆ వివరాలలోకి వెళితే.. మండలంలోని రేగులపాడు పంచాయతీ పరిధిలో ఉన్న హార్వాయి గూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 16 మంది ఉన్న ఈ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు పనిచేస్తున్నాడు. పాఠశాల భవనం శిథిలావస్థలోకి చేరుకోవడంతో పై నుండి స్లాబ్ పెచ్చులు పడుతున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. క్రింద సైతం ఫ్లోరింగ్ లేకపోవడంతో మట్టిలోనే చాపలు వేసుకుని క్రింద కూర్చొని విద్యార్థులు చదువులు కొనసాగి స్తున్నారు.



శిథిలావస్థలో ఉన్న ఈ పాఠశాల భవనం ఎప్పుడు కుప్పకూలు తుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పిల్లలను బడికి పంపిం చాలంటేనే ఆందోళన చెందుతున్నారు. మంగళవారం రోజున స్థానిక సర్పంచ్ బొగ్గా రామారావు, ఉపసర్పంచ్ నానుపల్లి హరిబాబు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని ఎన్నో పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం అన్నారు. ప్రభుత్వాధికారులు పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. అంగన్వాడీ భవనం నిర్మించాలని కోరుతున్నారు.

# పండుగ సీజన్ సందర్భంగా అమెజాన్ ఇండియా రాయితీలు

విశాఖపట్నం ఆగస్టు 27, ప్రభాతవార్త

అమెజాన్ ఇండియా తమ మార్కెట్‌ప్లేస్‌లో బహుళ ఉత్పత్తుల విభాగాలలో విక్రయ రుసుములపై గణనీయమైన తగ్గింపును ప్రకటించింది. సెప్టెంబర్ 9, 2024 నుంచి ఇది అమలులోకి వస్తుంది. ఫీజు తగ్గింపులు రాబోయే పండుగ సీజన్‌ను సిద్ధమవుతున్న విక్రేతలకు సకాలంలో ప్రోత్సాహాన్ని అందిస్తాయి. ఫీజులను తగ్గించడం ద్వారా ఆమెజాన్ అన్ని పరిమాణాల విక్రయదారులతో తన భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకోవలని లక్ష్యంగా పెట్టుకుంది ఇది అమెజాన్ డాట్ ఇన్‌లో విక్రయదారులు తమ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియోను విస్తరించుకోవడానికి, వారి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవడానికివీలు కల్పిస్తుంది ఈ మార్పులతో ఆమెజాన్ ఇండియా పై వున్న విక్రేతలు వివిధ ఉత్పత్తుల విభాగాలలో 3శాతం నుంచి 12శాతం వరకు విక్రయ రుసుము తగ్గింపు నుంచి ప్రయోజనం పొందుతారు. కొత్త రేట్ కార్డ్ ప్రత్యేకించి రూ.500లోపు ధరలో సరసమైన ఉత్పత్తులను అందించే విక్రేతలకు ప్రయోజనంచేకూరుస్తుంది.

# హుషారుగొలిపిన సినీ సంగీత విభావరి



జగదాంబ, ఆగస్టు 27, ప్రభాతవార్త

అందమే ఆనందం శీర్షికన నగరంలోని శివసాయి సాంస్కృతిక సంగీతసంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎం. గోపాలరావు ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు ఎండిమహమ్మద్‌ఖాన్, శ్యాంసుందర్, మింది ఇజ్రాయిల్, సాత్విక, మాధురి, మనుపల్లవి,బంగార్రాజు, ఎన్‌వీఆర్ మూర్తి, సత్యనారాయణ, అప్పారా వు, రాము తదితరులు పలు చిత్రాల్లోని మధుర గీతాలను మధురంగా ఆలపించి సంగీత ప్రియుల మన్ననలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిస్వరూప వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# చంద్రంపాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు అభినందనలు

విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు సిడబ్ల్యుఎస్‌ఎణ్ కోటాలో ఐఐటి ఎచ్చర్లలో ప్రవేశం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రంపాలెం విద్యార్దినిలు కె మైధిలి,వై హరికాలను జిల్లా మేజిస్ట్రేట్,జిల్లా కలెక్టర్ హరేంధీర ప్రసాద్‌లు అభినందించారు వారు ఇంకా బాగా చదివి ఉన్నత స్థాయిలో వుండేలా కష్టపడి చదవాలి అని సూచించారు. అంతేకాకుండా ఆ పాఠశాల స్పెషల్ ఎడ్యూకేటర్ను కలెక్టరు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్ చంద్రకళ జిల్లా అదనపు సమన్వయకర్త బి శ్రీనివాసరావు జిల్లా సహిత విద్యాసమన్వయకర్త బి.గీత,ఎపిఓబి.అప్పాలనాయుడు, డైట్ సిబ్బంది,మాణిక్యంనాయుడు పాల్గొన్నారు.

# ఏపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో

7వ పేజీ తరువాయి..

నిర్వహించాలని ప్రణాళికలు రూపొందించడం జరుగు తుంది. తొందరలో స్కిల్స్ సెన్సస్ కార్యక్రమం ప్రారంబించడం జరుగుతుంది. ఈప్రక్రియలో భాగంగా అంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐటి పరిశ్రమలతో పరస్పర సమావేశాలు నిర్వహించాలని యోచిస్తోందని ఈ సమావేశంలో స్కిల్స్ సెన్స్స్ ప్రక్రియ విజయవంతం నిర్వహించడానికి ఐటి పరిశ్రమల ప్రతినిధులును కోరడం జరిగింది. వివిధ ఐటి పరిశ్రమల ప్రతినిధులు ఈకార్యక్రమాన్ని ఉద్ధేశించి మాట్లాడుతూ చాలా సానుకూలంగా స్పందించారు. స్కెల్స్ సెన్స్స్ సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. గుమ్మాల గణేష కుమార్ ఎండి సీఈఓ ఏపిఎస్ఎస్‌డిసి దినేష్‌కుమార్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏపిఎస్ఎస్‌డిసి సాయికృష్ణ చైతన్య జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి విశాఖ జిల్లా ఏపిఎస్ఎస్‌డిసి, టెక్ మహేంద్ర పాత్రా, డబ్ల్యుఎన్ఎస్ వంటి దిగ్గజ ఈటి పరిశ్రమల ప్రతినిధులు హాజరవడం జరిగింది.

# రన్ ఆఫ్ కచ్‌లో నైపుణ్యం నిరూపించిన ఎంజి

ఆరిలోవ, ఆగస్టు 27, ప్రభాతవార్త

జేస్ డబ్ల్యూ ఎంజి మోటార్ భారతదేశంలో రాబోతున్న వాహనం-ఎంజి విండ్సర్, భారతదేశపు మొదటి క్రాస్ ఓవర్ యుటిలిటి వెహికిల్ గుజరాత్‌లోని సమస్యాత్మకమైన భూభాగం రన్ ఆఫ్ కచ్‌లో తన సాటిలేని సామర్థ్యాన్ని ప్రదర్శించిందని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. భారతదేశపు మొదటి సి యు వి ఎంజి విండ్సర్ తన నైపుణ్యాన్ని నిరూపించిందని, ప్రపంచంలోనే అతి పెద్ద ఉప్పు ఎడారులలో ఒకటైన రన్ ఆఫ్ కచ్‌లోని 44 డిగ్రీలకి పైగా తీవ్రమైన వేడిలో తన ఇంజనీరింగ్ శ్రేష్టతను వెల్లడించిందన్నారు. కఠినమైన, తీవ్రమైన ఉష్ణోగ్రతల కింద ఎంజి విండ్సర్ తట్టుకునే సామర్థ్యాన్ని సాహసాన్ని తాజాగా విడుదలైన వీడియో తెలియ చేస్తోందని, ఈ తీవ్రమైన పరిస్థితిలో ద ఇంటిలిజెంట్ సియువి ప్రయాణం తన దృడమైన డిజైన్, ఆధునిక టెక్నాటజీ, సాటిలేని సామర్థ్యానికి నిరూపణని కఠినమైన సవాళ్లను తట్టుకునే విధంగా రూపొందించినట్లు తెలిపారు. ఈ వీడియో శ్రేణిలోనే మొదటి ఏరో-లాంజ సీట్స్, ఇన్ఫినిటి వ్యూ గ్లాస్ రూఫ్‌ను ఇటీవల వెల్లడించిన వీడియోని అనుసరించి వచ్చిం దని, ఇది ఇప్పటికే శ్రేణిలో సౌకర్యం ప్రీమియత్వానికి కొత్త ప్రమాణంగా నిలించిందన్నారు. ఈ ఆధునిక ఫీచర్స్ యొక్క ఈ కలయిక ఆచరణీయత పనితీరు, రాజీ లేని ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని కోరుకునే భారతదేశపు వినియోగదారులకు ప్రధానమైన ఎంపికగా ఎంజి విండ్సర్‌ను మార్చిందన్నారు.

# ప్రజలకు ఉపయోగపడేలా

7వ పేజీ తరువాయి..

రోడ్లు తదితర అంశాలపై అదికారులతో చర్చించారు. జీవీఎంసీలో పిపిపి పద్ధతిలో చేపడుతున్న ప్రాజెక్టులలో ఫ్లోటింగు సోలార్ పై ఓవర్‌బ్రిడ్జులు బస్సు షెల్టర్స్ ఫ్యూయల్ స్టేషన్స్ ల్యాండ్, మానిటైజేషన్ ముడసర్లలోవ అమ్యూజ్‌మెంట్ పార్కు ఆటోమేషన్ ఆఫ్ వాటర్ సప్లై 9ప్రాంతాలలో స్కై వాల్క్ స్టేడియం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు ఎలక్ట్రికల్ వాహనాల చార్జింగ్ స్టేషన్లు తదితర ప్రతిపాదిత ప్రాజెక్టు వివరాలను జీవీఎంసీ కమిషనర్ నుంచి అడిగి తెలుసుకున్నారు. సెంటర్ మీడియన్‌లో ఉన్న ఆడ్వటైజ్మెంట్ బోర్లును తొలగించాలని సెంటర్ మీడియన్‌లో గ్రీనరీని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఆధికారులను అదేశించారు. బిల్లింగ్ ప్లాన్‌స జోన్లువారీగా అనుమతి మంజూరు ఎందుకు జాప్యం అవుతుందని వాటిని వెంటనే పూర్తిచేయాలని అధికారుల ను ఆదేశించారు. నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని దీనిపై త్వరలో పూర్తిగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూలంకశంగా అతి త్వరలో సమీక్ష నిర్వహిస్తానని జివింఎసీ కమిషనర్‌కు మంత్రి తెలిపారు. అనంతరం విశాఖ ఎంపీ ఎం శ్రీభరత్ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు గణబాబు, బండారు సత్యనారాయణ శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు వేపాడ చిరంజీవి రావు టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసం దర్భంగా మాస్టర్ ప్లాన్ పై ఓవర్ బ్రిడ్జిలు ఓపెన్ డ్రైన్సు సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 24ఇంటు 7 తాగునీటి సరఫరా స్మార్ట్‌సిటీ అభివృద్ధి పనులపై ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. గత ప్రభు త్వం స్వచ్ఛభారత్ నిధులు వినియోగంలో మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడంలో పూర్తిగా విఫలమై ందని కేంద్రప్రభుత్వ నిధులు 2790కోట్ల రూపాయలు రాష్ట్రానికి విడుదల కాలేదన్నారు. తద్వారా రాష్ట్రంలో అన్ని పురపాలక శాఖలో పూర్తిగా అభివృద్ధి పనులు కంటు పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, వచ్చే నాలుగు నెలలో అన్ని పురపాలక పట్టణాభివృద్ధి శాఖలలో పనులపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్థిక స్థితిని మెరుగుపరి స్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, డి వి రమణ మూర్తి, ప్రధాన ఇంజినీరు వినయ్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్‌కుమార్, డిసిఆర్ శ్రీనివాసరావు, పిడి యుసిడి ఎం వి డి ఫణిరామ్, పర్యవేక్షక ఇంజినీర్లు జోనల్ కమిషనర్లు తదితరలు పాల్గొన్నారు.



# సినీ నటుడు శ్రీకాంత్ సందడి

విశాఖపట్నం ఆగస్టు 27, ప్రభాతవార్త

సినీ నటుడు ప్రముఖ హీరో శ్రీకాంత్ మంగళవారం నగరంలో హాల్‌చల్ చేసారు. ఈ సందర్భంగా ఆయన శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కార్యనిర్వహణాధికారి రాంబాబు, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శినతరువాత ఆలయ అర్చకులు వారికి ఆశీర్వచనం చేసారు.

# విశాఖలో అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్ సిద్ధం

విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త



భారతనౌకాదళం మరో మైలురాయిని చేరుకోనుంది పూర్తిగా అణు సామర్థ్యంతో కూడిన బాలిస్టిక్ క్షిఫణి వ్యవస్థ కలిగిన జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్‌ను భారత నౌకాదళం విశాఖపట్నం నేవల్ డాక్యార్డులోని షిప్ బిల్డింగ్ సెంటర్లో నిర్మించింది. ప్రధాని మోదీ ఈనెలాఖరు లేదా సెప్టెంబరు తొలివారంలో దీన్ని జాతికి అంకితం చేయనున్నారు. అందులో భాగంగానే రక్షణమంత్ర రాజ్‌నాథ్‌సింగ్ ఈనెల 29న విశాఖకు వస్తున్నట్లు సమాచారం.

# మధురవాడ డిపో నుంచి కొత్తగా మరో 15బస్సులు

విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త

ప్రేవేట్ ఆపరేటర్లకు ధీటుగా ఆర్టీసీ పని చేస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రశంసించారు. మధురవాడ ఆర్టీసీ డిపోలో అయిదు కొత్త బస్సులను మంగళవారం ఆయన ప్రార ంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదారాబాద్‌కు రెండు, భీమవరం, విజయవా డ, ప్రొద్దు టూరులకు ఒక్కొక్క బస్సు చొప్పున ప్రవేశపెట్టినట్లు తెలిపారు. టిడిపి హాయాంలో 37బస్సులతో ప్రారంభించిన మధురవాడ ఆర్టీసీ డిపో నుంచి తొందర్లోనే ఇంకో 15కొత్త బస్సులను నడుపుతామని పేర్కొన్నారు. కొన్ని బస్సులు రద్దీగా కొన్ని బస్సుకు ఖాళీగా వెళ్తుంటాయని అలాం టి సమస్యలను అధిగ మించేలా అధికారులు ప్రణాళికలను తయారు చేసుకోవలని సూచించారు. కొత్త బస్ స్టాప్‌లు, కొత్త బస్ రూట్ల కోసం స్థానికుల నుంచి వచ్చిన వినతుల గురించి అధికారులతో చర్చిస్తామని చెప్పారు. మహిళలకు ఉచిత ప్రయాణంపై ప్రభుత్వం ఆధ్యయనం చేస్తోందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చి తీరుతుందని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధికోసం మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పై దుష్ప్రా చారం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనే జర్ అప్పలరాజు డీసీఎం అప్పల నాయుడు, మధు రవాడ డిపో మేనేజర్ ఉమామహేశ్వరరావు టిడిపి నాయకులు కోరాడ రాజబాబు చిక్కాల విజయ్‌బాబు, మొల్లి లక్ష్మణరావుపిల్లా వెంకట్రావు వాండ్రాసి అప్పలరాజు చెట్టి పల్లి గోపీ పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, DULAI AMRAPALI W/o DULAI SUDHARSANA RAO R/O 36-93-274/1, INDIRA NAGAR-5, KANCHARAPALEM, VIZAG, changing my name from DULAI AMRAPALI to DULAI AMARAPALI W/o DULAI SUDHARSANA RAO hence forth being called as DULAI AMARAPALI for all purposes.
(Ro.No.21391)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



# శ్రీకనకమహాలక్ష్మికి సువర్ణ పుష్పాలతో పద్మారాధన

విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త

శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మంగళవారం స్వర్ణపుష్పార్చన ప్రత్యేక పూజ ఉదయం 7గంటల నుంచి 8గంటలవరకు నిర్వహించట జరిగింది. ఈపూజ యొక్క రుసుము రూ.1116 ఈ5పూజలలో ఉభయదాతలు పాల్గొన్నారు. శ్రావణ మాసం 23వ రోజు ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగుచున్న శ్రావణలక్ష్మీ పూజలు నేడు 23వ రోజుకు చేరినవి శ్రీఅమ్మవారికి విశేష పూజ నిర్వహించారువేదమంత్రాములు మధ్య నాదస్వర సుస్వరాల శ్రావణ లక్ష్మీ పూజలు నిర్వహించారు. పూజకు అవసరమగు పూజా సామాగ్రి అంతయు దేవస్థానం వారే సమకూర్చేదరు ఈ ప్రత్యేక పూజా రుసుము రూ.400 పూజ అనంతరం ఉభయదాతలకు శేషవస్త్రంగా కండువా జాకెట్టు ముక్క రాగిస్టాండు యంత్రం ప్రసాదం ఇవ్వబడును అని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ఉపకమీషనర్ కార్యనిర్వహాణాధికారి పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సహాయ కార్యనిర్వహణాధికార్లు వి రాంబాబు, పి రామారావు, వేదపండితులు అర్చకులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు నారా లోకేష్ రాక



విశాఖపట్నం ఆగస్టు 27, ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బుధవారం నగరానికి రానున్నరు. ఈ సందర్భంగా ఆయన రెండు రోజుల పాటు నగంలోనే ఉంటారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికేందుకు ఆ పార్టీ నాయకులు నగరంలో భారీగా కట్‌టౌట్‌లు ఏర్పాటు చేసారు. బుధవారం ఉదయం 8.45 గంటలకు తాడేపల్లి నివాసం నుండి బయలుదేరుతారు. 9 గంటలకు మంగళగిరిలో గల నరసింహా స్వామి ఆలయంకు చేరుకొని స్వామివారిని దర్శించుకుంటారు. తరువాత రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుండి బయలుదేరి రాత్రి 9.30 గంటలకు విశాఖవిమాశ్రయం కు చేరుకుంటారు. రోడ్డు మార్గంగుండా రామ్‌నగర్‌లో గల ఎన్‌టీఆర్ భవన్‌కు చేరుకుంటారు. రాత్రి అక్కడే బస చేసి గురువారం ఉదయం 9.45 గంటల వరకు ఆ పార్టీ నాయకులతోకలసి తరువాత రోడ్డుమార్గం గుండా బయలుదేరి కోర్టుకు చేరుకుంటారు. మద్యాహ్నం 1 గంటలకు ఎన్‌టీఆర్ భవన్‌కు చేరుకుంటారు. అక్కడ సాయంత్రం 6.20 గంటల వరకు ఉండి తరువాత ఆయన బీచ్‌రోడ్డులో గల నొవటల్‌కు చేరుకుంటారు. రాత్రి 9.10 గంటలకు ఎన్‌టీఆర్ భవన్‌కు చేరుకుంటారు రాత్రి అక్కడే బస చేస్తారు.

## చంద్రంపాలెం జిల్లా పరిషత్ పాఠశాల
# విద్యార్థులకు అభినందనలు



మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్

6లో

## మధురవాడ ఆర్టీసీ డిపో నుంచి
# కొత్తగా మరో 15 బస్సులు



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

6లో

## వైసీపీ పాలనలో
# పురపాలకశాఖ నిర్వీర్యమైయ్యింది



కేంద్రం ఇచ్చిన రూ.450కోట్లను పక్కదారి పట్టించారు : రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ

9లో

## డంపింగ్ యార్డ్‌ను
# ఆధునీకరిస్తాం



సెప్టెంబర్ నెలాఖరుకు టీడీఆర్ బాండ్ల విచారణ కొలిక్కి -వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలు నిర్వీర్యం -రుషికొండ భవనాల వినియోగంపై సీఎం నిర్ణయిస్తారు : మంత్రి నారాయణ

9లో

## ఏపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో
# పరిశ్రమల ప్రతినిధులతో సమావేశం



సుమారు 50 పరిశ్రమల ప్రతినిధులు హాజరు -రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సీఈఓ గుమ్మాల గణేష్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యత కార్యక్రమం అయినటువంటి స్కిల్స్ సెన్స్‌స్‌లో భాగంగా మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి ఏపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్నటువంటి ఈటి పరిశ్రమల ప్రతినిధులతో టెక్ మహేంద్రా, బ్లాక్ 2లో స్కిల్స్ సెన్స్‌స్స కోసం ఐటి పరిశ్రమల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది ఈకార్యక్రమంలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి, సీఈవో గుమ్మాల గణేష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ వ్యక్తులకు, పరిశ్రమ లకు అవసరమైన నైపుణ్యాలను స్కిల్ గ్యాప్ గుర్తించడానికి, ఒక వివరణాత్మక అంచనా కోసం డేటా సేకరణ చేయడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మెరకు స్కిల్స్ సెన్స్‌స్స నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుత శ్రామిక శక్తి, జనాభాను అర్థం చేసుకోవడానికి నైపుణ్యాల సరఫరాను మ్యాపింగ్ చేయ డానికి ప్రభుత్వం సర్వేలు మిగతా 6లో

సినీ నటుడు శ్రీకాంత్ సందడి

6లో

## ప్రజలకు ఉపయోగపడేలా
# అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టండి



రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ

విశాఖపట్నం, ఆగస్టు 27, ప్రభాతవార్త

విశాఖ నగర పాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ అదికారులను ఆదేశించారు. ముంగళవారం ఆయన విఎంఆర్‌డివ కార్యాల యంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్ విఎంఆర్‌డివ కమిషనర్ కెఎస్ విశ్వనాధన్ జివిఎంసీ ఉన్నాతాధికారులు జోనల్ కమిషనర్లుతో జీవీఎంసీ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం లో బిల్డింగ్ అనుమతులు రోడ్ల విస్తరణ పనులు జీవీఎంసీ ఆస్తుల రక్షణ వెండింగ్ జోన్స్ హాకర్స్ జోన్స్ అక్రమణలు పార్కింగ్ ప్రకటనల ఫీజులు లేఅవుట్ల అనుమతులు మాస్టర్ ప్లాన్ రోడ్స్ అనధికార నిర్మాణాలు జీవీఎంసీ సిటీ మిగతా 6లో



# నగరంలో రజనీకాంత్

విశాఖపట్నం ఆగస్టు 27, ప్రభాతవార్త

బీచ్‌రోడ్డులో జరగనున్న చిత్రీకరణలో భాగంగా సోమవారం ప్రముఖ కథానాయకుడు, సూపర్‌స్టార్ రజనీకాంత్ మంగళవారం చెన్నై నుండి విశాఖకు చేరుకున్నారు. సాదా సీదాగా విమానాశ్రయం నుంచి ఆయన బయటకు రావడంతో అభిమానులు ఒక్క సారిగా ఆయనను చూసి అవాక్కయ్యారు. ఆయన రాకను అభిమానులు సెల్‌ఫోన్‌లో బంధించారు. ఆయన వెంట ఇద్దరు కానిస్టేబుల్స్ మాత్రమే ఉండడంతో రజనీకాంత్ అంటూ కొంత మంది అభిమానులు ఆశ్చర్యానికి గురైయ్యారు. రోడ్డు మార్గంగుండా ఆయన నగరంలో ఒక హోటల్‌కు చేరుకున్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా ముందడుగు వేస్తున్న హోం మంత్రి

**అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు...**



**నక్కపల్లి, ప్రభాతవార్త:** అభివృద్ధి లక్ష్యంగా పాయకరావుపేట నియోజక వర్గంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ముందడుగులు వేసేందుకు అన్ని గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. మండలంలోని ముకుందరాజుపేట గ్రామంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఒక్కరోజు గ్రామసభల్లో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గంలో ఎంతో ఉపయోగపడిందని ఇది చరిత్రని అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనితమ నాయకత్వంలో పది కోట్ల రూపాయల నిధులతో భవిష్యత్తులో చేపట్టబోయే వివిధ అభివృద్ధి పనులకు గాను ప్రతిపాదనలు సిద్ధం చేశారని చెప్పారు. సిద్ధం చేసిన ప్రతిపాదనలు ఆయా మంత్రిత్వ శాఖలకు పంపించడం జరిగిందని కొద్ది రోజుల్లో పనులు మంజూరుకు సంబంధించిన నిధులు విడుదల జరుగుతుందని, మరో రెండు నెలల్లో మరో రూ.10 కోట్లకు ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ నిధులు కేవలం ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రధానమైన సిసి రోడ్లు, వీధి కాలువలు, గ్రావెల్ రోడ్లు తదితరు పనులకు ఉపయోగించుకున్నామని చెప్పారు. జిల్లా పార్టీ నాయకులు దార్ల కృష్ణ మాజీ సర్పంచ్ దార్ల నాగరాజు, బంధం దేవుళ్ళు, ప్రగడ జగదీష్ తో పాటు పార్టీ నాయకులు ఉన్నారు.

## పశుసంవర్ధ శాఖ మెగా వైద్య శిబిరం



**డుంబ్రిగుడ రూరల్, ఆగస్టు 27 ప్రభాతవార్త :** మండలంలోని సోవ్వా పంచాయతీలో పశు సంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆదేశాల మేరకు మంగళవారం మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. వాసన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. 1700 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పశువులకు వ్యాధులు సంభవించకుండా ముందస్తు చర్యల భాగంగా పశువులు ఉన్న ప్రతి రైతు టీక వేయించాలని చెప్పారు. గిట్టల్లో పుండ్లు రాకుండా, నోటికి కురుపులు రాకుండా ఉండేందుకు ఈ టీకా అవసరమని ఆమె అన్నారు. అనంతరం గొర్రెలు, మేకలకు అయితే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ప్రతి రైతు గమనించుకొని ఇక వేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సంజీవ్, త్రినాధ రావు, మనోజ్ కుమార్, అప్పారావు, అనంత్ రావు, రాజు, మహేష్,రమేష్, ప్రకాష్, జయరాజు, వాసన్ సంస్థ ప్రతినిధులు నరసింహ రావు, రఘు,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ



**వి.ఆర్.పురం, ఆగష్టు 26,ప్రభాతవార్త :** మండల కేంద్రం వి.ఆర్.పురంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల 2000-2021 సంవత్సరపు పూర్వ విద్యార్థులు, సోమవారం ప్రధానోపాధ్యాయులు బాబు రావు చేతుల మీదుగా తాము చదువుకున్న పాఠశాలకు టెంటు, టర్పాలిన్ విరాళంగా అందించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల నాయకుడు బొర్రా నరేష్ మాట్లాడారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక సహకారం అందించాలని పరితపించే విద్యార్థుల సమూహమే 2000-2001 పదవ తరగతి విద్యార్థులని అన్నారు. ప్రస్తుతం చదువుకుంటున్న టెన్త్ విద్యార్థుల సౌకర్యార్థం టెంట్, టార్పాలిన్స్ అందించటం జరిగిందన్నారు. గతంలోను తాము 10.వ తరగతి విద్యార్థులకు స్టడి మెటీరియల్, నగదు అందించి ప్రోత్సాహించామన్నారు. తమకు విద్యాబుద్ధులు ప్రసాదించిన పాఠశాలకు భవిష్యత్తులోను తమ సహకారం ఉంటుందన్నారు. ఎంత చేసిన తమకు చదువు నిచ్చిన పాఠశాల ఋణం తీర్చుకోలేమన్నారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ముత్యాల శంకర్ రావు, వైస్ చైర్మన్ బేతం వినోదలక్ష్మి, పూర్వ విద్యార్థులు బొర్రా నరేష్, సూరి, కోట్ల అప్పాజీ, ప్రసాద్, శ్రీను, సంతోష్, వరప్రసాద్ , తదితరులు పాల్గొన్నారు.

## 171 మందికి కంటి పరీక్షలు



**డుంబ్రిగుడ రూరల్, ఆగస్టు 27, ప్రభాత వార్త :** మండల కేంద్రంలోని డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ ఆర్ ఎ సి ఎ రాష్ట్ర ఏజెన్సీ మహిళ విభాగ అధ్యక్షురాలు కే. కృష్ణకుమారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖ పట్నం ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది కంటి వ్యాధిగ్రస్తులకు పరీక్షల నిర్వహించి వైద్య సేవలు అందించారు. 171 మంది కంటి వ్యాధి గ్రస్తులు శిబిరంలో పాల్గొనగా వారికి ప్రత్యేక కంటే వైద్య పరీక్షలు నిర్వహించారు. అందులో 36 మందికి కాటరాక్ట్ సమస్య ఉండగా, మరో 39 మందికి కళ్లద్దాలు అవసరం తో పాటు మిగిలిన వారికి సాధన సమస్యలు ఉన్నట్లు నిర్ధరించడం జరిగిందని వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య వైద్య సిబ్బంది, వైద్యాధికారి రాంబాబు, సంతోష్ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నేత్రదాన పక్షోత్సవ ర్యాలీ



**డుంబ్రిగుడ, ఆగస్టు 27, ప్రభాత వార్త :** జాతీయ నేతదాన పక్షోత్సవాలను పురస్కరించుకొని స్థానిక డుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో కళ్యాణి నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి హైవే రోడ్డు మూడు రోజుల జంక్షన్ మీదుగా బిఎస్ఎన్ఎల్ టవర్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య అధికారి పి రాంబాబు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా నేత్రదానం చాలా విలువైనదని, నేత్రదానం చేయడం వల్ల అందత్వం గలవారికి చూపును ప్రసాదించవచ్చని చెప్పారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ అయి బ్రెయిన్ డెడ్ అయిన వారి కల్లును దానం చేయడం వల్ల చూపులేని మరొకరికి వెలుగును ప్రసాదించడం జరుగుతుందన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ మానవత్వంగా నేత దానం చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ సౌరి, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏనుగు తునిలో పశు ఉచిత గర్భకోశ ఉచిత పరీక్షలు



**కసింకోట ఆగస్టు 27 ప్రభాతవార్త:** మండలంలోని ఏనుగు తుని గ్రామం నందు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ , విశాఖపట్నం వారి సౌజన్యంతో రాష్ట్రీయ గోకుల మిషన్ నిధులతో నర్సింగబిల్లి పశువైద్యాధికారి డాక్టర్ చైతన్య మణి ఉచిత గర్భ కోశ చికిత్స శిబిరాన్ని నిర్వహించడం అయినది. కూటమి నాయకులు గొంతిని చిరంజీవి, మలసాల నానాజీ, బొండా చిట్టి బాబు మరియు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బెహరా ప్రసాద్ రావు , పశు గణభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బి రామ్మోహన్ రావు , అనకాపల్లి సహాయ సంచాలకులు డాక్టర్ బి సౌజన్య హాజరయ్యారు. డా.బి. రామ్మోహన్ రావు మాట్లాడుతూ పిండ మార్పిడి పద్ధతి గురించి, లింగ వీర్య నిర్ధారిత ద్వారా ఆడపెయ్యల పుట్టించడం గురించి వివరించారు. డాక్టర్ సౌజన్య ,డాక్టర్ ఆల్ఫోన్స జార్జ్, సిబ్బంది,గోపాలమిత్ర,రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశ ప్రజల సంపద

**- సిపిఎం రాష్ట్ర నేత మంతెన సీతారాం**




**వి.ఆర్.పురం, ఆగష్టు 27,ప్రభాతవార్త:** దేశంలోని 99% ప్రజల చేతుల్లో ఉండాల్సిన సంపద నేడు 1% ఉన్న కార్పొరేట్ శక్తుల చేతుల్లో పోగుపడిపోయిందని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం ఆరోపించారు. మంగళవారం రామవరం గ్రామంలో వి.ఆర్.పురం, చింతూరు రెండు మండలాల 200 మంది సిపిఎం ఆగ్జలరి (నూతన సభ్యుల ) రాజకీయ శిక్షణా తరగతులు జరిగాయి. శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి సుత్తీ కొడవలి నక్షత్రం గుర్తు, సిపిఎం జాండాను ఆవిష్కరించారు. అనంతరం అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతుల్లో మంతెన సీతారాం మాట్లాడారు. 77 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో సామాన్య ప్రజల అభివృద్ధి కన్నా, భూస్వాములు, బడాఖోర్లు, భూర్జువాలు, పెట్టుబడి దారులు అందనంత అభివృద్ధి సాదించారన్నారు. ఈ వ్యవస్థ మారిన రోజునే పేదరికం పోతుందని, దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కొసం ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చాయన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయటంలో ఈ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమాల సెగ ప్రభుత్వానికి తప్పదన్నారు. సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, ఆ పార్టీ మండల కార్యదర్శి సోయం.చినబాబు, చింతూరు మండల కార్యదర్శి సీసం.సురేష్, పార్టీ నాయకులు పులి.సంతోష్ కుమార్, కారం.సుందరయ్య, పొడియం.లక్ష్మణ్, పులి.బొజ్జి, బాలరాజు,వడ్లాది. రమేష్, కంజ.నాగిరెడ్డి, కారం,నాగేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారినా...అధికారుల తీరు మారలేదు

**-తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



**గాజువాక,ఆగష్టు27,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రభుత్వం మారి రెండు నెలలు గడిచిపోయినా అధికారులు మాత్రం వైసీపీ సేవలో ప్రసన్నం అవుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మండిపడ్డారు. మంగళవారం గాజువాకలోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు చెందిన కట్టడాన్ని కూల్చివేసిన అధికారులు" కోడిగుడ్ల శాఖ" మాజీ మంత్రి గుడివాడ అమర్ విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపించారు. పంతులు గారి మేడ సమీపంలో అక్రమ కట్టడానికి కేవలం నోటీసు ఇచ్చి మమ అనిపించారన్నారు. ఈ పరిస్థితుల్లో తక్షణమే మార్పు రావాలన్నారు. ఇదిలా ఉండగా శ్రీనగర్ సమీపంలోని విశ్వేశ్వరయ్య వద్ద రహదారిని వన్వేగా మార్చి వేశారన్నారు. దీనివల్ల సుమారు 5000 కుటుంబాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విలువైన సమ యంతో పాటు ఇంధనాన్ని అదనంగా కోల్పోవాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కొల్లి శివ నాగేశ్వరావు,డాక్టర్ పప్పూర్ నికుంజ్, జి.అచ్యుతరామయ్య, మన్యం ధీరుడు నిర్మాత,హీరో ఆర్.వి.వి.సత్యనారాయణ, బొల్లినేని వెంకటేశ్వరరావు, అల్లూరి విష్ణువర్ధన్, గుమ్మిడి నరేంద్ర, ఏ.మణికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## ములగాడా హౌసింగ్ కాలనీ ప్రహరీ పునఃనిర్మాణ పనుల పరిశీలన



**గాజువాక,ఆగష్టు 27,ప్రభాతవార్త :** జీవీఎంసీ 59వ వార్డ్ ములగాడ హౌసింగ్ కాలనీ సచివాలయం 331,332 ప్రహరీ గోడ గత వర్షాలకు పడిపోయింది. కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీ సురేష్ యాదవ్ చొరవ తో ఎమ్మెల్యే గణబాబు గారి సూచనతో పునఃనిర్మాణం పనులు మంగళవారం ప్రారంభం చేసారు. జనసేన పార్టీ నాయకులు పుర్రె సురేష్ యాదవ్ అక్కడ జరుగుతున్న పనులను నాయకులు తో కలిసి పర్యవేక్షణ చేసారు. నిర్మాణంలో నాణ్యత పాటించాలని గుత్తెదారుణ్ణికి సూచించారు. వార్డు జనసేన అధ్యక్షులు కోట శ్రీనువాసరావు, గుండు మోహన్,వెంకటేష్, ఆకుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం తొలగింపు



**(విశాఖపట్నం - ప్రభాత వార్త):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ప్రముఖుల విగ్రహాల ఏర్పాట్లకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ కుమార్ మంగళవారం తెలిపారు. ఈ నెల 26న అక్కయ్యపాలెం హైవే జంక్షన్ నరసింహ నగర్ ఎచీవర్స్ జూనియర్ కాలేజీ ఎదురుగా నిబంధనలకు విరుద్ధంగా, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తించి వెంటనే జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు సోమవారం నాడు తొలగించడమైనదని ఆయన తెలిపారు. రాష్ట్ర రవాణా, రోడ్డు మరియు భవనముల(ఆర్1) శాఖ వారు జీవో ఎంఎస్ నెంబర్ 55 తేదీ 8-04-2003, జీవో ఎంఎస్ నెంబర్ 18 తేదీ 18-02-2013 ప్రకారం భారత సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, ఇకపై రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ రోడ్డు, పేవ్ మెంట్లు పక్కన, ఇతర ప్రయోజన ప్రదేశాలలో ఏదైనా విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి లేదా ఏదైనా నిర్మాణాన్ని నిర్మించడానికి ఎటువంటి అనుమతి ఇవ్వరాదని కమిషనర్ ఆదేశించారన్నారు. సదరు ప్రభుత్వ ఉత్తర్వులు ఆధారంగా, అనుమతి లేకుండా అక్కయ్యపాలెం హైవే జంక్షన్ నందు ఏర్పాటు చేసినందున మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని జివిఎంసి అధికారులు తొలగించడం జరిగిందని పట్టణ ప్రణాళిక అధికారి తెలిపారు.

## జాగు పద్మజకి మదర్ తెరిసా జాతీయ పురస్కారం




**(నక్కపల్లి, ప్రభాతవార్త)** భారతీయ చట్టాలపై ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కొరకు ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేట్ పాఠశాలలో వద్దే వద్దు - విద్య చిన్నారులకు విద్యను వ్యాపారం చేయకండి నినాదంతో" మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ తరఫున రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమాలు గుర్తించి మదర్ థెరీసా జయంతిని పురస్కరించుకొని మదర్ సర్వీస్ సొసైటీ 2వ వార్షికోత్స వం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో అంతర్జాతీయ మదర్ సర్వీస్ జాతీయ పురస్కారం జాగు పద్మజ కు దక్కింది ఈ మేరకు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లాది ప్రసాద రావు చేతుల మీదగా అందజేశారు. స్థానిక మహిళ ఉద్యమ సామాజిక కార్యకర్తకు ఈ అవార్డు రావడంతో" పలువురు జాగు పద్మజకు అభినందనలు తెలియజేసి భవిష్యత్తులో మరిన్ని జాతీయ అవార్డులు సాధించాలని అందుకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలి ఎన్నికపై హర్షం..

**(నక్కపల్లి, ప్రభాతవార్త) :** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఎంపిక కావడం ఎంతో సంతోషదాయకమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు, నక్కపల్లి మాజీ సర్పంచ్ తుమ్మ కల్పన అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంత ఆలోచన దృక్పథంతో వరిది కళ్యాణి ఎంపిక చేయడం ఉత్తరాంధ్ర జిల్లాలకు అటువంటి అవకాశం రావడం మహిళలందరికీ ఎంతో సంతోషదాయకమని అన్నారు. ఆమె నాయకత్వంలో పార్టీ మరింతగా బలపడుతుందని అన్నారు.

## తేగాడలో దివాకర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కశింకోట, ఆగష్టు 27 ప్రభాత వార్త:** మండలంలోని తేగాడ గ్రామంలో వైసిపి నియోజక వర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ జన్మదిన సందర్భంగా మంగళవారం గ్రామ వైసిపి ఇన్చార్జ్ నీటిపల్లి దివాకర్ ,సర్పంచ్ నీటీపల్లి ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరం నిర్వహించారు. రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన భరత్ మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానం అన్నారు. అత్యవసర సమయములో రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల భారిన పడ్డ వారిని కాపాడుకోవడానికి వారి కుటుంబ సభ్యులు రక్తం కోసం ఎందరో చుట్టూ తిరిగే పరిస్థితి ఇప్పటికి వుందన్నారు. రక్తదానం చేసిన కొద్ది రోజుల్లోనే మరింత మంచి రక్తం మనకు అందుతుంది అన్నారు. ఈ రోజూ నా జన్మదిన సందర్భంగా ఇంతటి మంచి కార్యక్రమం నిర్వహిం చిన దివాకర్ అభినందనీయులు అన్నారు. దివాకర్ మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన తెగాడ యువతకు ధన్యవా దాలు అన్నారు. భరత్ కుమార్ జన్మదిన సందర్భంగా మా అందరి తరుపున ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. ఈ రక్తదాన శిబిరానికి అమ్మ బ్లడ్ సెంటర్ సహాయ సహకారాలు అందించించి అన్నారు. ఎంపీటీసీ మంగతాయారు రాజు, వైస్ ప్రెసిడెంట్ కండిపల్లి దేవుడు, దమ్ము జాన్,ననుబిల్లి దుర్గినాయుడు, కరణం శ్యామ్,బుక్స్ గణేష్,పి.దత్త, అమ్మ బ్లడ్ సెంటర్ ప్రెసిడెంట్ జి.ఎల్.ఎల్ కిరణ్, ఇన్చార్జులు మోహన్,సాగర్,శ్రీలక్ష్మి,హరిత,పుణ్య, తదితరులు పాల్గొన్నారు.

**కసింకోటలో.....తెగాడ రక్తదాన శిబిరం అనంతరం భరత్ కుమార్**

కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు భరత్ జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు రోగులకు రొట్టి పాలు పంపిణీచేశారు. ఎంపీపీ కలగాల లక్ష్మి గున్నయ్య నాయుడు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, మలసాల కిషోర్ పాల్గొన్నారు.

## బొండా యల్లాజీరావు త్వరగా కోలుకోవాలి

**-గాజువాక బీజేపీ కన్వీనర్ కేఎన్ఆర్**



**గాజువాక,ఆగష్టు 27,ప్రభాతవార్త:** బిజెపి జిల్లా కార్యదర్శి సీనియర్ నాయకులు బొండా యల్లాజీరావు తీవ్ర అస్వస్థతకు గురై నాలుగు రోజుల క్రితం శీలానగర్ కిమ్స్ హాస్పటల్ చేరారు. వారిని మంగళవారం గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు , కొత్తగాజువాక మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు ,ఓబిసి మోర్చా గాజువాక కన్వీనర్ ఈగలపాటి.యువశ్రీ, వడ్లపూడి మండల అధ్యక్షురాలు బొండా.శ్రీదేవి,సోషల్ మీడియా కన్వీనర్ రామస్వామి, కోకన్వీనర్ రామునాయుడు హాస్పటల్ కి వెళ్లి పరామర్శించారు. పార్టీ కార్యక్రమాల్లో నిత్యం చురుకుగా వుండే బొండా యల్లాజీరావు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని నరసింగరావు తెలిపారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్కి చెప్పామని అన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొనండి : తోట నగేష్



**నక్కపల్లి, ప్రభాతవార్త:** సెప్టెంబర్ రెండో తేదీన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా పాయకరావుపేట మండలం మంగవరంలో ఏర్పాటు చేసే మెగా రక్తదాన శిబిరం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై జయప్రదం చేయాలని మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కార్యక్రమాన్ని సేవా కార్యక్రమాలుగా నిర్వహించేందుకు యువకులు ముందడుగు వేస్తున్నారని అందులో భాగంగా నియోజకవర్గంలో పలు కార్యక్రమాలతో పాటు మంగళవారంలో మెగా రక్తదాన శిబిరం జరుగుతుందని చెప్పారు.

## బాధిత కుటుంబానికి రూ. 5000 అందజేత



**చింతూరు, ఆగష్టు 27, ప్రభాతవార్త :** చింతూరు కస్తూరిబా గాంధీ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న శ్యామల లక్ష్మీపార్వతి (12) అనే విద్యార్థిని అనారోగ్యంతో మృతి చెందింది.బాధిత కుటుంబాన్ని మంగళవారం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల ద్వార రూ 5000 రూపాయలు అందజే యడం జరిగింది. పాఠశాలలో పిల్లలు ఏ విధంగా ఉంటున్నారో వారి ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తరచూ తల్లిదండ్రులు పర్యవేక్షిస్తూ ఉండాలని ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది వారి ఆరోగ్యం పట్ల పరీక్షలు నిర్వహిస్తూ వారిని ఎప్పటికప్పుడు ఆరోగ్యం పై దృష్టి ఉంచాలని అనారోగ్యం వాటిల్ని వ్యాధి ముదిరి చివరకు ప్రాణాంతకం మారేదాకా అలసత్వం వహించవద్దని ఈ సందర్భంగా జమాల్ ఖాన్ సూచించారు.

## ఘనంగా గంగమ్మ తల్లి పండగ



**గొలుగొండ ఆగష్టు 27, ప్రభాతవార్త** గంగమ్మ తల్లి పండగ మహోత్సవం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వరి నాట్లు అనంతరం వచ్చే గంగమ్మ తల్లి పండగకు రైతన్నలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. జోగంపేట, కొత్త జోగంపేట, ద్వారకానగరం తో పాటు చుట్టుపక్కల గ్రామాల లో గంగమ్మదే గంగాదేవి పండగ జరుపుకుంటారు. గంగమ్మకు తమ మొక్కు సమర్పించి పంటలు బాగా పండాలని వర్షాలు సకాలంలో కురిపించి తమని ఆదుకోవాలని వేడుకుంటారు. కొత్త జోగంపేటలో గంగమ్మ పండగ తో పాటు విగ్రహ ప్రతిష్ట రోజు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాలు అందించారు.

## నర్సీపట్నం మరిడమ్మ బంగారు ఆభరణాల దొంగ ఎవరు?

**నర్సీపట్నం, ఆగష్టు 27:ప్రభాతవార్త:** నర్సీపట్నం శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆభరణాలలో ఒక ఆభరణం రోల్డ్ గోల్డ్ అని తేలిన విషయమై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అధికారులను ప్రశ్నించారు.నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చింతకాయల విజయ్ మాట్లాడుతూ అమ్మవారి ఆభరణాలు మాయంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఆలయాలను దేవాదాయ శాఖకు అప్పగించడంలో నిబంధనలను పాటించలేదని విమర్శించారు. ఐదు లక్షలకుపైగా ఆదాయం ఉన్న ఆలయాలనే దేవాదాయ శాఖకు అప్పగించాలని ఉన్నప్పటికీ, అప్పట్లో ఈ నిబంధనలు విస్మరించారని పేర్కొన్నారు.ఆలయ కమిటీ సభ్యులు లేకుండా అమ్మవారికి ఆభరణాలు అలంకరించారని, ఆదాయ పరిమితి తక్కువగా ఉండటంతో ఆలయాన్ని పూర్వ కమిటీకి అప్పగించారని వివరించారు. ఆ సమయంలో ఆభరణాలను పరిశీలించగా, అమ్మవారి హారం నకిలీగా తేలిందని తెలిపారు. ఈ విషయంపై 10 రోజుల క్రితమే సమాచారం ఇచ్చినా, ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.ఈ ఘటనపై క్షేత్రస్థాయిలో విచారణ చేయకపోవడం విచారకరమని, తప్పెక్కడ జరిగిందో తేల్చాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయం ఎస్పీ దృష్టికి తీసుకెళ్లామని, అలాగే గత ఎన్నికల్లో జరిగిన ఘటనలపై పోలీసులు చర్యలు తీసుకోకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. నర్సీపట్నం ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, వార్డ్ కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, మాజీ వార్డ్ కౌన్సిలర్ పైల గోవిందు, జంపన నాగేంద్ర రాజు, నేరెళ్ల రాజేష్, జాలమూరి జోగారావు, లాలం మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి బిజెపి నూతన సభ్యత్వ నమోదు



**గాజువాక,ఆగస్టు 27,ప్రభాతవార్త:**
బిజెపి సభ్యత్వ నమోదు కార్య శాల సమావేశం గాజువాక నియోజకవర్గం గంగవరం మండల సమావేశం మండల అధ్యక్షులు పేర్ల అప్పారావు ఆద్వర్యంలో జీవీఎంసీ 64వ వార్డులో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ జిల్లా బీజేపీ ఇంచార్జ్ పుట్టా గంగయ్య పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ నెల మూడవ తేదీ నుంచి బిజెపి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ పాల్గొని అత్యధిక సభ్యులను పార్టీలో చేర్చాలని అన్నారు. కార్యక్రమంలో గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు , గరికిన పైడిరాజు ,కంబాల రాజన్న ,భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి వెండి తొండం బహూకరణ



**నక్కపల్లి, ప్రభాతవార్త:**
పట్టణంలోగల జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న వీవర్స్ కాలనీలో నూతనంగా ప్రతిష్టించబడిన శ్రీ విఘ్నేశ్వర ఆలయానికి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు చెందిన గొట్టుముక్కల శిరీష్ కుమార్ వర్మ, సురేఖ దంపతులు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారికి 500 గ్రాముల వెండితో తయారుచేసిన తొండం రూపంలో ఆభరణం చేయించి మంగళవారం ఆలయ అర్చకులు అప్పలాచార్యులు, ఆలయ కమిటీకి ఈ ఆభరణాన్ని అందజేశారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు పంపిణీ



**(నక్కపల్లి- ప్రభాతవార్త):**
పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఎస్.రాయవరం మండలం పెద్దగుమ్ములూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2024 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ స్థానం సాధించిన షేక్ యాస్మిన్ కు .6000, గణితంలో అత్యధిక మార్కులు సాధించిన జోషిణి దుర్గకు .1116 లను విశ్రాంతి మిలటరీ ఉద్యోగి కరణం భాస్కర్ రావు చేతుల మీదుగా అందించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు పాఠశాలకు ఈ విధంగా సహకరించడం ఎంతో అభినందనీయమని అన్నారు.

## అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి



**ఆనందపురం ఆగస్టు 27, ప్రభాతవార్త**
ఎంతో ప్రసిద్ధి చెందిన ఆనందపురం జంక్షన్ లో అన క్యాంటీన్ ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు మండల నాయకులు రాష్ట్ర మంత్రి నారాయణకు ఓ వినతి పత్రం సమర్పించారు. ఆనందపురం జంక్షన్‌లో రోజువారీ పూల మార్కెట్‌కు వందలాది మంది రైతులు, రోజువారీ కూలీలు వస్తుంటారని చెప్పారు. అలాగే ఆనందపురం జంక్షన్ పరిసర ప్రాంతాలలో గల పరిశ్రమలకు రోజూ వందలాది మంది కార్మికులు కూలి పనులు కోసం వస్తుంటారని వివరించారు. అక్కడ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తక్కువ ధరకే ఆహారం లభించి కూలీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. మంత్రి నారాయణకు వినతి పత్రం సమర్పించిన వారిలో తర్లువాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, తాత్రాజు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## మ్యుటేషన్లు వేగవంతం చేయండి

**అల్లూరి జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్**



**పాడేరు,ఆగష్టు27,ప్రభాతవార్త:**
జిల్లాలో మ్యుటేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని, పెండింగ్ పెండింగ్ లో ఉన్న ఆర్ఓఆర్, ఎల్ టి ఆర్, ఎల్ ఎ, ఆర్ అండ్ ఆర్ కేసుల పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా. ఎం.జే.అభిషేక్ తహసి ల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులు, సబ్ కలెక్టర్లు, తహసిల్దార్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జేసి మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసం) కు అందిన ఫిర్యాదులు సకాలంలో నాణ్యవంతంగా పరిష్కరించి ఫిర్యాదుదారుకు తెలియజేయాలని, తిరస్కరిస్తే కారణాలు తెలియజేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎస్ఎల్ఎ గడువులోగా పరిష్కరించాలని, ఎత్తి పరిస్థితులలో బిహైండ్ ఎస్ఎల్ఎ లేకుండా చూడాలని స్పష్టం చేసారు. భూ సేకరణకు సంబంధించి అవార్డుల ప్రదానానికి చర్యలు తీసుకోవాలని, సివిల్ డిపాజిట్స్ పరిష్కారం చేయాలని సూచించారు. వెబ్ ల్యాండ్ లో తప్పులు సవరించాలన్నారు. ప్రతి మంగళవారం సమీక్ష ఉంటుందని, ముందుగానే పూర్తి వివరాలు సమర్పించడంతో పాటు సమీక్షలలో వివరాలు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఆలస్యపు జనన మరణ ధృవపత్రాల జారీపై వెంటనే చర్యలు తీసుకోవాలని, కేస్ట్, ఇన్కం సర్టిఫికెట్ల జారీని వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద పనులు కేటాయించాలని, వంద రోజుల పని దినాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలను బలోపేతం చేసే దిశగా అన్ని ప్యాక్స్ ను కంప్యూటరీకరణ గావించాలని ఆదేశించారు. డిసిసిబి, కో-అపరేటివ్ సొసైటీలతో సంప్రదించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డిఆర్ఓ బి. పద్మావతి, రంపచోడవరం నుండి ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, మండలాల నుండి తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్బర్తిలో ఎమ్మెల్యే దంపతులకు సన్మానం



**రాజవొమ్మంగి, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
లబ్బర్తి గ్రామంలో మంగళవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త విజయ్ భాస్కర్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.. పూలమాలలు వేసి సాలువాలను కప్పి షీల్డ్ ను ఇచ్చి సత్కరించారు. టిడిపి పార్టీ కార్యాలయంను ఎమ్మెల్యే ప్రారంభించారు. లబ్బర్తి లో మరిడమ్మ ఆలయాన్ని ఎమ్మెల్యే దంపతులు సందర్శించారు. కిర్రాబు గ్రామంలో సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ ఆధ్వర్యంలో మహిళలు ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. కిర్రాబులో దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించి పూజలను చేశారు. దంతులూరి శివరామ చంద్రరాజు, గొల్లపూడి పెద్దిరాజు, బోదిరెడ్డి త్రిమూర్తులు, తాము సూరిబాబు, గణజాల తాతారావు, బారంగి అనుదీప్, మాతిరెడ్డి సోమినాయుడు, ఈకా ఆదినారాయణ, దుచ్చరి బాలరాజు, శెట్టి సుబ్బారావు, సూరిశెట్టి సురేష్, వానపల్లి గంగరాజు,గణేశుల పెద్దిరాజు, వానపల్లి చిట్టిబాబు, పసగడుగుల తేజ, భారీస్థాయిలో పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

## మిజోరం గవర్నర్‌ని కలిసిన ఉప్పాడ అప్పారావు



**ఆనందపురం ఆగస్టు27, ప్రభాతవార్త**
మిజోరం గవర్నర్ కంభంపాటి హరిబాబుని విశాఖపట్నం దశపల్లాలోని వారి నివాసం వద్ద మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, రాష్ట్ర మెడికల్ కన్వీనర్ రూపాకుల రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. హరిబాబు గారు మాట్లాడుతూ ప్రపంచంలో భారత దేశాన్ని శక్తివంతమైన దేశంగా ప్రధాని మోడీ తీర్చిదిద్దుతున్నారని ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాట్లాడారు.

## మోహన్‌కు ఉత్తమ సామాజిక ప్రజాసేవ అవార్డు



**అరకులోయ, ఆగస్టు 27, ప్రభాత వార్త :**
అల్లూరి సీతారామరాజు జిల్లాలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆదివాసీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు చట్టు మోహన్ కు మదర్ థెరిసా సేవా రత్న నేషనల్ అవార్డు, (ఉత్తమ సామజిక ప్రజాసేవ అవార్డు) లభించింది. ఈ మేరకు విశాఖపట్నం లో పేద ప్రజల ఆత్మబంధువు మాతృమూర్తి భారతరత్న, నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతి సందర్భంగా సంయుక్త సామాజిక సేవా సంస్థ డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ యు ఎస్ ఏ / ఇండియా ఆధ్వర్యంలో సామాజిక సమాజసేవ గ్రహీతలకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన ప్రాంతంలో సామాజిక ప్రజాసేవ చేస్తున్న చట్టు మోహన్ సేవలను గుర్తించి ఉత్తమ సామాజిక ప్రజాసేవ బహుమతిని ప్రధానం చేసి, ఘనంగా సన్మానించారు. కాగా చట్టు మోహన్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి, అవార్డు ప్రదానం చేసిన సంయుక్త సామాజిక సేవా సంస్థ డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ యు ఎస్ ఏ / ఇండియా కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఒక గిరిజన బిడ్డగా తనకు ఆదివాసీ గిరిజన ప్రజలకు సేవ చేసే సౌభాగ్యం కల్పిస్తున్న పెద్దలకు, కుటుం బ సభ్యులకు, సన్నిహితులకు, అధికారులకు, అనాధికారులకు చట్టు మోహన్ వందనాలు తెలియజేసారు.

## పట్టుబడ్డ శ్రీగంధం దుంగలు...!

**వాటి విలువ రూ. 3,82,500 - మాటు వేసి పట్టుకున్న అధికారులు**



**కొయ్యూరు, ఆగస్టు27, ప్రభాతవార్త :**
ముందస్తు సమాచారం ప్రకారం అధికారులు మాటు వేసి మరీ శ్రీ గంధపు ముక్కల దొంగలను పట్టుకున్న సంఘటన ఇది. కొయ్యూరు ఎస్సై రామకృష్ణ తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. మంగళవారం ఉదయం అందిన ముందస్తు సమాచారం మేరకు కొయ్యూరు పోలీస్ అధికారులు, అటవీశాఖ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు కలిసి మండలంలోని దొడ్డవరం జంక్షన్ వద్ద మాటు వేసి , ఆ సమయంలో అటుగా చీడిపాలెం వైపు వస్తున్న ఒక కారును తనిఖీ చేయగా, ఆ కారులో ఐదుగురు వ్యక్తులతో పాటు, ఆ కారు డిక్కీలో శ్రీ గంధపు ముక్కలు ఉండటాన్ని గుర్తించారు. వెంటనే కారుతో పాటు ఆ ఐదుగురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని విచారించగా, అందులో ముగ్గురు వ్యక్తులు పాడేరు మండలం వంతాడపల్లి, మోదపుట్టు గ్రామానికి చెందినవారుగా, అలాగే మరో ఇద్దరు వ్యక్తులు హైదరాబాదుకు చెందిన వారిగా గుర్తించారు. ఆ యొక్క శ్రీ గంధం ముక్కలను ఆ మోదపుట్టు గ్రామానికి చెందిన చదల అప్పలకొండ అనే వ్యక్తి పాడేరు పరిసర ప్రాంతాలలో గల ఫారెస్ట్ లో శ్రీగంధం చెట్లు నరికి, వంతాడపల్లి గ్రామానికి చెందిన వణుకుఅశోక్, కొత్తూరు ఆనంద్ అనే వారి సహాయంతో హైదరాబాదుకు చెందిన టోనీ, సుధీర్ అనే వ్యక్తులకు విక్రయిస్తుంటారని విచారణలో తేలింది. ఈ శ్రీగంధం ముక్కలను తూనిక వేయగా 153 కిలోలు ఉన్నాయని, వాటి విలువ రూ. 3,82,500లు ఉంటుందని గుర్తించారు. కాగా ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై వివరించారు. డీఎఫ్ఓ సూర్యనారాయణ, రేంజర్ శివరంజని, ఎఫ్బిఓ రమణ, రాజేంద్రపాలెం డిఎ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో పురపాలక శాఖ నిర్వీర్యం

**- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ**



**(విశాఖపట్నం - ప్రభాత వార్త) :**
గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పురపాలక శాఖ నిర్వీర్యమైపోయిందని పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. విశాఖ విఎంఆర్డిఎ లో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో మున్సిపల్ మంత్రి ఉన్నాడో, లేడో తెలియని పరిస్థితి కనిపిస్తోందని విమర్శించారు. గత ఐదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను వైసిపి ప్రభుత్వం వాడలేదన్నారు. 15 వ ఫైనాన్స్ నిధులు ఎవ్వరూ వదలరని, ఆ నిధులు కూడా వదిలేశారని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన రూ.450 కోట్లను పక్కదారి పట్టించారన్నారు. ఫలితంగా కేంద్రం మూడు ఇన్ స్టాల్ మెంట్‌లు ఇవ్వలేదన్నారు. వైకాపా హయంలో టౌన్ ప్లానింగ్ అధ్వానంగా మారిందని అన్నారు. చెత్త పన్ను తెచ్చారని విమర్శించారు. టిడిఆర్ బాండ్లలో ఇన్ని అవకతవకలు చేయచ్చా? అని వీళ్ళను చూసిన తరువాత తెలిసిందని, తాను ఆశ్చర్యానికి గురైనట్టు తెలిపారు. మాస్టర్ ప్లాన్ మీద అందరూ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. మాస్టర్ ప్లాన్ అంశంపై నిపుణులతో కమిటీ వేసి అధ్యయనం చేస్తామని తెలిపారు. విశాఖ ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ విశాఖపట్నంలో ఉన్న అనేక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళామని తెలిపారు.గతంలో విఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో అనేక అవకతవకలు జరిగాయని, వాటిని సరి చేయాలని కోరామని తెలిపారు. ఐదు సంవత్సరాల్లో కేంద్రం ఇచ్చిన నిధులను కూడా వినియోగించుకోలేక పోయారని విమర్శించారు. అనేక పన్నులు తీసుకొచ్చి వ్యవస్థను అస్తవ్యస్థం చేశారని దుయ్యబట్టారు.జీవీఎంసీలు ఆదాయాన్ని పెంచడానికి కొత్త విధానాలు తీసుకురావలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.విశాఖకు పూర్వవైభవం తీసుకురావాలన్న ఉద్దేశంతో పని చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని శాసనసభ్యులు, వి.ఎం.ఆర్.డి.ఎ, జీవిఎంసి కమిషన ర్లు కె.ఎస్.విశ్వనాథన్, పి.సంపత్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సబ్బవరం ఏఎస్సై మృతి

**కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్పీ దీపిక**



**అనకాపల్లి, ఆగస్టు 27, ప్రభాత వార్త :**
జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏఎస్సై జి.రాము నాయుడు సబ్బవరం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ అనారోగ్య కారణాలతో మరణించారు. వీరి భార్య లక్ష్మికు విడో ఫండ్ 50, 000/-, ఫ్లాగ్ ఫండ్ నుండి రూ.25, 000/- నగదు చెక్‌లను మంగళవారం జిల్లా ఎస్పీ ఎం. దీపిక అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖ లో పని చేస్తూ మృతి చెందిన ఏఎస్సై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని, పోలీసు శాఖ తరఫున అన్ని రకాలుగా సహాయ సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఏ.ఓ బి.శారద, ఏఎస్సై కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వంలో జిల్లాలోనే ముందుండాలి

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జాతీయ అధ్యక్షులు సారాధ్యంలో పెద్ద ఎత్తున ప్రారంభమయ్యే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలం ప్రథమ స్థానంలో ఉండాలని మండల పార్టీ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు మంగళవారం స్థానిక సుబ్బిరామి రెడ్డి కళ్యాణ మండపం లో పార్టీ మండల అధ్యక్షుడు కోసూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సెప్టెంబర్ రెండో తేదీన మొదటగా నరేంద్ర మోడీ సభ్యత్వంతో దేశంలో ప్రారంభం అవుతుందని 20వ తారీకు వరకు కొనసాగుతుంది ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మంగా తీసుకొని లక్ష్యాలు కనుగొనగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఆనందపురం ఆగస్టు28, ప్రభాతవార్త**
మండలంలోని బుధవారం 33/11 కేవీ పరదేశీపాలెం సబ్ స్టేషన్, 11 కేవీ బోయపాలెం ఇండస్ట్రియల్, 11కెవి కే.కే.పాలెం, 11కెవి పరదేశిపాలెం లైన్ లో లైన్ వర్కు కొరకు , ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని జోన్ -3 ఈ ఈ పోలాకి శ్రీనివాసరావు చెప్పారు. ఆ కారణంగా బోయపాలెం, గంభీరం, కొత్త కల్లివానిపాలెం, తదితర ప్రాంతాలకు గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగునని జోన్ -3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు చెప్పారు.

## డంపింగ్ యార్డ్‌ను ఆధునీకరిస్తాం

**- రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు పి.నారాయణ**



**(విశాఖపట్నం - ప్రభాత వార్త):**
జి.వి.యం.సి పరిధి లో గల కాపులుప్పాడ డంపింగ్ యార్డ్ వద్ద వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లో దుర్వాసన కలుగకుండా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను ఆధునీకరించుటకు చర్యలు చేపట్టేలా జిందాల్ ప్రతినిధులకు ఆదేశించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మాత్యులు పి.నారాయణ ఆదేశించారు. మంగళవారం ఆయన విశాఖ జిల్లా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ చేపట్టే పలు కార్యక్రమాలపై సమీక్షించేందుకు విశాఖ నగర సందర్శనలో భాగంగా విశాఖ కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌లోని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను, బయోమైనింగ్ ప్లాంటు ను భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాపులప్పాడ డంపింగ్ యార్డ్‌లో దుర్వాసన కలుగకుండా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ను ఆధునికరించాలని అధికారులకు, జిందాల్ ప్రతినిధులకు ఆదేశించారు. అనంతరం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ నగరం నుండి దాదాపు 1000 టన్నుల వరకు వ్యర్థాలు సేకరించడం జరుగుతుందని, దీనిని పలు విభాగాలుగా విభజించి విద్యుత్ ఉత్పత్తి, సేంద్రియ ఎరువు, బ్రిక్స్ మొదలైన విధాలుగా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. జివిఎంసి తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ పిసిని వరహాలక్ష్మి నరసింహం, మొల్లి హేమలత, వి.ఎం.ఆర్.డి.ఎ. జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర, ప్రధాన ఇంజనీరు వినయ్ కుమార్, జివిఎంసి అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, సి.ఎం.ఒ.హెచ్. డాక్టర్ నరేష్ కుమార్, పర్యవేక్షక ఇంజనీరు (మెకానికల్) కృష్ణారావు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టండి



**(విశాఖపట్నం - ప్రభాత వార్త):**
మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన వి.ఎం.ఆర్.డి.ఎ కార్యాలయంలో జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ వి.ఎం.ఆర్.డి.ఎ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జివిఎంసి ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్లతో జీవీఎంసీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రణాళిక విభాగం లో బిల్డింగ్ అనుమతులు, రోడ్ల విస్తరణ పనులు, జీవీఎంసీ ఆస్తుల రక్షణ, వెండింగ్ జోన్స్, హాకర్స్ జోన్స్, ఆక్రమణలు, పార్కింగ్, ప్రకటనల ఫీజులు, లేఅవుట్ల అనుమతులు, మాస్టర్ ప్లాన్ రోడ్స్, అనధికార నిర్మాణాలు, జీవీఎంసీ సిటీ రోడ్లు, తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని దీనిపై త్వరలో పూర్తిగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కూలంకుశంగా అతి త్వరలో సమీక్ష నిర్వహిస్తానని జివిఎంసి కమీషనర్ కు మంత్రి తెలిపారు. అనంతరం విశాఖ పార్లమెంటు సభ్యులు ఎం.శ్రీభరత్, శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు, వంశీ క్రిష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, గణబాబు, బండారు సత్యనారాయణ, శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు, టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్, ప్లే ఓవర్ బ్రిడ్జిలు, ఓపెన్ డ్రైన్సు, సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, 24%శ%7 తాగునీటి సరఫరా, స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులపై ప్రజా ప్రతినిధులతో సమీక్షించారు. గత ప్రభుత్వం స్వచ్ఛభారత్ నిధులు వినియోగంలో మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడంలో పూర్తిగా విఫలమైందని, కేంద్రప్రభుత్వ నిధులు 2790 కోట్ల రూపాయలు రాష్ట్రానికి విడుదల కాలేదన్నారు జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్.ఎస్.వర్మ, డి.వి. రమణమూర్తి, ప్రధాన ఇంజినీరు వినయ్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, డి.సి.ఆర్ శ్రీనివాసరావు, పి.డి. యుసిడి ఎం.వి.డి. ఫణి రామ్, పర్యవేక్షక ఇంజినీర్లు, జోనల్ కమీషనర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**అరకులోయ, ఆగస్టు 27, ప్రభాత వార్త :**
అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రథమ సంవత్సర విద్యార్థులకు విద్యార్థుల పై మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాల ప్రభావం అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోటీలను పర్యవేక్షించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి జ్ఞాన సమపార్ధనకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె పుష్పరాజు ఎన్ఎస్ఎస్ పిఓలు పి నాగబాబు, వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి సుందరి, రాణి ప్రథమ సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

## మాకూ వర్తింపజెయ్యండి

**మంత్రి నారాయణకు వినతి పత్రం అందజేసిన వీఎంఆర్డీఏ ఉద్యోగులు**

**(విశాఖపట్నం - ప్రభాత వార్త):**
ప్రభుత్వ ఉద్యోగులకు పెంచిన పదవీ విరమణ వయో పరిమితిని వీఎంఆర్డీఏ ఉద్యోగులకి కూడా వర్తింపజెయ్యాలని ఆ శాఖ ఉద్యోగులు కోరారు. మంగళవారం విశాఖపట్నం వీఎంఆర్డీఏ కార్యాలయంలో సంబంధిత మంత్రి నారాయణకు ఈ విషయంపై వినతి పత్రం అందించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రస్తుతం వున్న 60 సంవత్సరాల వయోపరిమితిని 62కు పెంచడం అనే విషయంపై శాసనసభలో ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు... అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## 25 ఏళ్ళ లోపు విద్యార్థులు ఆర్బిఐ 90 ఆన్లైన్ క్విజ్‌లో పాల్గొనండి

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,ఆగష్టు27,ప్రభాతవార్త:**
భారతీయ రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తున్న ఆర్బిఐ 90 ఆన్లైన్ క్విజ్ లో 25 ఏళ్ళ లోపు జిల్లా విద్యార్థుల0దరూ పాల్గొని బహుమతులు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అందుకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేసిన కలెక్టర్ మాట్లాడుతూ, 1935 నుండి ఆర్బిఐ తన కార్యకలాపాలను ప్రారంభించి 90 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ ఆన్లైన్ క్విజ్ నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఇందులో అండర్ గ్రాడ్యుయేట్లు, పాల్గొనవచ్చున్నారు. కార్యక్రమంలో ఎల్డిఎం పి. మాతునాయుడు, నాబార్డ్ డిడిఎం ఆర్. చక్రధర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## - 13న వీఎంఆర్డీఏ బాలల థియేటర్‌లో టెండర్ ప్రక్రియ

**(విశాఖపట్నం - ప్రభాత వార్త):**
వీఎంఆర్డీఏ వాణిజ్య సముధాయాలకి సంబందించిన టెండర్ల ప్రక్రియను సెప్టెంబర్ 13 వ తారీఖున వీఎంఆర్డీఏ బాలల థియేటర్ లో నిర్వహించనున్నట్టు శాఖ సెక్రెటరీ దాట్ల కీర్తి తెలిపారు. ఇటీవలే కొన్ని దుకాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తవ్వడంతో మిగిలిన దుకాణాలకి టెండర్ ప్రక్రియ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు...నేటి నుండి వీఎంఆర్డీఏ భవన సముదాయంలో 8 వ అంతస్తులో ప్రక్రియకు సంబంధించిన అన్ని అంశాలు తెలియపరుస్తారని అన్నారు. టెండర్‌లో పాల్గొనేందుకు 2000/- చలానా రూపంలో చెల్లించి దరఖాస్తు పొందగలరని, తద్వారా 20,000/- ఈఎండి డీడీ తియ్యాలని తెలిపారు.

# ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యంపై దృష్టి సారించాలి



### 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్

నెల్లిమర్ల, ఆగస్టు 27 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ద కనబరచా లని వైసిపి నాయకుడు, నగర పంచాయితీలోని 7వ వార్డు కౌన్సిలరు మైపాడ ప్రసాద్ అన్నారు. మైపాడ ప్రసాద్ ఆధ్వర్యంలో నెల్లిమర్లలోని తన స్వగృహం వద్ద విశాఖ పట్నం కిమ్స్ ఐకాన్ ఆసుపత్రి సిబ్బంది సౌజన్యంతో ఉచిత గుండె సంబంధిత వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కౌన్సిలర్ ప్రసాద్ లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాల వయసు దాటిన తర్వాత ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ద చూపాలని అన్నారు. తరచు అవసరమైన పరీక్షలు చేయించుకుని వైద్యులను సంప్రదించాలని అన్నారు. ఆహారపు అలవాట్ల వల్ల, కొన్ని వ్యసనాల వల్ల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని అన్నారు. ప్రతి వ్యక్తి ప్రతి రోజు వ్యాయామం చేయడాన్ని దినచర్యగా చేసుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో సుమారు 39 మంది రోగులకు బిపి, షుగర్, ఈసిజి, టూడి ఎకో, స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. శిబిరానికి హాజరైన రోగులను డాక్టర్ ఎన్వి ప్రసాద్ తనిఖీ చేసి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకురాలు మైపాడ మహేశ్వరి, ఆసుపత్రి పిఆర్ఓ టి.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# యువత చేతిలోనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు

### - సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ.వి.రమణ



గజపతినగరం, ఆగస్టు 27 ప్రభాతవార్త : యువత చేతిలోనే దేశానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, అటువంటి యువత నేడు పెడదోవ పడుతున్నదని గజపతి నగరం పోలీస్ సర్కిల్ ఇనస్పెక్టర్ ఎ.వి రమణ అన్నారు. మండలంలోని మరు పల్లి ఆదర్శ పాఠశాలలో మంగళవారం జరిగిన అవగాహన సదస్సులో సిఐ రమణమాట్లాడారు. మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని వాటికి దూరంగా ఉండాలని అన్నార. తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, వాటిని నెరవేర్చే దిశగా విద్యార్థులు కృషిచేయాలని అన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని చదువే బంగారు భవిష్యత్తును నిర్ధేశిస్తుందని అన్నారు. అనవసరమైన ప్రలోభాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించాలని అన్నారు. గంజాయి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాల్లో గంజాయి ఆనవాళ్లు కనిపించినా తమకు తక్షణమే సమాచారం అందించాలని ఆయన సూచించారు. అలాగే సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి కూడా ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.లక్ష్మణరావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక అలంకరణ



బొబ్బిలి, ఆగస్టు 27 ప్రభాతవార్త : కృష్టాష్టమి వేడుకలు సందర్భంగా మంగళవారం డాక్టర్ ఎం.సత్యనారాయణమూర్తి ఇంటిలో ఆన సతీమణి విజయలక్ష్మి ఆద్వర్యంలో కృష్ణ భగవాన్ అలంకరణ జరిగింది. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వైభవంగా కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.సత్యనారాయణమూర్తి దంపతులతో పాటు గణేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై డిపిఎం పర్యటన



బాడంగి, ఆగస్టు 27 ప్రభాతవార్త : బాడంగి మండలం వీరసాగరం క్లస్టర్లో జిల్లా ప్రకృతి వ్యవసాయ ఎండిపిఎం ఆనందరావు మండలంలో మంగళవారం పర్యటించారు. ఆయనతో పాటు ఎంఎఒ శిరీష, వి.ఎ ఎ.విజయలక్ష్మి గ్రామాల్లో విజిట్ చేయడం జరిగింది. బాడంగిలో మోడల్ బ్లాక్ కోడూరు మోడల్ బ్లాక్ వీరసాగరంలో మోడల్ బ్లాక్ పాల్లేరు గ్రామంలో మోడల్ బ్లాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్ఐవి ఈశ్వరరావు, ఐసిఆర్పి రామలక్ష్మి, విఎలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాలకు చెందిన పలువురు రైతులు పాల్గొనడం జరిగింది.



# యోగాతోనే జ్ఞానం

గజపతినగరం, ఆగస్టు 27 ప్రభాతవార్త : కామన్నవలస ఆశ్రమ పీఠాధిపతి శ్రీ అంతర్ముఖానంద యోగం చేస్తేనే జ్ఞానం కలుగుతుందని కామన్నవలస ఆశ్రమ పీఠాధిపతి శ్రీ అంతర్ముఖానంద స్వామీజీ అన్నారు. భగవాన్ శ్రీకృష్ణ జయంతి సందర్భంగా విజయనగరం జిల్లా కామన్నవలసలో గల శ్రీ స్వామి రామనంద యోగజ్ఞానాశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీ గురుజీ ప్రవచించారు. జ్ఞానం పొందాలన్నా, కావాలన్నా మనస్సును స్వాధీన పరుచుకునే యోగాన్ని నిరంతరం సాధన చేయాలన్నారు. ఉదయం సద్గురు బ్రహ్మర్షిశ్రీ స్వామి రామానందుల వారి సమాధి మందిరంలోను అటు శ్రీగురు పీఠంలోనూ పూజ జరిగింది. అనంతరం బొద్దిక మండపంలో జరిగిన అద్యాత్మిక సభలో శ్రీ గురుజీ మాట్లాడుతూ యోగమనే కర్మ చేస్తేనే పరమాత్మను తెలుసుకోగలమన్నారు. కర్మ సన్యాసం కన్న, కర్మ యోగం గొప్పదని శ్రీ గురుజీ అన్నారు. ఆశ్రమంలో జరిగిన శ్రీకృష్ణ జయంతికి హైదరాబాద్, తిరుపతి, కాకినాడ, విజయవాడ, విజయనగరం, విశాఖపట్నం, సాలూరు, శ్రీకాకుళం తదితర ప్రదేశాల నుంచి శిష్యులు పాల్గొన్నారు. అన్నింటిని స్వాదీనం చేసుకోవాలంటే ప్రాణాయామ యోగ సాదనే చేయాలని శ్రీగురుజీ అన్నారు. వాసనలను నశింప చేసేది ప్రాణాయామం అని అన్నారు. ఇదే భగవాన్ శ్రీకృష్ణ పరమ్మాత చెప్పారని... దానినే భగవద్గీతలో పొందుపరిచరాని శ్రీస్వామి అంతర్ముకానంద అన్నారు.

# రామతీర్థంలో పలు అంశాలకు వేలం పాట నిర్వహణ




నెల్లిమర్ల, ఆగస్టు 27 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో పలు అంశాలకు సంబంధించి మంగళవారం దేవస్తానం అధికారులు వేలం పాట నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులు తెచ్చుకున్న వాహనాల భద్రత కాంట్రాక్ట్‌ను నెల్లిమర్ల మండలం కోరాడ పేట గ్రామానికి చెందిన గేదెల తవుడు 4లక్షల 70 వేల రూపాయిలకు ఖరారు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అన్నప్రసాదాల అవసరమయ్యే కిరాణా సరుకులు సరఫరాకు శ్రీకాకుళానికి చెందిన గురు రాఘవేంద్ర అండ్ కో, శ్రీవెంకటేశ్వర ట్రేడర్స్ దుకాణాల యజమానులకు ఖరారుచేసినట్లు తెలిపారు కొబ్బరిముక్కలు, తలనీలాలు, కూరగాయల సరఫరా లకు సంబంధించి పాటదారులు ఎవరూ రానందున వాటి వేలం పాట వాయిదా వేసినట్లు ఇఓ వై.శ్రీనివాసరావు తెలిపారు. ఈ వేలం పాటకు పర్యవేక్షణ అధికారిగా బొబ్బిలి వేణుగోపాలస్వామి కార్యనిర్వహణాధికారి ఎం.ప్రసాదరావు వ్యవహరించారు.

# మంత్రి మారినా.. మారని సమస్యలు : గొంప ప్రకాష్

సాలూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త : సాలూరు పట్టణ ప్రజలు టీడీపీ కూటమి ప్రభుత్వంలో అయినా తమ సమస్యలు తీరుతాయని ఎమ్మెల్యేగా సంధ్యారాణిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే గత ప్రభుత్వ ఎమ్మెల్యే వైకిరే వహిస్తున్నా రని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశ రావు విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న 29వార్డుల్లో 32 పైగా పబ్లిక్ టాయిలెట్స్ ఉన్నాయని అందులో 12 వరకు పాడైపోయావన్నారు. వీటిని బాగు చేసి వాడుకలో తేవాలని మంత్రి సంధ్యారాణి మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. ఇంతవరకు వీటిపై పట్టించుకునే నాదుడేలేకపోవడంతో వార్డు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, కనీసం నీటి సదుపాయం లేకపోవడంతో సామాజిక మరుగుదొడ్లు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయని విమర్శించారు. ఇప్పటికైనా మంత్రి సంధ్యారాణి ఈ సమస్యపై దృష్టిపెట్టి వార్డులో ఉన్న ప్రజలు సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆదివాసీ వికాస వర్షిత్ అధ్యక్షుడు తౌడయ్య పాల్గొన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మతల్లి వార్షికోత్సవం



లక్కవరపుకోట, ఆగస్టు 27 ప్రభాతవార్త : మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలోని సంగం వీధి సమీపంలో గల శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి మొదటి వార్షికోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు అక్కా జోష్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి హోమము ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి పసుపుకుంకుమలు సమర్పించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గుడి నిర్మాణ దాత విశ్వనాథు వెంకటరావు శ్రీనాదు, పెదబాబు, పి.కొండలరావు, ఎం. శ్రీనివాసరావు కోదండ పర్యవేక్షించారు.

# 55 మద్యం సీసాలతో వ్యక్తి పట్టివేత



రామభద్రపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని దుప్పలపూడి గ్రామ సమీపంలో సీరబంద వద్ద అక్రమంగా 55 మద్యం సీసాలు తరలిస్తునన ఇట్లా మామిడిపల్లి గ్రామానికి చెందిన మాదేటి వినోద్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్.ఐ వెలమల ప్రసాద్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు మేరకు ప్రభుత్వం మద్యం షాపు నుంచి అక్రమంగా ఈ మద్యాన్ని తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తమ సిబ్బందితో నిఘా వేసి పట్టుకున్నామన్నారు. మత్తుపదార్థాలు మాదక ద్రవ్యాల రవాణా మద్యం గొలుసు దుకాణాల నిర్వహణ చట్ట వ్యతిరేకమని ఇటువంటి పనులు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ మద్యం తరలింపులో పట్టుబడిన వినోద్‌కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# పాఠశాలకు హాజరుకాని ఉపాధ్యాయుడుపై చర్యలు తీసుకోవాలి



వేపాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త : గిరిజన గ్రామంలోని పాఠశాలకు హాజరు కాని ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు. వేపాడ మండలంలోని కరకవలస పంచాయతీ శివారు మారిక గిరిజన గ్రామంలో విద్యను బతికించాలని కోరుతూ మండల విద్యాశాఖాధికారి జి.జగదీశ్వరరావుకు మారిక గిరిజనులు వినతి పత్రం సమర్పించారు. గిరి శిఖరంపై గల మారిక గిరిజన గ్రామాన్ని మంగళవారం ఎంఈవోతో పాటు సీపీఎం జిల్లా నాయకులు చల్లా జగన్ సందర్శించి గిరిజనులకు అందుతున్న గుణాత్మక విద్య, పాఠశాలకు వస్తున్న ఉపాధ్యాయులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మారిక గ్రామస్తులు ఎంఈవోతో మాట్లాడుతూ ఈ పాఠశాలలో 23 మంది విద్యార్థులు చదువుతుండగా, ఇద్దరు ఉపాధ్యాయులు పని చేస్తున్నప్పటికీ కె.రమేష్ అనే ఉపాధ్యాయుడు మాత్రమే స్కూల్‌కు వస్తుండగా రెండవ ఉపాధ్యాయుడు సక్రమంగా విదులకు హాజరు కాకపోవడంతో విద్య కుంటుపడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే సిపిఎం నాయకులు చల్లా జగన్ మాట్లాడుతూ పాఠశాలకు సక్రమంగా హాజరు కాని హెచ్.ఎం ఎస్.వి శ్రీకాంత్‌పై చర్యలు తీసుకుని బడికి సక్రమంగా హాజరయ్యేలా చూడాలని కోరారు.

# రైతు భరోసా కేంద్రానికి మోక్ష మెప్పుడో..?



శృంగవరపుకోట, ఆగస్టు 27 ప్రభాతవార్త : మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ అమ్మపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రం ప్రారంభానికి మోక్షమెప్పుడు కలుగుతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. రైతు భరోసా కేంద్ర నిర్మాణం చేపట్టి సుమారు రెండేళ్ళుకు పైగా అవుతుంది అయినా ఇప్పటికి ప్రారంభానికి నోచుకోలేదు. గత వైసిపి ప్రభుత్వంలోనే రైతుభరోసా కేంద్రంను పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టారు. అయితే అప్పట్లో వైసిపిలో వర్గ బేదాలు రాజకీయ అనిశ్చిత పరిస్థితులు ఏర్పడటం వల్ల రైతుభరోసా కేంద్రం ప్రారంభానికి చుక్కెదురైందని అందువల్ల అప్పట్లో ప్రారంభానికి నోచుకోలేదని సమాచారం. మరి ఇప్పటికైనా కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం ప్రారంభానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# స్వార్థం లేని సేవలకు మధర్ థెరిసా అవార్డు



బొబ్బిలి, ఆగస్టు27, ప్రభాతవార్త : గత 25ఏళ్ళగా నిరుపేదలు అనాదులు, ఉపాధి లేనివారు బీద మహిళకుతన తనదైనశైలిలో ఉపాధ్యాయుడు జేసిరాజు మాస్టర్ సేవలు ఈప్రాంతానికి తెలియనివికావు, నిరంతరం ప్రజల కష్టాసుఖాలలో కష్టమో రాజా అంటే నేనున్నాని వెంటనే అభయ హస్తాలు అందేంచే దాతృత్వం కలిగిన మహోన్నత వ్యక్తి జేసిరాజు కారుణ్య ఫౌండేషన చైర్మన్, రోటరీ డిస్ట్రిక్ట్ చైర్మన్‌గా తన సేవలు సుపరిచితమే. విజయడవాడకు చెందిన ప్రముఖసాహిత్య, సాసంస్కృతిక, సేవా సంస్థ ఎక్సరే ఆద్వర్యంలో మధర్‌తేరిసా జయంతి వేడుకులలో బాగంగా 15మంది ప్రముఖలకు మదర్ థెరిస్సా సేవా పురస్కారాలు అందజేసారు. వీటిలో మన జేసిరాజుమాస్టర్‌కు అందజేయడం విశేషం. ఈఆవార్డు మాజీ మంత్రివర్యులు నన్నపనేని రాజకుమారి, మాజీ జిల్లాపరిషత్‌చైర్మన్ గద్దెఅనురాధ, డిప్యూటీ కలెక్టర్ కె.కృష్ణవేణి, కొల్లూరు చంద్రశేఖర్ చేతులు మీదుగా విజయవాడ హనుమంతు రాయ గ్రందాలయంలో గోల్డుమెడల్‌తో ఘణంగా సన్మానించారు.

# విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : సిఐ



రామభద్రపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త : విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని బొబ్బిలి రూరల్ సి.ఐ నారాయణరావు సూచించారు. స్థానిక కస్తూరిబా గాందీ విద్యాలయంలో ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు భద్రత, సామాజిక స్పృహపై అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా భద్రతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ అనేక రక్షణ చట్టాలు అమలు చేస్తోందన్నారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువుతున్న దృష్ట్యా మొబైల్ ఫోన్ వినియోగంలోకి కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రహదారి భద్రత ప్రమాణాలు పాటించాలని, కళాశాలల్లో బస్సులలో ప్రయాణించే సమయాల్లో ఈవ్ టిజింగ్ ర్యాగింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు ఎదురైతే దిశా యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ముఖ్యంగా విద్యాలయాల్లో మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో కేజీబీవి ప్రిన్సిపాల్ మీసాల దీప, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి స్వర్గీయ కుప్పానాయుడు



గజపతినగరం, ఆగస్టు 27 ప్రభాతవార్త : వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆర్.కుప్పానాయుడు 13వ వర్ధంతి కార్యక్రమం పురిటపెంట గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు సారికి బంగారునాయుడు మాట్లాడుతూ కుప్పానాయుడు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాన్ని వదులకుని పేదలకు సేవ చేయాలని ప్రజలను చైతన్య పరిచి వారి హక్కుల కోసం నిలబడాలని నిర్ణయించుకున్నారని అన్నారు. పేదలు-నక్సలిజం అంశంపై పిహెచ్‌డి చేసి గజపతినగరం ప్రాంతంలో పేదల అభ్యున్నతికి కృషి చేశారని వివరించారు. పురిటిపెంటతో ఆయనకు ఎంతో అనుబంధం ఉందని అన్నారు. రాత్రి పూట బడి పెట్టి కమ్యూనిస్టు మాస్టర్‌గా పేరు గాంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి వి.లక్ష్మి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు హరికృష్ణ, వేణి, రాము, అప్పలరాము తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలపై లైంగిక దాడులు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి



బొబ్బిలి, ఆగస్టు 27 ప్రభాతవార్త : స్త్రీలకు లైంగికదాడులు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి డిఎస్పీ పి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్దులు, ఉపాధ్యాయులతో ఇటీవల తరుచుగా స్త్రీలపై జరుగుతున్న లైంగిక దాడులపై విద్యార్ధులకు అవాగాన కల్పించారు. అలాంటి పరిస్థితి వస్తే తీసుకొవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి అర్బన్ సిఐ కటకం సతీస్‌కుమార్ పాటశాల ఉపాద్యాయునులు పాల్గొన్నారు.

# చీపురుపల్లిలో ఘనంగా కృష్ణామి వేడుకలు



చీపురుపల్లి, ఆగస్టు 27 ప్రభాతవార్త : చీపురుపల్లిలోని బ్రహ్మకుమారిస్ సేవా కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు నిర్వహించిన బెస్ట్ కృష్ణ, బెస్ట్ రాధ పోటీల్లో బాలబాలికలు 70 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జూనియర్, సీనియర్స్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో ప్రధమ, ద్వితియ, తృతీయ స్థానాలు సాదించిన బాలబాలికలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఆద్యాత్మిక రహస్యాన్ని సేవా కేంద్రం ఇన్‌చార్జి సోదరి బి.కె.శాంతి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ పి.రామారావు, చుట్టుపక్కల గ్రామానికి చెందిన బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# ప్రజలకు ఆరోగ్యభద్రత కల్పించండి

### - సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు తక్షణ చర్యలు
### - జిల్లా పరిషత్ జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు





విజయనగరం, ఆగస్టు 27 ప్రభాతవార్త ప్రతినిధి : సీజనల్ వ్యాధులు అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని భద్రత కల్పించాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తక్షణమే అన్ని రకాల చర్యలను తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్థాయి సంఘ సమావేశాలు జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరగాయి. 1,2,4,7 స్థాయి సంఘ సమావేశాలు జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు అధ్యక్షతన మూడవ స్థాయి సంఘ సమావేవం వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు అధ్యక్షతన, ఐదో స్థాఇ సంఘ సమావేశం ఆ సంఘ చైర్‌పర్సన్ శాంతికుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల్లోని శాఖలకు సంబందించిన అంశాలపై చర్చించారు. సీజనల్ వ్ధాఉలను దృష్టిలో పెట్టుకుని ముందుగా వైద్య ఆరోగ్యశాఖపై చర్చ జరిగింది. మలేరియా, డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు రెండు జిల్లాల్లో విపరీతంగా ఉన్నాయని ప్రతి ఇంటిలో జ్వర పీడితులు ఉన్నారని చైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండల బట్ల భద్ర గ్రామంలో ఇటీవల తల్లికూతుళ్లు మరణించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇది చాలా దారుణమైన సంఘటన అని, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఇటీవల జిల్లాలో స్వైన్‌ఫ్లూ కేసు కూడా నమోదైందని వైద్యఆరోగ్యశాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. పిహెచ్‌సిలకు వెళితే ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని ఇది సరైన పద్దతి కాదన్నారు. రెండు జిల్లాల వైద్యారోగ్యశాఖాధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలకు భరోసానివ్వాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడుతూ సీజనల్ వ్ధాఉలు విజృంభించకముందే, వాటిని అరికట్టేందుకు ముందుగానే చర్యలను తీసుకుంటే బాగుండేదన్నారు. ప్రభుత్వ శాఖల మద్య సమన్వయం కరువైందని చెప్పారు. వ్యాధుల విజృంభనకు కారణాలను ఇతర శాఖలపైకి పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆసుపత్రుల్లో ఒక పడకపై ఇద్దరు రోగులను ఉంచే పరిస్థితి నెలకొంటుందని ప్రశ్నించారు. వసతి చాలకపోతే తమ దృష్టికి తీసుకొస్తే ప్రత్యామ్నాయం చూపేవారమని చెప్పారు. ఈ సమావేశంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబు, జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, జడ్పీ సిఈఓ శ్రీధర్‌రాజు, డిప్యూటీ సిఈఓ రాజకుమార్, రెండు జిల్లాల జడ్పీటీసీ సభ్యులు, కమిటీ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి



దత్తిరాజేరు, ఆగస్టు 27 ప్రభాతవార్త : 18 సంవత్సరాలుఎ నిండిన వారందరికీ ఓటు హక్కును కల్పించాలని నియోజకవర్గ ఓటర్లు నమోదు అధికారి ప్రమీలా గాందీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్‌ఒలు సమావేశం మంగళవారం చేపట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు 2025 సంవత్సరానికి సంబందించిన ఓటరు లిస్టు తయారీపై ఇంటింటిస ర్వే నిర్వహించి ఇంటింటి సర్వేపై అవగాహన కల్పించారు. కొత్త ఓటరు లిస్టును ఎన్నికల సంఘం ప్రతి సంవత్సరం విడుదల చేస్తుందని కాబట్టి 25జనవరి 6న విడుదల చేసిన ఓటరు లిస్టుకి సంబందించి ఎలా సిద్దం కావాలో వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.విజయబాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ గౌరీశంకర్, రీ సర్వే డిటి రత్నకుమారి, ఏఎస్ఒ జగన్నాథం పాల్గొన్నారు.


# ఆశయాలను ఆచరించడమే నిజమైన నివాళి

మెంటాడ, ఆగస్టు 27 ప్రభాతవార్త : నిరుపేదలు, దళిత, గిరిజనులు కార్మికులు సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిన ఆదర్శ ప్రాయుడు కమ్యూనిస్టు మాస్టర్ కామ్రేడ్ డాక్టర ఆర్.కుప్పానాయుడు 13వ వర్థంతి సందర్భంగా కార్మికులు చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం మెంటాడ ఎగువవీధి రచ్చబండ వద్ద జిల్లా కౌలు రైతులు సంఘం కార్యదర్శి రాకోటి రాములు ఆధ్వర్యంలో మండల స్థాయి మహాసభ నిర్వహించార. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి గొర్లె శ్రీనివాసరావు మాట్లాడుతూ పీడిత ప్రజల సమస్యలపై పోరాటం చేసిన నేత కుప్పానాయుడుపై వివరించారు. ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగ అవకాశాలు వచ్చిన విడనాడి నిరుపేద, గిరిజన దళితుల మద్య ఉంటూ వారి సమస్యలపై గుర్తించి వాటి పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసి దళిత గిరిజన ప్రాంతాల్లో జీవనం సాగించిన కామ్రేడ్ డాక్టర్ ఆర్.కుప్పానాయుడు చేసిన సేవలు ఆయన కొనియాడారు. ఈ కార్యరకమంలో వ్యవసాయ కార్మిక సంగం మండల కార్యదర్శి మంగళగిరి అప్పలనర్సయ్య, గిరిజన సంగ: మంల కార్యదర్శి తామరాపలి సోములు, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిమర్లలో వ్యక్తి ఆత్మహత్య

నెల్లిమర్ల, ఆగస్టు 27 ప్రభాతవార్త : నగర పంచాయితీలోని తామస్‌పేటకు చెందిన అంతరపల్లి శంకరరావు (30) మంగళవారం ఉదయం తన ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్యభర్తల మధ్య ఇటీవల జరుగుతున్న గొడవలు, మనస్పర్ధల కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని తండ్రి సోమరాజు నెల్లిమర్ల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నెల్లిమర్ల ఎస్ఐ డి.రామగణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

# ఎల్.కోట పట్టాలమ్మ తల్లికి గాజులతో ప్రత్యేక అలంకరణ



లక్కవరపుకోట, ఆగస్టు 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గల శ్రీపట్టాలమ్మ ఆలయంలో మంగళవారం జరిగిన ప్రత్యేక పూజలలో భాగంగా అమ్మవారికి గ్రామంలోని మహిళలు గాజులు సమర్పించి గాజుల దండలతో ప్రత్యేకంగా అలంకరించి పసుపు కుంకుమలు సమర్పించి వేద పండితులు అక్కా జోష్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గాజులు సమర్పిస్తే అమ్మవారి మహిళలకు ఇచ్చే ఫలితాలు పసుపుకుంకుమలు సమర్పిస్తే కలిగే ఫలితాలను అమ్మవారి లీలలను శ్రీహరిశర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 4న మహా ర్యాలీ

గరివిడి, ఆగస్టు 27 ప్రభాతవార్త : ఎస్.సి వర్గీకరణ రాష్ట్రాలు జరుపుకోవచ్చని సుప్రీంకోర్టు తీర్పుకి నిరసనగా వచ్చే నెల 4న గరివిడిలో ఎస్.సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మహార్యాలీ చేపడుతుందని సమితి సభ్యుడు వెల్లడించారు. మంగళవారం గరివిడిలో సభ్యులు సమావేశమై ర్యాలీ తీర్మానం చేశారు. సెప్టెంబర్ 3 ర్యాలీకి సంబందించిన కరపత్రాన్ని సమితి సభ్యులు ఆవిష్కరించారు. పార్టీలు పక్కన పెట్టి ఏకతాటిపైకి అంతా కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. ర్యాలీ అనంతరం తహశీల్దార్‌కి వినతి పత్రాన్ని అందివ్వనున్నామన్నారు.

# అంబులెన్స్ సేవలకు ఆక్సిజన్ సిలిండర్లు అందజేత



పాతపట్నం, ఆగస్టు 27 ప్రభాతవార్త : పాతపట్నం శివారు ప్రాంతం కావడం అనారోగ్యం పాలై అత్యవసర సమయాల్లో వైద్యం కొరకు పక్కనే ఉన్న ఒడిశా పర్లాకిమిడిపై ఆధారపడుతున్నారు. పర్లాకిమిడి, పాతపట్నం ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తులు అంబులెన్స సేవలు అవసరాలు బట్టి డిమాండ్ ఉన్న నేపథ్యంలో పాతపట్నం టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్ సామాజిక సాంఘిక సేవా కార్యక్రమంలో భాగంగా అనారోగ్యంతో ఉన్న వారికి ఆదుకోవాలని దృక్పదంతో ఉచిత అంబులెన్స్ సేవలు ఇటీవల ప్రారంభించారు.

# ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



- అక్రమాలు రుజువైతే చర్యలు

ఆముదాలవలస,ఆగస్టు 27 ప్రభాతవార్త : కొత్తవలస ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ అనేక అక్రమాలకు పాల్పడడంతో పాటు తప్పుడు విద్యార్హతల ధృవీకరణ అందించి ప్రభుత్వాన్ని మోసం చేసి విధులు నిర్వహిస్తున్నారని స్థానిక గ్రామస్తులతో పాటు కూటికుప్పల సురేష్ కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును దర్యాప్తు నిర్వహించాలని డ్వామా పీడీకి అందించడంతో మంగళవారం గ్రామస్తులు వేతనదారులు ఫిర్యాదుదారు సమక్షంలో విచారణ అధికారి ఏపీడీ లోకేష్ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఎపిఓ లక్ష్మి నరసమ్మ గ్రామ కార్యదర్శి పి.రాము ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదులో ఉన్న అంశాలను ఫిర్యాదుదారులను అడిగి తెలుసుకున్నారు. వారిచ్చే వివరాలను రికార్డ్ చేశారు. విచారణ ఎదుర్కొంటున్న బొడ్డేపల్లి వెంకటరమణ సమక్షంలో అధికారులు గ్రామస్తులను వేతనదారులను వివరాలు అడిగి వారి పేర్లతో నమోదు చేశారు. ఇటీవల కాలంలో తప్పుడు మస్టర్లు వేసి ఉపాధి నిధులను దోచుకున్నారని ఆరోపించారు. జాబు కార్డులను వారికి నచ్చిన వారికి ఇస్తూ మిగిలిన వారికి అందించలేదని కొంత మంది విచారణ అధికారుల ముందు వివరించారు. జాబుకార్డు అడిగితే దిక్కున్న చోట చెప్పుకోవాలని పరుష పదజాలలతో దూషించేవాడని విచారణ అధికారుల ముందు వివరించారు. అలాగే తప్పుడు ధృవీకరణపత్రంతో విధులు నిర్వహిస్తున్నాడని ఆరోపించారు. పనులు చేయకుండానే కొంత మంది ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయని పని చేసిన వారి ఖాతాల్లో కనీసం సగం డబ్బులు కూడా పడటం లేదని వేతనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనదారుల శ్రమను ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడమే కాకుండా తప్పుడు పత్రాలతో ప్రభుత్వాన్ని మోసగిస్తున్నారని వివరించారు. ముఖ్యంగా పనికి తగిన వేతనం అందడం లేదని మా శ్రమను సైతం దోచుకుంటున్నారని వారు నిలదీశారు. ప్రభుత్వ ధనాన్ని దోచుకోవడంతో పాటు ఉపాధి కూలీల శ్రమను దోచుకుని ఫీల్డ్ అసిస్టెంట్ లబ్ధి పొందారని విచారణ అధికారుల ముందు వివరించారు. ఆధ్యంతం గ్రామస్తులు ఫిర్యాదుదారుల మధ్య వివాదం నెలకొన్నప్పటికీ పోలీసులు వారిని వారించారు. ఒక దశలో ఇరు వర్గాల మధ్య వాదోపవాదాలు తారాస్థాయికి చేరాయి. పోలీసులు కలుగజేసుకుని సమస్యల సాధ్యమని ఎలా చేశారు. ఈ విషయమై విచారణ అధికారి ఉపాధిహామీ ఏపీడీ లోకేష్‌ను వివరణ కోరగా ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు వారీగా ఫిర్యాదుదారులతో వాంగ్మూలం తీసుకున్నామని సర్టిఫికేట్ విషయమై ఒరిజినల్స్‌ని తీసుకు రావాలని ఆదేశాలు ఇచ్చామని, తెచ్చిన తర్వాత సర్టిఫికేట్ పరిశీలించి నిర్ధారణ చేసి ఆరోపణ రుజువైతే తగు చర్యలు తీసుకుంటామని ఏపీడీ స్పష్టం చేశారు.

# ఆరోగ్యవంతమైన జీవనం ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యం



వీరఘట్టం, ఆగస్టు 27 ప్రభాతవార్త : ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగాలంటే అది ప్రకృతి వ్యవసాయంతోనే సాధ్యపడుతుందని సీతంపేటకు చెందిన సైంటిస్ట్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ శాఖ ఎడిఎ కె.రత్నకుమారిలు అన్నారు. మంగళవారం మండలంలోని గిరిజన గ్రామమైన కుంబిడి ఇచ్ఛాపురంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. రసాయన ఎరువులు వాడటం వల్ల వాటి వల్ల వచ్చే నష్టాలను రైతులకు వివరిస్తూ, సేంద్రీయ ఎరువులు ద్వారా వచ్చే లాభాలను వాటి వలన జరిగే ఆరోగ్యకర విషయాలను రైతులకు వివరించారు. అలాగే వ్యవసాయంలో మెళకువలు పాటిస్తే రాబడి పెరిగి ఆర్థికంగా రైతు ఎదిగేందుకు దోహదపడుతుందని వారు అన్నారు. అత్యాధునిక పద్ధతులను అవలంభించి వ్యవసాయ రంగంలో ధీటుగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో తీసుకోవల్సిన జాగ్రత్తలపై వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిడ్డిక గౌర్నాయుడు, మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కు సౌజన్య, విహెచ్ఎ ఎపి సిఎన్ఎఫ్‌లతో పాటు మండల యాంకర్ ఎం.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలను చదివిద్దాం.. ఆడపిల్లలను రక్షిద్దాం



కంచిలి, ఆగస్టు 27 ప్రభాతవార్త : కంచిలి మండలం జాడుపూడి కెజివిబి పాఠశాలలో ఆడపిల్లలను చదివిద్దాం, ఆడపిల్లలను రక్షిద్దాం అనే అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పాల్గొన్నారు. ఆయనతో పాటు శ్రీకాకుళం నుంచి ఎఎస్పై రేణుకదేవి, కెజివిబి ప్రిన్సిపాల్ రజనికుమారి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో 4 లక్షల ఉచిత గాలికుంటు నివారణ టీకాలు

## జిల్లా పశు సంవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ వి.జయరాజు



కోటబొమ్మాళి, ఆగస్టు 27 ప్రభాతవార్త : జిల్లాలో 4లక్షల టీకాలకు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 1,19,246 ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ వేయడం జరిగిందని, కోటబొమ్మాళి మండలంలో 20800 టీకాలకు గాను 5115 డోసులు అయ్యాయని జిల్లా పశుసంవర్ధక సంయుక్త సంచాలకులు డాక్టర్ వి.జయరాజు తెలిపారు. మంగళవారం రామయ్యపేట, చౌదరికొత్తూరు, మెండపేట, పొన్నానపేట, పాకివలస, కోటబొమ్మాళి గ్రామాల్లో 593 పశువులకు వేయడం జరిగిందన్నారు. కోటబొమ్మాళి సహాయ సంచాలకులు డాక్టర్ మందా లోకనాథం, కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్, తిలారు పశువైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞ చైతన్యల ఆధ్వర్యంలో ఉచితంగా టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, పశుసంవర్ధక సహాయకులు పద్మ, ధర్మారావు, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



కాశీబుగ్గ, ఆగస్టు 27 ప్రభాతవార్త : సెప్టెంబర్ 14వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని కేసుల నుంచి ఉపశమనం పొందాలని పలాస ఇన్‌చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్ ప్రసన్నలత తెలియజేశారు. మంగళవారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బార్ అసోసియేషన్ ప్రతినిధులు పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రసన్నలత మాట్లాడుతూ 14వ తేదీన జరగబోయే జాతీయ లోక్‌అదాలత్ కొరకు తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ప్రతి గ్రామంలో ప్రకటన చేయాలని ప్రతి గ్రామంలో ప్రజలందరికీ విషయం తెలిసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదే విధంగా పోలీస్‌లు కక్షిదారులకు నోటీసులు పంపించి వారందరు రాజీకి వచ్చిన యెడల వెంటనే కేసుల నుంచి శాశ్వతంగా ఉపశమనం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.విశ్వేశ్వరరావు, సెక్రటరీ పిండి వెంకటరావు, జాయింట్ సెక్రటరీ జిఎంఎస్ అనిల్ రాజు, వైస్ ప్రెసిడెంట్ ఘని, కోశాధికారి రవి, న్యాయవాదులు జి.ప్రభాకర్, పిఎల్.నారాయణ, కాళిదాసు, సుధారాణి, ఉషారాణి, చిట్టిబాబు, కోర్టు కానిస్టేబుల్ నారాయణ, శ్రీను, భద్రం, ఎంపీడీఓ రమేష్‌నాయుడు, పలాస, వజ్రపుకొత్తూరు తహశీల్దార్లు ఈశ్వరమ్మ, సత్యం, ఆర్ఐ నిరంజన్‌రావు, డీటీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నిర్మూలనపై విస్తృత ప్రచారం కల్పించాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త : ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై విస్తృత ప్రచారం కల్పించాలని పురుషోత్తపురం అర్బన్ పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ బి.శ్రీకన్య అన్నారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మీకు తెలుసా కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం హెల్త్ ఎడ్యుకేటర్ వై.రవికుమార్, సిహెచ్ కేశవరావు, కుమారి, శాంతకుమారి, ఎర్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వీఐ నెట్వర్క్ సామర్థ్యం పెంపుదల

టెక్కలి, ఆగస్టు 27, ప్రభాత వార్త : దిగ్గజ టెలికం టెలికాంకంపెనీ అయిన వి (వీఐ)ఆంధ్రప్రదేశ్‌లోని తమ నెట్‌వర్క్ సామర్థ్యాన్ని అప్‌గ్రేడ్ చేసినట్లు వెల్లడించింది. రాష్ట్రంలోని 1,000 పైచిలుకు సైట్లలో ఎల్టిఈ 2500 ఎంహెచ్ జెడ్ బ్యాండ్‌లో స్పెక్ట్రంను 10 ఎంహెచ్ జెడ్ నుంచి 20 ఎంహెచ్ జెడ్‌కి వి (వీఐ) అప్‌గ్రేడ్ చేసింది. తద్వారా ఈ లేయర్‌లో నెట్‌వర్క్ సామర్థ్యాన్ని రెట్టింపునకు పెంచుకుంది. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, చిలకలూరిపేట, విజయనగరం, మదనపల్లె, మంగళగిరి, నంద్యాల, శ్రీకాకుళం, గుంటూరు, హిందూపూర్, కడప, విశాఖపట్నం, విజయవాడ, నరసరావుపేట, ప్రొద్దుటూరు, తాడిపత్రి తదితర నగరాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ అప్‌గ్రేడ్‌తో వీ గిగానెట్ నెట్‌వర్క్‌పై కస్టమర్లు మరింత వేగవంతమైన డేటా స్పీడ్‌ను అనుభూతి చెందగలరు. నెట్‌వర్క్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అప్‌గ్రేడ్ చేయడంద్వారా, తమ వినియోగదారులకు మెరుగైన మెరుగైన వేగాన్నిఅందించివారివిశ్వసనీయతనుపెంపొందించాలన్నవి (వీఐ)విస్తృత వ్యూహానికి అనుగుణంగా ఈ స్పెక్ట్రం అప్‌గ్రేడ్ చేపట్టబడింది.

# ఎం.మరువాడకు ఆర్టీసీ పునరుద్ధరించండి

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు వినతి



సంతబొమ్మాళి, ఆగస్టు 27 ప్రభాతవార్త : మండలంలో మత్స్యకార గ్రామమైన ఎం.మరువాడ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం లేనందున అనేక ఇబ్బందులు ప్రజలు పడుతున్నారని, ఎం.మరువాడ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని రాష్ట్ర మత్స్య, వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు గ్రామ సర్పంచ్ ప్రతినిధి జిల్లా టీడీపీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సూరాడ దాసురాజు కోరారు. కోటబొమ్మాళి క్యాంపు కార్యాలయంలో మంత్రికి దాసురాజుతో పాటు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. ఈ గ్రామం నుంచి టెక్కలి, నరసన్నపేట, శ్రీకాకుళం పట్టణ ప్రాంతాలకు ఇక్కడ నుంచి మత్స్యకార మహిళలు చేపల వ్యాపారం నిమిత్తం వెళ్తుంటారని బస్సు సౌకర్యం లేనందున వారు పడుతున్న బాధలు వర్ణణాతీతమని వినతిపత్రంలో పేర్కొన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు బస్సు సౌకర్యం లేనందున ప్రైవేటు వాహనాలపై రాకపోకలు చేయడం వల్ల సకాలంలో పాఠశాలలకు, కాలేజీలకు చేరుకోలేకపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గతంలో ఇక్కడ నుంచి బస్సులు రాకపోకలు ఉండేవని, ఇప్పుడు బస్సులు లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని ఆయనకు కోరారు. దీనిపైన మంత్రి అచ్చెన్నాయుడు స్పందిస్తూ ఆర్టీసీ బస్సు పునరుద్ధరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



ఇచ్ఛాపురం, ఆగస్టు 27 ప్రభాతవార్త : స్థానిక గిలాయివీధి జంక్షన్‌లో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. గిలాయివీధి, డబ్బురివీధి, సిందిరివీధి, ఉప్పలవీధి జంక్షన్‌లో విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. వైభవంగా జలయాత్ర జరిగింది. కొర్రాయి ధర్మరాజు, హైమా దంపతులు విగ్రహ ప్రతిష్ట చేపట్టారు. తెన్నేటి తేజేశ్వరశర్మ ఆధ్వర్యంలో హరమోహనశర్మ, చంద్రభాను శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# తగాదా స్థలాన్ని పరిశీలించిన టెక్కలి సబ్ కలెక్టర్



కొత్తూరు, ఆగస్టు 27 ప్రభాతవార్త : కొత్తూరు మండలం ఆకుల తంపర గ్రామంలో గత కొంత కాలంగా ఏర్పడిన త్రాగునీరు బోర్ స్థల తగాదా సమస్యపై ఎట్టకేలకు టెక్కలి సబ్‌కలెక్టర్ సుదర్శన దొర మంగళవారం పరిశీలించారు. వివాద స్థల విషయమై సబ్ కలెక్టర్ సుదర్శనదొర మండల సర్వేయర్‌కు పలు సూచనలు చేశారు. సెప్టెంబర్ నెల మొదటి వారం ఆకులతంపరలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారిస్తామని టెక్కలి సబ్ కలెక్టర్ తెలియజేశారు. ఆకులతంపర సమస్య పరిశీలనలో టెక్కలి సబ్ కలెక్టర్ వెంట డీటీ సత్యనారాయణ, మండల పరిషత్ ఈఓపిఆర్‌డి బివిఆర్ ప్రసాదరావు, మండల సర్వేయర్ ఆకుల తంపర సర్పంచ్ నాగళ్ల అప్పన్న, విఆర్వో గ్రామ సర్వేయర్ తదితరులు ఉన్నారు.

# నలుగురు బెల్ట్‌షాపుల నిర్వాహకులు అరెస్టు



కాశీబుగ్గ, ఆగస్టు 27 ప్రభాతవార్త : పలాస సెబ్ స్టేషన్ సీఐ ఎంఆర్‌వి అప్పారావు ఆధ్వర్యంలో వారి యొక్క సిబ్బందితో కలిసి మంగళవారం పలాస మండలం బ్రాహ్మణతర్లా గ్రామంలో గొలుసు దుకాణాలపై నిర్వహించిన ఆకస్మిక దాడులలో అదే గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కొట్ని శ్రీరామ్మూర్తి, కర్ని జగన్, మొదలవలస షన్ముఖరావు, పఠాన్ సావిత్రిలను అరెస్ట్ చేసి వారి నుండి మొత్తం 180 ఎంఎల్ పరిమాణం గల 31 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి 35(3) బిఎన్‌ఎస్ఎస్ ప్రకారం నోటీసులను జారీ చేసి స్టేషన్ బెయిల్‌పై విడుదల చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై పి.వి.గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# గురుగుబెల్లికి అబ్దుల్ సేవారత్న అవార్డు



ఆముదాలవలస, ఆగస్టు 27 ప్రభాతవార్త : చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ గురుగుబెల్లి రామ్మోహన్‌రావుకు ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ సేవారత్న అవార్డును పబ్లిక్ లైబ్రరీ విశాఖపట్నంలో సోమవారం సాయంత్రం అందించారు. డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్శిటీ యూఎస్ఏ, ఇండియా ఆధ్వర్యంలో అవార్డులను ప్రధానం చేశారు. యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆమోస్ జేమ్స్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ వైఎస్ చిన్నారావు, న్యూమా సీసీ డైరెక్టర్ గుప్తా, చీఫ్ గెస్ట్ డాక్టర్ జి.దామోదరరావులు అవార్డు ప్రధానం చేసి రామ్మోహన్‌రావును సత్కరించారు. వృత్తిలో ఉత్తమ సేవ ప్రతిభను అందించిన వారికి డే స్ప్రింగ్ యూనివర్శిటీ అవార్డులను ప్రధానం చేస్తోంది. రామ్మోహన్‌రావు మండలంలోని చీమలవలస గ్రామం. వృత్తి రీత్యా పలాస ఏపీఎస్ ఆర్టీసీలో సెక్యూరిటీ విభాగంలో పని చేస్తున్నారు. ఈయనకు ఇటీవలే డాక్టరేట్, అబ్దుల్ కలాం జాతీయ సేవా అవార్డుతో పాటు ఇటీవల జరిగిన ఆర్టీసీ సంస్థ నిర్వహించిన ఆటల పోటీల్లో జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపికయ్యారు. ఈయన ప్రతిభకు ఆర్టీసీ అధికారులు, సన్నిహితులు అభినందనలు తెలిపారు.

# పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

పాతపట్నం, ఆగస్టు 27 ప్రభాతవార్త : కొత్త ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిఎస్సీ-2022 హిందీ పండిట్ల పెన్షన్ సాధన సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూపాన తవిటిరెడ్డి, నవగాన రత్నకుమార్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ స్కీం ప్రవేశానికి ప్రకటన జారీ చేసిందన్నారు. ఈ పథకం ద్వారా 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 50 శాతం పెన్షన్‌తో పాటు గ్రాడ్యూటీ, డీఆర్ కూడా ఇస్తామని ప్రకటించారన్నారు. ఉద్యోగులు మాత్రం పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)లో ఉన్న ప్రయోజనాలను మాత్రమే కోరుకుంటున్నారని వారు పేర్కొన్నారు.

# రాజాం ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహంలో మెరుగైన వసతులు







రాజాం, ఆగస్టు 27, ప్రభాతవార్త : రాజాం ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలికలు వసతి గృహంలో విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి దేవి తెలిపారు. గతంలో ఈ వసతి గృహంలో చదువు కునే విద్యార్థులు సంఖ్య తక్కువగా నమోదయ్యేది. ప్రస్తుతం వసతి గృహంలో మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ఈ వసతి గృహంలో ఇంటర్మీడియట్, డిగ్రీ, పారామెడికల్, ఇంజనీరింగ్ తదితరి ప్రొఫెషనల్ కోర్సులు చదువుకుంటున్న విద్యార్థులు అధిక సంఖ్యలో చేరుతున్నారు. ఈ వసతి గృహంలో మరుగుదొడ్లు నుండి, మొదలుకొని వాష్ రూములు, పడక గదులు వంట గదిలు సక్రమమైన పద్ధతులు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. హాస్టల్లో దోమల నివారణకు ప్రతి వారానికి ఒకసారి ఫాగింగ్ చేస్తున్నామని తెలిపారు. అలాగే త్రాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు చబడుతున్నామని తెలిపారు. అలాగే విద్యార్థులకు ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా చూస్తున్నామని స్థానిక వార్డెన్ నాగలక్ష్మి దేవి తెలిపారు. ఈ విషయంపై సాంఘిక సంక్షేమ వసతి గృహాల పరిరక్షణ అధికారి సత్యనారాయణను వివరణ కోరగా ఈ వసితి గృహంలో ఉంటున్న విద్యార్థ అలాగే వసతి గృహాలలో విద్యార్థులకు సౌలభ్యం కోసం ప్రభుత్వ ఆదేశాలు మేరకు సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ హాస్టల్లో సిబ్బంది సమస్య ఉండడంతో ఈ విషయంపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్ : ది రింగ్స్ ఆఫ్ పవర్ సీజన్ 2 విడుదల

గార, ఆగస్టు 27, ప్రభాత వార్త : సింగపూర్‌లో ప్రైమ్ వీడియో ఒక అద్భుతమైన ఆసియా పసిఫిక్ ప్రీమియర్‌ను అందిస్తోంది. లార్డ్ ఆఫ్ ది రింగ్స్ : ది రింగ్స్ ఆఫ్ పవర్ ఎంతగానో ఎదురుచూడబడుతున్న రెండవ సీజన్ యొక్క ప్రపంచవ్యాప్తంగా ప్రీమియర్‌గా ప్రసారం కాబోతున్న తరుణంలో ఈ సిరీస్‌లోని నటీనటులు, నిర్మాణకర్తలు ఒక ప్రత్యేక ఆసియా పసిఫిక్ స్క్రీనింగ్ కొరకు సింగపూర్ వెళ్ళారు. తారాగణము అందరితో నిండిన ఈ ప్రీమియర్‌లో షో రన్నర్ జే.డి.పేన్, దర్శకుడు షార్లెట్ బ్రాండ్ స్ట్రోమ్ మరియు చార్లీ వికర్స్, లాయడ్ ఓవెన్, మెగాన్ రిచర్డ్స్, మార్కెల్లా కావెనాఫ్, చార్లెస్ ఎడ్వర్డ్స్, ఇస్మేల్ క్రుజ్ కార్డోవ, టైరో ముహాఫిదిన్, మరియు ట్రిస్టాన్ గ్రావెల్లెలతో సహా ప్రతిభ కలిగిన నటీనటులు అంతా హాజరు అయ్యారు. వారి యాత్ర సమయంలో, ఈ బృందము సిరీస్ యొక్క మొదటి రెండు ఎపిసోడ్స్ యొక్క ఒక ప్రత్యేక స్క్రీనింగ్‌కు హాజరు అయ్యింది. ఇందులో జపాన్, థాయ్‌ల్యాండ్, ఇండోనేషియా, సింగపూర్, ఫిలిప్పైన్స్, ఇండియా నుండి మీడియాతో పాటు ఫ్రాంచైజ్ యొక్క ఫాన్స్ కూడా పాల్గొన్నారు. ఈ ముఖ్యమైన కార్యక్రమాన్ని అమెజాన్ ప్రైమ్ వీడియో ఎస్ఈఏ మరియు ఎంఈఎన్ఏ డైరెక్టర్, డేవిడ్ సైమాన్సెన్ ప్రారంభించారు.



# శ్రీకాకుళం వార్త

# సామాజిక తనిఖీలలో దంత గ్రామస్థులు బాహాబాహి

- అక్రమాలపై ప్రత్యేక యుద్ధం
- పోలీసుల చొరవతో సద్దుమణిగిన వివాదం





కోటబొమ్మాళి, ఆగస్టు 27 ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన గ్రామీణ ఉపాధిహామీ పథకం 2023-24 పనులకు సంబంధించి ఉపాధిహామీ డ్వామా పీడీ ఎం.చిట్టిరాజు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా దంత గ్రామానికి చెందిన అధికార, ప్రతిపక్ష నేతలు బాహాబాహికి దిగారు. గడచిన ఐదేళ్లలో ఉపాధిహామీలో పెద్దమొత్తంలో అవినీతి చోటు చేసుకుందని ప్రస్తుత అధికార పార్టీకి చెందిన కొంత మంది దానిపై వ్యతిరేకించడంతో ఇరుపార్టీలు ఒక్కసారిగా కొట్లాటలు, తోపులాటలతో రోడ్డెక్కారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు దురుసుగా ప్రవర్తించిన పలువురికి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దంత పరిధిలో ఉపాధిహామీ పథకం పనుల్లో భారగా అవినీతి జరిగినప్పటికీ తప్పుడు ధృవపత్రాలతో పింఛన్లు అందుకున్న వారి సంఖ్య అధికంగా ఉన్నట్లు వారు ఆరోపించారు. 325 పింఛన్లలో వికలాంగులవి 72 పింఛన్లు కాగా అందులో 60 పింఛన్లు తప్పుడు ధృవపత్రాలు పొంది ఉన్నాయని అలాగే మత్స్యకారుల కులం పేరుతో 8 పింఛన్లు వస్తున్నాయని, ఆ ఎనిమిది కూడా తప్పుడు ధృవపత్రాలేనని, అసలు దంతలో మత్స్యకార కుటుంబాలే లేవని కొంతమంది స్పష్టం చేశారు. అలాగే సరియాపల్లిలో 20, కొత్తపల్లిలో 28, యలమంచిలిలో 38, శ్రీజగన్నాధపురంలో 30, ఇలా అన్ని పంచాయతీల్లో తప్పుడు ధృవపత్రాలతో పింఛన్లు అందుకుంటున్నారని సామాజిక తనిఖీల్లో సిబ్బంది బయటపెట్టారు. అలాగే పలు పంచాయతీల్లో ఒకే రేషన్‌కార్డుకు రెండు జాబ్‌కార్డులు ఉండటం ఈ తనిఖీల్లో బయటపడ్డాయి. ఎత్తురాళ్లపాడు పంచాయతీలో ధర్మకోనేరు చెరువు పనులు పేరిట బిల్లు చేసి గ్రంథాలయ నిర్మాణం, సీసీరోడ్లు నిర్మాణం చేపట్టారని సంబంధిత క్షేత్రసహాయకులు బహిరంగంగానే ఎన్నిక ప్రచారంలో పాల్గొన్నాడని ఆ గ్రామస్తులో ఫోటోలతో సహ డ్వామా పీడీకి అందజేశారు. కొత్తపల్లి పంచాయతీలో కొంత మంది పనులకు వెళ్లకుండానే మస్టర్లు వేశారని సామాజిక తనిఖీల్లో గ్రామస్తులు వెల్లడించారు. మొత్తం మీద ఈ సామాజిక తనిఖీల్లో అన్ని గ్రామాల్లోనూ ఎంతో కొంత అవినీతి జరిగినట్లు తనిఖీ అధికారులు రుజువు చేశారు. అనేక పంచాయతీల్లో కనీసం రికార్డులు నిర్వహణ, మస్టర్లులో దిద్దుబాట్లు వంటి అనేక లోపాలు వెలుగు చూశాయని అయితే ఈ విషయమై అనేకసార్లు హెచ్చరించినా క్షేత్ర సహాయకులు తమ పద్ధతిని మార్చుకోకపోవడంతో పీడీ చిట్టిరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీలు కె.రాధ, మురళికృష్ణ, శైలజ, ఎస్ఆర్‌పిలు, పున్నపునాయుడు, ఎం.తిరుపతిరావు, డీఆర్‌పిలు, ఎ.సురేష్‌తో పాటు 11 మంది, స్థానిక ఎంపీడీఓ కె.ఫణింద్రకుమార్, ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా వినతుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం

## టీడీపీ జాతీయ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించిన కేంద్ర మంత్రి



శ్రీకాకుళం, ఆగస్టు 27, ప్రభాతవార్త : ప్రజా వినతులు ఆలకించడంతో పాటు వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజా ప్రతినిధుల గురుతర బాధ్యత అని కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిలతో మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ మేరకు ఆయన క్యాంపు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. గ్రీవెన్స్‌లో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫార్సు చేయడంతో పాటు మరికొన్నింటికి అక్కడికక్కడే ఫోన్ చేసి పరిష్కారించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహించడం సీఎం చంద్రబాబునాయుడుకే చెల్లిందన్నారు. ఇందులో కేంద్ర, రాష్ట్ర మంత్రులను భాగం చేయడమే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఫిర్యాదులకు పరిష్కారం లభించే తరుణంలో అర్జీదారుల చిరునవ్వే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి బలం, ఆశీర్వాదమని వివరించారు.

# మరణించినవారి బ్యాంకు ఖాతాలోకి నగదు జమ

- గ్రామ సభలో తేటతెల్లం



వీరఘట్టం, ఆగస్టు 27 ప్రభాతవార్త : మరణించిన వారి బ్యాంకు ఖాతాల్లోకి పింఛను సొమ్ము జమ అయినట్లు మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరనలో నిర్వహించిన సామాజిక తనిఖీ సమావేశంలో ఆయా బృందం బహిరంగం చేయడంతో స్థానికులు నివ్వెరపోయారు. మేజర్ పంచాయతీ పరిధిలోని ఏడుగురు పింఛనుదారులు మృతి చెందినప్పటికీ వారి బ్యాంకు ఖాతాలోకి నగదు జమ అయినట్లు వారు వెల్లడించారు. ఇందులో జొన్నాడ శంకరరావు మత్స్యకార పింఛనుదారుడు ఈ ఏడాది ఏప్రిల్ 13వ తేదీన మృతి చెందాడు. మే, జూన్ నెలలకుసంబంధించి ఆరువేల రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యిందని, బండి సుశీల వితంతువు ఈ ఏడాది మార్చి 17న మృతి చెందింది. ఏప్రిల్, మే నెలలకు సంబంధించి పింఛను 6వేలు రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ అయ్యిందని, చోడవరపు నారాయణమ్మ వృద్ధాప్య ఫిబ్రవరి 26న మృతి చంఎదితే మార్చి, మే నెలలకి సంబంధించి బ్యాంక్ ఖాతాలో 6వేలు రూపాయలు జమ అయ్యిందని, బోనెల దేశయ్య మే 16న మృతి చెందితే జూన్ నెలకు సంబంధించి 3 వేల రూపాయలు, ఏకల అప్పమ్మ వృద్ధాప్య మార్చి 26న మృతి చెందితే మే, జూన్ నెలలకు సబంధించి 6వేల రూపాయలు, బండి గౌరమ్మ వృద్ధాప్య మార్చి 6వ తేదీన మృతి చెందితే మే, జూన్ నెలలకు సంబంధించి 6వేల రూపాయలు, కోడి లలితమ్మ వృద్ధాప్య ఏప్రిల్ 4న మృతి చెందితే మే, జూన్ నెలలకు సంబంధించి ఆరువేల రూపాయలు వారి యొక్క బ్యాంకు ఖాతాలకు జమైనట్లు సామాజిక తనిఖీ బృందం తెలిపారు. అదే విధంగా 51 మంది మృతి చెందిన వారి పేర్లు పింఛను జాబితా నుంచి తొలగించలేదని, 13 మంది మత్స్యకారులు ఉన్నప్పటికీ వారికి ఏ విధమైన గుర్తింపు కార్డులు లేవని, రెండు చర్మకారులకు సంబంధించి గుర్తింపు కార్డులు లేవని, ఒక కల్లుగీత, ముగ్గురు ఒంటరి మహిళలు, వితంతు ఒకరికి ఏ విధమైన గుర్తింపు కార్డులు లేవని గ్రామసభలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం రవి ఏపీఓ, జి.సత్యంనాయుడు టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు, జామి లక్ష్మీనారాయణ మాజీ నీటిసంఘం అధ్యక్షులు, బల్ల హరిబాబు టీడీపీ నాయకులు, తూముల రమేష్, భోగి నారాయణరావు జనసేన పట్టణ శాఖ అధ్యక్షులు, సరిపల్లి అచ్యుతరావు బిజెపి నాయకులు పి.కోటేశ్వరరావు, జి.వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్య అవసరం

## పదవి విరమణ పొందిన ప్రిన్సిపాల్ పి.రాంబాబు



హిరమండలం, ఆగస్టు 27, ప్రభాత వార్త : స్థానిక శ్రీరామ జూనియర్ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పదవి విరమణ పొందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు మాస్టారు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్మీడియట్ స్థాయి నుండి క్రమశిక్షణ, నైతిక విలువలు కలిగి ఉండాలని, ఆంగ్ల విద్యపై పూర్తిస్థాయిలో పట్టు సాధించినప్పుడే పోటీ పరీక్షలలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, మొబైల్ ఫోన్స్‌కు దూరంగా ఉండాలని, మంచి వారితో స్నేహ సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పిఈఎస్ పట్నాయక్, ఒకేషనల్ అధ్యాపకులు ఏవి బుచ్చబ్బాయి, కళాశాల కరస్పాండెంట్ ఆర్.గోపాల్ రావు మాస్టర్, ప్రిన్సిపాల్ శాంతారావు, ఏవో జి.సురేష్, మేనేజ్మెంట్ సభ్యులు కే సీతారాం, అధ్యాపకులు పాల్గొన్నారు.

28-8pg10exHMNWJQE.qxd:28-8pg10exHMNWJQE.qxd 1/1/02 7:50 AM Page 1






# నేటి నుండి పారాలింపిక్స్ ప్రారంభం

## 22 క్రీడల్లో 4,400 మంది అథ్లెట్లు.. భారత్ నుండి 84 మంది

**ఢిల్లీ:** పారిస్ వేదికగా పారాలింపిక్స్-2024 క్రీడలు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం కాబోతున్నాయి. ఈ క్రీడల ఓపెనింగ్ ఈవెంట్‌కు భారత్ తరపున పతాకధారులుగా భాగ్యశ్రీ జాధవ్, సుమిత్ అంతిల్ వ్యవహరించనున్నారు. ఈ పారాలింపిక్స్ క్రీడా పోటీలు సెప్టెంబరు 8 వరకూ జరగనున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 4,400 మంది అథ్లెట్లు మొత్తం 22 క్రీడల్లో పాల్గొననున్నారు. అదే సమయంలో ఈ ఒలింపిక్స్ కోసం భారత్ నుండి 84 మంది అథ్లెట్లు పోటీ పడుతున్నారు. ఇందుకు అనుగుణంగా పారా ఒలింపిక్స్ బరిలోకి దిగడం కోసం భారత్ అథ్లెట్లు సిద్ధమయ్యారు. పారిస్ ఒలింపిక్స్‌లో పతకాల పంట పంట పండిస్తారని భారత్ అథ్లెట్లపై పెట్టుకున్న ఆశలు అడియాలయ్యాయి. ఒక్క స్వర్ణమైనా సాధించ లేకపోయారు. ఇప్పుడా లోటు తీర్చేందుకు పసిడి పతక మోత మోగించేందుకు పారావీరులు సైఅంటున్నారు. దీంతో బుధవారం ప్రారంభమవుతున్న పారాలింపిక్స్‌లో పతకాలపై భారత్ అథ్లెట్లు కన్నేశారు. వీరిలో కొంత మంది ఏదో పతకం కాదు కచ్చితంగా స్వర్ణం సాధించే పట్టుదలతో ఉన్నారు. ఇక గత టోక్యో పారాలింపిక్స్‌లో 54 మంది భారత్ నుండి బరిలోకి దిగగా, అందులో 5 స్వర్ణాలు, 8 రజతాలు, 6 కాంస్యాలు వచ్చాయి. మొత్తం 19 పతకాలతో 24వ స్థానంలో నిలిచింది. ఈ సారి మరిన్ని పతకాలు లక్ష్య సాధన దిశగా భారత్ అథ్లెట్లు బరిలోకి దిగనున్నారు. పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు అథ్లెటిక్స్ విభాగంలో అత్యధిక మంది పాల్గొననున్నారు. అలాగే ఆర్చరీ, బ్యాడ్మింటన్, కనావో, సైక్లింగ్, బ్లైండ్ జూడో, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్ విభాగాల్లో పోటీలోకి దిగుతున్నారు.

# వరల్డ్ టెస్ట్‌లో పాక్‌కు షాక్

## ఫైనల్స్ నుండి ఔట్!

### బంగ్లా చేతిలో ఓటమితో ప్రణాళిక రివర్స్

## హ్యాట్రిక్ కొట్టనున్న టీమిండియా



**ఢిల్లీ:** వచ్చే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో దాయాది దేశం పాకిస్థాన్‌కు ఆదిలోనే షాక్ తగిలినట్లయింది. ఛాంపియన్‌షిప్‌పై భారీ ప్రణాళిక వేసుకున్న పాక్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్ చేతిలో చావుదెబ్బతినడంతో అది రివర్స్ అయింది. ఇక భారత్ హ్యాట్రిక్ కొట్టేందుకు అవకాశాలు మరింత మెరుగుపడ్డాయి. త్వరలో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి కూడా ఫైనల్స్‌కు చేరిన అతి పెద్ద పోటీదారుగా భారత్ తలపడనుంది. మరోవైపు పాకిస్థాన్ జట్టు మొదటి సీజను నుండి నిరంతరం విఫలమవుతూ ఉంది. ఈ ఛాంపియన్‌షిప్ టోర్నీలో పాకిస్థాన్ ఫైనల్‌కు చేరాలంటే దాదాపు అసాధ్యాన్ని సుసాధ్యం చేయాల్సి ఉంటుంది. ఈ ఛాంపియనషిప్ సైకిల్‌ను పాక్ గొప్పగా ప్రారంభించింది. స్వదేశంలో శ్రీలంకను తన మొదటి సిరీస్‌లో 2-0తో ఓడించింది. అయితే ఆ తర్వాత కష్టతరమైన టెస్ట్ ఆస్ట్రేలియాలో జరిగింది. ఫలితం ఊహించిన విధంగానే ఉంది. 0-3 తతేడాతో క్లీన్ స్వీప్‌తో సిరీస్‌ను కోల్పోయింది. అయినప్పటికీ ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్థాన్‌కు ఇంకా 3 హోమ్ టెస్ట్ సిరీస్‌లు మిగిలి ఉన్నాయి. అందులు మొదటి సిరీస్ బాంగ్లాదేశ్‌తో జరిగింది. రావల్పిండి వేదికగా జరిగిన తొలి టెస్టులో బాంగ్లా 10 వికెట్ల తేడాతో పాక్‌పై విజయం సాధించింది. దీంతో పాక్ పాయింట్ల పట్టికలో 8వ స్థానానికి పడిపోయింది. ఈ ఒక్క ఓటమితో పాకిస్థాన్ ఫైనల్ చేరే అవకాశాలు దాదాపు దూరమయ్యాయి. లార్డ్స్‌లో జరిగే ఫైనల్‌కు చేరుకోవడానికి పాకిస్తాన్ ఇప్పుడు తమ మిగిలిన 8 టెస్టులు లేదా కనీసం 7 టెస్టులు గెలవాల్సి ఉంటుంది. ఇది పాక్‌కు దాదాపు అసాధ్యమే అవుతుంది. పాక్ తదుపరి టెస్ట్ బంగ్లాదేశ్‌తో ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్ జట్టు 3 మ్యాచ్‌ల సిరీస్ కోసం పాకిస్థాన్‌లో పర్యటించనుంది. పాక్ ఇంగ్లండ్ టూర్ గమనిస్తే ఇందులో కూడా మూడు మ్యాచ్‌లు గెలిచే అవకాశం కనిపించడం లేదు. తదుపరి 2వ టెస్టు కోసం దక్షిణాఫ్రికా పర్యటించాల్సింది. ఇక్కడ కూడా విజయం దాదాపు అసాధ్యం. వెస్టిండీస్‌తో 2 మ్యాచ్‌లు ఆడాల్సిన చివరి సిరీస్ స్వదేశంలో జరుగుతుంది. ఇక టీమిండియా ప్రస్తుతం మూడు సిరీస్‌లు ఆడి నంబర్ 1లో ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్‌తో 2 టెస్టులు, న్యూజిలాండ్‌తో 3 టెస్టులు ఆడాల్సి ఉంది. ఇందులో టీమిండియా కనీసం 4 మ్యాచ్‌లోనైనా సులువుగా గెలుపొందడం ద్వారా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటుంది. టీమిండియా చివరి సిరీస్ ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. ఇది చాలా ముఖ్యమ ఐన సవాల్. ఇక్కడ 5 టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇవి నిర్ణయాత్మకమైనవిగా మారుతాయి. కనీసం ఇక్కడ జరిగిన టెస్టులో నైనా గెలిచి రెండు గ్రాలు సాధించడంలో టీమిండియా సఫలమైతే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆడటం ఖాయం. గత ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా సిరీస్ గెలిచినప్పటికీ ఈ సారి కూడా దానిని తేలికగా తీసుకునే పరిస్థితి మాత్రం లేదు.

# నెదర్లాండ్స్‌పై కెనడా సూపర్ విక్టరీ

**ఢిల్లీ:** వరుస విజయాలతో దూసుకుపోతున్న నెదర్లాండ్స్‌కు బిగ్ షాక్ తగిలింది. ముక్కోణపు టోర్నీలో ఆతిధ్య నెదర్లాండ్స జట్టు కెనడా చేతిలో మట్టికరిచింది. 8 పరుగుల తేడాతో కెనడా సూపర్ విక్టరీకొట్టింది. ఈ టోర్నీలో నెద ర్లాండ్స్‌కు ఇది తొఇ పరాజయం కాగా, కెన డాకు మొదటి విజయం. టోర్నీలో భాగంగా నెదర్లాండ్స్‌లో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 124 పరుగులకే పరిమితమై ఓటమిపాలైంది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా శ్రేయయస్ మొవ్వ 33 పరుగులు, సాద్ బిన్ జాఫర్ 33 పరుగులతో రాణించడంతో జట్టు ఓ మోస్తరు స్కోర్ చేసింది. కెనడా ఇన్నింగ్స్‌లో ఆరోన్ జాన్సన్, పఠాన్, రవీంద్రపాల్ డకౌట్లు కాగా, నికోలస్ కిర్టన్ 13 పరుగులు, హర్ష్ ధాకర్ 10 పరుగులు, పర్వీన్ కుమార్ 4 పరుగులు, అచల్ కుమార్ 9 పరుగులు, డిల్లన్ హేలిగర్ 12 పరుగులు చేసి ఔటయ్యారు. డచ్ బౌలర్లలో కైల్ క్లెయిన్, వాన్ మీకెరెన్ తలో మూడు వికెట్లు పడగొట్టగా, డొరామ్ 2 వికెట్లు, విక్రమ్‌జిత్ సింగ్ ఒక వికెట్ దక్కించుకున్నారు. ఇక 133 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కెనడా బౌలర్లు విజయవంతంగా కాపాడుకున్నారు. కెనడా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పాటు, అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడంతో నెదర్లాండ్స 20 ఓవర్లలో 124 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. పర్వీన్ కుమార్, కలీమ్ సనా తలో రెండు వికెట్లు పడగొట్టగా, హేలిగర్, సద్ బిన్ జాఫర్ చెరో వికెట్ ను దక్కించుకున్నారు.



# జన్మాష్టమి సేల్స్ టర్నోవర్ రూ.25 వేల కోట్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 27:** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దేశవ్యాప్తంగా రూ.25వేల కోట్ల వ్యాపారం జరిగిందని వ్యాపారుల సంఘాల సమాఖ్య కైయిట్ వెల్లడించింది. పూలు పండ్లు మిఠాయిలు, పూజాసామగ్రి అలంకరణ వస్తువులు పాలు పెరుగు వెన్న డ్రైఫ్రైట్స్ పెద్ద ఎత్తున అమ్ముడయినట్లు కెయిట్ జాతీయ కార్యదర్శి ఎంపి ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. డిజిటల్ శకటాలు, సెల్ఫీ పాయింట్లు ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచినట్లుఖండేల్వాల్ తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రధాననగరాలు, పల్లెల్లో ఈనెల 26న పెద్ద ఎత్తున జన్మాష్టమి వేడుకలు జరిగాయి. మరోవైపు రాఖీ పండుగకూడా వచినచంది. ఇందుకోసం సుమారు 12 వేల కోట్ల వ్యాపారం జరిగిందనికైయిట్ అంచనావేసింది. 2022లో ఈపండుగకు ఏడువేల కోట్లు, 2021లో ఆరువేల కోట్లు, 2020లో ఐదువేల కోట్ల విలువచేసే విక్రయాలు జరిగినట్లు తేలింది. పండుగల సందర్భంగా పెద్ద ఎత్తున కొనుగోళ్లు జరుగుతున్నాయని ప్రజలు వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు మొగ్గుచూపుతున్నట్లుఖండేల్వాల్ అన్నారు.

# ఏడువేల కోట్లతో బజాజ్ హౌసింగ్‌ఫైనాన్స్ ఐపిఒ!




**ముంబయి, ఆగస్టు 27:** ఐపిఒల్లోకి మరో భారీ సంస్థ వస్తోంది. బజాజ్ హౌసింగ్‌ఫైనాన్స్ ఏడు వేల కోట్ల ఐపిఒకు సిద్ధం అవుతోంది సెప్టెంబరులోనే దలాల్‌స్ట్రీట్‌కు వచ్చేవిధంగా కసరత్తులు ముమ్మరంచేసింది. బజాజ్ ఫైనాన్స్‌కు అనుబంధంగా ఉన్న హౌసింగ్‌ఫైనాన్స్ ఐపిఒ స్టాక్ మార్కెట్లను ఒక కుదుపు కుదుపుతుందని అంచనా. ఆర్థికరంగంలో ఈ ఐపిఒ ఒక కొత్త బజ్‌ను సృష్టించింది. ఇన్వెస్టర్లు ఇక ఇష్యూధర, బిడ్డింగ్ తేదీలకోసమే ఆశగా చూస్తున్నారు. వ్యూహాత్మక మూలధన సమీకరణలోభాగంగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకు రావాలనినిర్ణయించింది. ఆర్బీఐ నిబంధనలను పూరిస్తూనే క్యాపిటల్ మారెనకట్లకు వసానతమని చెపుతోంది. నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు విధిగా స్టాక్ ఎక్చేంజిల్లో వచ్చేనెల చివరినాటికి విధిగా లిస్టింగ్ కావాలని ఆర్బీఐ ఆదేశించింది. ఈ గడువు లోపే బజాజ్ హైసింగ్‌ఫైనాన్స్ తన ముసాయిదా ఐపిఒ దరఖాస్తులను సెబీకి అందచేసింది. గత జూన్‌లోనే ఏడు వేలకోట్ల ఐపిఒకు రావాలని దరఖాస్తులుచేసింది. షేర్ల తాజా విడుదల, ఆఫర్‌ఫర్ సేల్ విధానంలో కూడా నిధులు సమీకరిస్తుంది. ఇక బజాజ్‌ఫైనాన్స్ ఐపిఒ నాలుగువేలకోట్లకు జారీ అవుతోంది. అదనపు షేర్లను మూడువేల కోట్ల విలువైన వాటిని ఆఫర్‌ఫర్‌సేల్‌రూటులో జారీచేస్తోంది. ముందు బజాజ్‌హౌసింగ్ ఫైనాన్స్ మూలధన బేస్‌ను పెంచేందుకే ఈ ఐపిఒలతో నిధుల సమీకరణ చేపట్టింది. ఇందులో ఉద్యోగులకోసం కూడా కొన్ని షేర్లుకేటాయించాలనినిర్ణయించినట్లు సమాచారం. పదిరూపాయల ముఖవిలువ కలిగిన షేర్లను అర్హులైన ప్రమోటర్లకు కూడా కేటాయింపు ఉంటుంది. వ్యక్తులు, అవిభాజ్య హిందూ కుటుంబాలనుంచి ఉన్న ప్రమోటర్ల పబ్లిక్ ఈక్విటీ యాజమాన్యానికి వీటినికేటాయిస్తారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.